LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 307, | పేజీలు -12 | శుక్రవారం - 12 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



## ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ.. బీజేపీపై రాహుల్ గాంధీ ఫైర్

- ఉపరాష్ట్రపతి ఎన్నికలో బీజేపీ ఓట్లు దొంగిలించిందన్న రాహుల్
- 'ఓట్ల దొంగ' గద్దె దిగాలంటూ తీవ్ర వ్యాఖ్యలు
- 'ఇండియా' కూటమిలో కలకలం రేపిన క్రాస్ ఓటింగ్
- కూటమి అభ్యర్థికి ఊహించిన దానికంటే తక్కువ ఓట్లు
- కాంగ్రెస్, శివసేన, డీఎంకే ఎంపీలపై క్రాస్ ఓటింగ్ అనుమానాలు

# రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు!

## ఖర్గేకు లేఖ రాసిన సీఆర్పీఎఫ్

రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై సీఆర్పీఎఫ్ తీవ్ర ఆందోళన

భద్రతా నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తున్నారని ఆరోపణ

ఈ విషయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసిన కేంద్ర బలగాలు

రాహుల్ తీరుతో భద్రతకు పెను ముప్పు వాటిల్లుతుందని హెచ్చరిక

జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నా సమాచారం ఇవ్వడం లేదని వెల్లడి

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తన విదేశీ పర్యటనల సందర్భంగా భద్రతా నిబంధనలను తరచూ ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు గురువారం ఒక లేఖ రాసింది. రాహుల్ గాంధీ భద్రత విషయంలో అనుసరించాల్సిన పద్ధతులపై ఇందులో స్పష్టమైన సూచనలు చేసింది. రాహుల్ గాంధీకి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను సీఆర్పీఎఫ్ కల్పిస్తోంది. అత్యంత కట్టుదిట్టమైన ఈ భద్రతా వలయంలో ఉన్నప్పటికీ, ఆయన తన విదేశీ ప్రయాణాల వివరాలను భద్రతా సంస్థలకు ముందుగా తెలియజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికార వర్గాలు ఆరోపించాయి. ఇటీవల ఆయన ఇటలీ, వియత్నాం,




మిగతా.. 2లో

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు

# గవర్నర్ ఆమోదం

## ..స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్

పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం

గెజిట్ విడుదలకు గవర్నర్ అనుమతి

త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు అవకాశం



హైదరాబాద్: పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. గెజిట్ విడుదలకు గవర్నర్ అనుమతి ఇచ్చారు. ఇటీవలే అసెంబ్లీలో రెండు సవరణ బిల్లులను ఆమోదించి గవర్నర్‌కు పంపింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ప్రభుత్వం పంపిన బిల్లులకు సెప్టెంబర్ 9వ తేదీన ఆమోదం తెలిపారు గవర్నర్. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు పంపింది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 285%ూ%ని సవరించడానికి ఈ ముసాయిదా ఆర్డినెన్స్ ప్రయత్నించింది. ఇది ప్రస్తుతం సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా స్థానిక సంస్థల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాలు లకు మొత్తం రిజర్వేషన్లను 50 శాతంగా పరిమితం చేస్తుంది. గ్రామ పంచాయతీలలో రిజర్వేషన్లను ఖరారు చేయడానికి తెలంగాణ

మిగతా.. 2లో



## హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతికి ఇక రెండున్నర గంటలే..

### గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే రూట్ ఖరారు

- గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే అలైన్‌మెంట్ దాదాపు ఖరారు
- నాలుగున్నర గంటల ప్రయాణం రెండున్నర గంటలకు తగ్గింపు
- ప్రస్తుత మార్గం కంటే 57 కిలోమీటర్లు తగ్గనున్న దూరం
- ఫ్యూచర్ సిటీ నుంచి బందరు పోర్టు వరకు నిర్మాణం
- 12 వరుసల రహదారిగా నిర్మించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి
- రహదారి పక్కనే హైస్పీడ్ రైలు మార్గం ఏర్పాటుకు కూడా ప్రతిపాదన

## మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన రాధాకృష్ణన్



ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో రాజీనామా

నేడు ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేయనున్న రాధాకృష్ణన్

గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర అదనపు బాధ్యతలు

### ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్..

## ఇండియా కూటమిలో ప్రకంపనలు!

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్ష కూటమికి ఎదురుదెబ్బ



ఎన్డీఏ అభ్యర్థికి సంఖ్యాబలం కన్నా 14 ఓట్లు ఎక్కువ

ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందన్న ఆరోపణలు

### తెలంగాణలో కొత్త విధానం..

## 'మీసేవ'లో నిమిషంలోనే కుల ధ్రువీకరణ

15 రోజుల్లో 17,500 మందికి పైగా సర్టిఫికెట్ల అందజేత

ఏటా 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని అంచనా

పాత సర్టిఫికెట్ నంబర్‌తో తక్షణమే కొత్త పత్రం పొందే వీలు




### ముహూర్తం..

# ఖరారు

## అన్ని పార్టీలకూ సవాల్‌గా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

హైదరాబాద్: త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అన్ని పార్టీలూ సవాల్‌గా తీసుకోవడంతో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్నాయి. నియోజకవర్గంలోని రహ్మత్‌నగర్ డివిజన్ పార్టీ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పలువురు ముఖ్య నాయకులతో పాటు మాగంటి గోపీనాథ్ భార్య సునీత కూడా పాల్గొన్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ స్థానం ఖాళీ అయినందునే ఈ ఉప ఎన్నిక జరుగుతుండటం తెలిసిందే. గోపీనాథ్ ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఎవరికే ఆపద వచ్చినా అండగా ఉండేవారని, ఆయన మరణంతో అనుకోకుండా వచ్చిన ఈ ఎన్నికలో మాగంటి కుటుంబానికి ప్రజలంతా అండగా ఉండాలని



మిగతా.. 2లో




ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధానాస్త్రాలు

అన్ని పార్టీలకూ సవాల్‌గా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

రోజురోజుకూ వేడెక్కుతున్న రాజకీయ పరిణామాలు

## అది పెయిడ్ క్యాంపెయిన్.. నన్నే టార్గెట్ చేశారు: గడ్కరీ సంచలన వ్యాఖ్యలు

ఈ20 పెట్రోల్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్నది పెయిడ్ క్యాంపెయిన్ అన్న గడ్కరీ



రాజకీయంగా తనను లక్ష్యంగా చేసుకునే ఈ దాడి అని వ్యాఖ్య

ఇథనాల్ విధానంతో రైతులకు రూ. 45,000 కోట్ల మేలు జరిగిందని వెల్లడి

## ఏపీ యువతకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు..

నెలకు రూ.64 వేల వరకు జీతం

- సీడాప్, డీడీయూ-జీకేవై ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం
- శిక్షణ సమయంలో ఉచితంగా భోజనం, హాస్టల్ వసతి కల్పన
- కోర్సు పూర్తిచేశాక ప్రముఖ కంపెనీలలో ఉద్యోగావకాశాలు
- ఎంపికైన కోర్సును బట్టి నెలకు రూ.64 వేల వరకు జీతం
- శిక్షణ కోసం ఐఎస్‌బీతో సీడాప్ ఒప్పందం

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు

# ప్రత్యేక ధన్యవాదాలు

జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నివాళులు

అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి రూ. 5 కోట్లు జమ

గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

సోషల్ మీడియాలో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి: జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో అటవీ అమరవీరుల కుటుంబాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు వారి

మిగతా.. 2లో

## ఖతార్ పై ఇజ్రాయెల్ దాడి.. విమర్శలను తిప్పికొట్టిన నెతన్యాహు



అక్టోబర్ 7 నాటి దాడులను అమెరికా ట్విన్ టవర్స్ దాడితో పోల్చిన ఇజ్రాయెల్ పీఎం

అమెరికా ఉగ్రవాదులను వేటాడినట్లే తామూ దాడులు చేస్తున్నామని వివరణ

### భారత్-నేపాల్ సరిహద్దులో

## హై అలర్ట్.. 30 మంది ఖైదీల అరెస్ట్

నేపాల్‌లో అల్లర్ల నడుమ జైళ్ల నుంచి తప్పించుకున్న ఖైదీలు




భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించగా భగ్నం చేసిన ఎస్ఎస్‌బీ

యూపీ, బీహార్, బెంగాల్ రాష్ట్రాల సరిహద్దుల్లో 30 మంది అరెస్ట్

# ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ.. బీజేపీపై రాహుల్ గాంధీ ఫైర్

ఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లోనూ బీజేపీ ఓట్లను దొంగిలించిందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దేశవ్యాప్తంగా బీజేపీ ఇదే పని చేస్తోందని, 'ఓట్ల దొంగ' వెంటనే గద్దె దిగాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో 'ఇండియా' కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంపై మీడియా అడిగిన ప్రశ్నకు ఈ విధంగా స్పందించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కు అనుకూలంగా 'ఇండియా' కూటమికి చెందిన పలువురు ఎంపీలు ఓటు వేయడం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. కూటమి ఉమ్మడి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి అనుకున్న దానికంటే తక్కువ ఓట్లు రావడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ పరిణామం కూటమిలోని ఐక్యతపై నీలినీడలు కమ్ముకునేలా చేసింది. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఉద్ధవ్ శివసేన, డీఎంకే పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర నుంచే ఏకంగా 7 ఓట్లు ఎన్డీయే అభ్యర్థికి వెళ్లినట్లు సమాచారం. వీరిలో నలుగురు కాంగ్రెస్ ఎంపీలు, ముగ్గురు ఉద్ధవ్ సేన ఎంపీలు ఉన్నారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వ్యక్తి కావడంతో కొందరు డీఎంకే ఎంపీలు కూడా 'ప్రాంతీయ అభిమానం'తో ఆయనకే ఓటు వేసి ఉండవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రాస్ ఓటింగ్ వ్యవహారంపై కూటమిలో తీవ్ర చర్చ జరుగుతుండగా, దీనిపై అంతర్గత విచారణ జరిపి బాధ్యులను గుర్తించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతికి ఇక రెండున్నర గంటలే..

### గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే రూట్ ఖరారు

అమరావతి/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల రాజధానులైన హైదరాబాద్, అమరావతి మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేందుకు ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఈ రహదారికి సంబంధించిన అలైన్‌మెంట్ దాదాపుగా ఖరారైంది. ఈ నూతన మార్గం అందుబాటులోకి వస్తే ప్రస్తుతం నాలుగున్నర గంటలు పడుతున్న ప్రయాణ సమయం కేవలం రెండున్నర గంటలకు తగ్గిపోతుంది.

ఎక్కడి నుంచి ఎక్కడి వరకు?

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్), రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) మధ్య ముచ్చర్లలో ప్రతిపాదించిన ఫ్యూచర్ సిటీకి సమీపంలోని తిప్పారెడ్డిపల్లి వద్ద ఈ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభం కానుంది. అక్కడి నుంచి ప్రస్తుత విజయవాడ జాతీయ రహదారికి కుడివైపున తెలంగాణలోని రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా ఇది సాగుతుంది. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి సమీపంలో అమరావతికి చేరుకుంటుంది. అక్కడి నుంచి బందరు పోర్టు వరకు ఈ రహదారిని అనుసంధానిస్తారు. మొత్తం 297.82 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గంలో తెలంగాణ పరిధిలో 118 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్ పరిధిలో 180 కిలోమీటర్ల మేర నిర్మాణం జరగనుంది. దీని ప్రకారం హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతికి దూరం 211 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇది ప్రస్తుత మార్గంతో పోలిస్తే 57 కిలోమీటర్లు తక్కువ.

12 వరుసల రహదారి ప్రతిపాదన

ఈ ఎక్స్‌ప్రెస్‌వేను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 12 వరుసలతో నిర్మించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. దీనికి కేంద్రం ఆమోదం లభిస్తే, ఇది దక్షిణ భారతదేశంలోనే తొలి 12 వరుసల ఎక్స్‌ప్రెస్‌వే అవుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. తొలుత 6 లేదా 8 వరుసలతో నిర్మించి, దశలవారీగా విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భూసేకరణ, నిర్మాణ వ్యయం కలిపి ప్రాథమిక అంచనాల ప్రకారం దీనికి రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చవుతుందని భావిస్తున్నారు.

ఇతర కీలక అనుసంధానాలు

ఈ ఎక్స్‌ప్రెస్‌వేకు అనుబంధంగా మరిన్ని కీలక ప్రాజెక్టులు రానున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేయాలనుకుంటున్న డ్రైపోర్టును ఈ రహదారితో అనుసంధానించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల డ్రైపోర్టు నుంచి నేరుగా బందరు పోర్టుకు సరుకు రవాణా సులభతరం అవుతుంది. ఇదే మార్గం వెంట హైస్పీడ్ రైలు మార్గాన్ని కూడా నిర్మించాలని ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని కోరుతున్నాయి.

# అది పెయిడ్ క్యాంపెయిన్.. నన్నే టార్గెట్ చేశారు: గడ్కరీ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపడం పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా స్పందించారు. అదంతా తనను రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని, డబ్బులిచ్చి నడిపిస్తున్న ప్రచారం అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. సొసైటీ ఆఫ్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ వార్షిక సదస్సులో పాల్గొన్న ఆయన, ఇథనాల్ మిశ్రమంపై వస్తున్న ఆందోళనలపై అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా బదులిచ్చారు. "మీ ఆటోమొబైల్ పరిశ్రమ ఎలా పనిచేస్తుందో, రాజకీయాలు కూడా అలాగే ఉంటాయి. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అంతా డబ్బులిచ్చి చేయిస్తున్నదే. అది రాజకీయంగా నన్ను లక్ష్యంగా చేసుకోవడానికి. అందులో ఎలాంటి నిజం లేదు. ప్రతి విషయం స్పష్టంగా ఉంది" అని గడ్కరీ అన్నారు. ఇథనాల్ మిశ్రమం అనేది ఇంధన దిగుమతులను తగ్గించుకుని, కాలుష్య రహితమైన, పూర్తిగా స్వదేశీ అని ఆయన పునరుద్ఘాటించారు. కాలుష్యం కోణంలోనూ ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుత కాలుష్య స్థాయిలు ఇలాగే కొనసాగితే ఢిల్లీ వాసుల ఆయుష్షు పదేళ్లు తగ్గిపోతుందని ఓ నివేదిక తెలుపుతోంది. ప్రపంచంలోనే కాలుష్యాన్ని తగ్గించాలని అంగీకరిస్తోంది" అని తెలిపారు. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాల మైలేజ్ తగ్గుతోందని, ఇంజిన్ భాగాల జీవితకాలం తగ్గిపోతోందని కొందరు వాహనదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ వాదనలు అవాస్తవమని ప్రభుత్వం కొట్టిపారేసింది. వాహన మైలేజ్ అనేది కేవలం ఇంధనంపైనే కాకుండా, డ్రైవింగ్ అలవాట్లు, టైర్లలో గాలి, ఏసీ వాడకం, సర్వీస్ నిర్వహణ వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది. పైగా, ఈ20 పెట్రోల్ వల్ల మెరుగైన యాక్సిలరేషన్, రైడ్ క్వాలిటీతో పాటు కర్బన ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విధానాన్ని వెనక్కి తీసుకుంటే కాలుష్య నియంత్రణలో సాధించిన ప్రగతి కోల్పోవాల్సి వస్తుందని పేర్కొంది.

# ఖతార్ పై ఇజ్రాయెల్ దాడి.. విమర్శలను తిప్పికొట్టిన నెతన్యాహు

ఢిల్లీ: ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ దాడి చేయడంపై పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. అయితే, ఈ దాడిని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. హమాస్ ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. అక్టోబర్ 7న తమ భూభాగంపై హమాస్ ఉగ్రవాదులు చేసిన దాడిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోలుస్తూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ట్విన్ టవర్స్ కూల్చివేత తర్వాత ఉగ్రవాదులను ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమార్చినట్లుగానే తాము ప్రతిస్పందించామని గుర్తుచేశారు. అల్ ఖైదా ఉగ్రవాదుల పట్ల అమెరికా స్పందించిన తరహాలోనే హమాస్ ఉగ్రవాదులపై తాము స్పందిస్తున్నామని నెతన్యాహు చెప్పారు. హమాస్ కు ఈ భూమ్మీద సురక్షితమైన ప్రదేశమనేదే లేకుండా చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. హమాస్ ఉగ్రవాద లీడర్లకు ఆశ్రయం కల్పించడం వల్లే దోహాలో దాడులు చేయాల్సి వచ్చిందని ఆయన వివరణ ఇచ్చారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందని, ఉగ్రవాదులకు ఖతార్ నిధులు సమకూరుస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు గురువారం నెతన్యాహు ఓ వీడియో సందేశం విడుదల చేశారు. తమ చర్యలను ఖండిస్తున్న దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడే విషయంలో వెనకడుగు వేయబోమని ఆయన స్పష్టం చేశారు. ఖతార్ సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ నెతన్యాహు హెచ్చరించారు.

# తెలంగాణలో కొత్త విధానం.. 'మీసేవ'లో నిమిషంలోనే కుల ధ్రువీకరణ

హైదరాబాద్: తెలంగాణలో కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను ప్రభుత్వం అత్యంత సులభతరం చేసింది. గంటల తరబడి వేచి చూసే అవసరం లేకుండా, మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న నిమిషంలోనే సర్టిఫికెట్ జారీ చేసే సరికొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ విధానం ద్వారా ప్రజలకు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పడమే కాకుండా, మరింత చేరువ చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. గత 15 రోజులుగా ఈ నూతన విధానం రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉండగా, ఇప్పటికే 17,500 మందికి పైగా లబ్ధిదారులు తక్షణమే తమ కుల ధ్రువపత్రాలను అందుకున్నారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ విధానం వల్ల ఏటా సుమారు 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన అంచనా వేశారు. ఇకపై బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు కొత్త సర్టిఫికెట్ కోసం ప్రతిసారీ అధికారుల ఆమోదం కోసం వేచి చూడాల్సిన పనిలేదు. గతంలో తీసుకున్న సర్టిఫికెట్ నంబర్ తెలిస్తే, దాని ఆధారంగా వెంటనే కొత్త పత్రాన్ని పొందవచ్చు. ఒకవేళ పాత నంబర్ అందుబాటులో లేకపోయినా, జిల్లా, మండలం, గ్రామం, పేరు వంటి వివరాలతో శోధించి సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించారు. అయితే, పేరు, ఇంటిపేరు వంటి మార్పులు అవసరమైతే మాత్రం జిల్లా అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. హిందూ ఎస్సీ వర్గం నుంచి క్రైస్తవ మతంలోకి మారి బీసీ-సీ సర్టిఫికెట్ పొందాలనుకునే వారికి మాత్రం పాత ఆమోద ప్రక్రియే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# భారత్-నేపాల్ సరిహద్దులో హై అలర్ట్.. 30 మంది ఖైదీల అరెస్ట్

### నేపాల్‌లో అల్లర్ల నడుమ జైళ్ల నుంచి తప్పించుకున్న ఖైదీలు

నేపాల్: నేపాల్‌లో నెలకొన్న అశాంతిని ఆసరాగా చేసుకుని అక్కడి జైళ్ల నుంచి తప్పించుకున్న ఖైదీలు భారత్‌లోకి ప్రవేశించేందుకు చేసిన యత్నాలను సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) బలగాలు భగ్నం చేశాయి. దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన 30 మంది నేపాలీ ఖైదీలను ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సరిహద్దుల్లో అదుపులోకి తీసుకున్నాయి. ఈ పరిణామంతో కేంద్ర భద్రతా ఏజెన్సీలు భారత్-నేపాల్ సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించాయి. వివరాల్లోకి వెళితే... నేపాల్‌లో జరుగుతున్న హింసాత్మక నిరసనల మధ్య పలువురు ఖైదీలు జైళ్ల నుంచి పారిపోయారు. వీరిలో కొందరు భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన ఎస్ఎస్‌బీ జవాన్లు సరిహద్దుల్లో గస్తీని ముమ్మరం చేసి చొరబాట్లను అడ్డుకున్నారు. అరెస్టయిన వారిలో 17 మందిని ఉత్తరప్రదేశ్‌లో, మిగిలిన 13 మందిని బీహార్, పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం సాయంత్రం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బీహార్ ప్రభుత్వం అత్యంత అప్రమత్తమైంది. నేపాల్‌తో సరిహద్దు పంచుకుంటున్న పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని సహా ఏడు జిల్లాల్లో హై అలర్ట్ విధించారు. బిహార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రత్యయ అమృత్, డీజీపీ వినయ్ కుమార్‌తో కలిసి సరిహద్దు జిల్లాల డీఎంలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. చొరబాట్లను నిరోధించేందుకు ఎస్ఎస్‌బీ బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా గస్తీ నిర్వహిస్తున్నారు.

చిక్కుకున్న భారతీయులకు ఊరట

మరోవైపు, నేపాల్‌లో అల్లర్ల కారణంగా చిక్కుకుపోయిన భారతీయులకు ఊరట లభించింది. ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. దీంతో రాజస్థాన్‌కు చెందిన పలు కుటుంబాలు స్వదేశానికి తిరిగి వచ్చేందుకు మార్గం సుగమమైంది. చిక్కుకున్న వారిని త్వరగా తరలించేందుకు కొన్ని రోజుల పాటు అదనపు విమానాలు నడపాలని కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలను ఆదేశించింది.

# మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన రాధాకృష్ణన్



ఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ఉపరాష్ట్రపతిగా నూతన బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. రాధాకృష్ణన్ రాజీనామాతో ఖాళీ అయిన మహారాష్ట్ర గవర్నర్ పదవికి తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర బాధ్యతలను అదనంగా అప్పగిస్తూ రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తం 752 ఓట్లకు గాను ఆయనకు 452 ఓట్లు లభించాయి. మహారాష్ట్ర రాజ్ భవన్‌లో రాధాకృష్ణన్‌కు నిన్న సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజీపడని జాతీయవాదినని స్పష్టం చేశారు. గవర్నర్‌గా కొనసాగిన 13 నెలల కాలాన్ని ప్రజాజీవితంలో సంతోషకరమైన సమయంగా అభివర్ణించారు. పరిపాలనాపరంగా, రాజకీయంగా మహారాష్ట్ర తనకు ఎంతో నేర్పిందని ఆయన అన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్.. ఇండియా కూటమిలో ప్రకంపనలు!

### ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్ష కూటమికి ఎదురుదెబ్బ



ఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితాలు విపక్ష ఇండియా కూటమిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఎన్డీఏ అభ్యర్థికి ఊహించిన దానికంటే 14 ఓట్లు అదనంగా లభించడంతో కూటమి ఐక్యతపై మరోసారి సందేహాలు మొదలయ్యాయి. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు మాత్రమే లభించాయి. వాస్తవానికి ఎన్డీఏకు ఉన్న సంఖ్యాబలం కంటే 14 ఓట్లు ఎక్కువగా పోలవ్వడంతో విపక్షాల శిబిరంలో క్రాస్ ఓటింగ్ జరిగిందని స్పష్టమైంది. ఈ ఫలితాలు ఇండియా కూటమిలోని పార్టీల మధ్య తీవ్ర అపనమ్మకాన్ని సృష్టించాయి. ఈ పరిణామాలపై ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పందించారు. క్రాస్ ఓటింగ్ గురించి తాను ప్రత్యేకంగా మాట్లాడబోనని, జరిగిందంతా దేశ ప్రజలు గమనించారని ఆయన వ్యాఖ్యానించారు. పదవుల కోసం పార్టీల్లో చేరాల్సిన అవసరం తనకు లేదని ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. పోలింగ్‌లో కొన్ని ఓట్లు చెల్లుబాటు కాకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన అన్నారు. మరోవైపు ఈ క్రాస్ ఓటింగ్ వ్యవహారం ఇండియా కూటమిలో అంతర్గత ఆరోపణలకు దారితీసింది. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరిపై ఒకరు అనుమానాలు వ్యక్తం చేసుకుంటున్నాయి. ఆర్జేడీ, జేఎంఎం, శివసేన (యూబీటీ) పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు కూడా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి ఉండవచ్చని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇదే సమయంలో, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. "మనస్సాక్షితో ఓటు వేసిన ఇండియా కూటమి ఎంపీలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని ఆయన పేర్కొనడం విపక్షాలను ఇరకాటంలో పడేసింది. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామం రాహుల్ గాంధీ వ్యూహాలకు, కూటమి ఐక్యతకు పెద్ద సవాలుగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు గవర్నర్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

గ్రామ పంచాయతీలలో రిజర్వేషన్లను ఖరారు చేయడానికి తెలంగాణ హైకోర్టు నిర్ణయించిన గడువు సెప్టెంబర్ నెలతో ముగియనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. జూలై చివరి నాటికి రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేసి, సెప్టెంబర్ 30 నాటికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. చట్టాన్ని సవరించాలనే పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనను న్యాయ శాఖ ఆమోదించింది. తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శాసనసభ ఆమోదించింది. గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. దీంతో ప్రభుత్వం పంపిన బిల్లులకు సెప్టెంబర్ 9వ తేదీన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేసింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణ బిల్లులు రెండింటిని సెప్టెంబర్ 2న రాజ్ భవన్‌కు పంపింది రాష్ట్ర ప్రభుత్వం. ఆగస్టు 31న అసెంబ్లీలో, సెప్టెంబర్ 1న శాసన మండలిలో ఆ రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఈ క్రమంలోనే రెండు బిల్లులపై లీగల్ ఒపీనియన్ తీసుకున్న గవర్నర్ జిష్ణు దేవ్ రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేత బిల్లు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం తెలిపారు. దీంతో గెజిట్ నోటిఫికేషన్ నోటిఫికేషన్ వెలువడనుంది. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన కీలక హామీలలో బీసీ రిజర్వేషన్లను పెంచడం ఒకటి. మార్చిలో, రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన ఆధారంగా విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి అసెంబ్లీ రెండు బిల్లులను ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రానికి పంపింది. అయితే, రాష్ట్రం చేసిన అభ్యర్థనకు కేంద్రం ఇంకా స్పందించకపోవడంతో, పెరిగిన బీసీ కోటాతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ఆర్డినెన్స్ జారీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ నిర్ణయించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక బీసీ కమిషన్ ఏర్పాటు అయ్యింది. కుల గణన డేటా ఆధారంగా, బీసీ కోటాను పెంచడానికి అసెంబ్లీ బిల్లులను ఆమోదించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రభుత్వం ఇప్పుడు చర్యలు తీసుకుంటోంది. రెండు బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు అవకాశం ఉంది.

# రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు!

మొదటి పేజి తరువాయి

ఇటీవల ఆయన ఇటలీ, వియత్నాం, దుబాయ్, ఖతార్, యూకే, మలేషియా వంటి దేశాల్లో వ్యక్తిగత, రాజకీయ పర్యటనలు చేశారు. ఈ పర్యటనలకు వెళ్లే ముందు ఆయన భద్రతా సిబ్బందికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. సీఆర్పీఎఫ్‌తో పాటు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) కూడా ఈ విషయంపై రాహుల్ గాంధీకి నేరుగా ఒక లేఖ రాసి, దీనిని 'తీవ్రమైన అంశం'గా పరిగణించాలని సూచించింది. 'యెల్లో బుక్' ప్రోటోకాల్ ప్రకారం, ఉన్నత స్థాయి భద్రత పొందే వ్యక్తులు తమ ప్రయాణ వివరాలను, ముఖ్యంగా విదేశీ పర్యటనల షెడ్యూల్‌ను అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్-ఎల్) బృందానికి తప్పనిసరిగా అందించాలి. దీనివల్ల ఆయా దేశాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయడానికి వీలుంటుంది. అయితే రాహుల్ గాంధీ ఈ నిబంధనను పదేపదే ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతా వ్యవస్థను బలహీనపరుస్తుందని సీఆర్పీఎఫ్ తన లేఖలో పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరింది. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దేశంలోని కీలక నేతల్లో ఒకరైన రాహుల్ గాంధీ భద్రత విషయంలో కేంద్ర బలగాలు నేరుగా పార్టీ అధ్యక్షుడికి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ లేఖలపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ఏపీ యువతకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు..

### నెలకు రూ.64 వేల వరకు జీతం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి అవకాశం కల్పిస్తోంది. చదువు పూర్తయి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారికి ఉచితంగా నైపుణ్య శిక్షణనిచ్చి, ప్రముఖ కంపెనీలలో ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్ ఏపీ), దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూ-జీకేవై) ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి.

ఉచితంగానే భోజనం, వసతి

ప్రైవేటు సంస్థలలో వేలకు వేలు ఫీజులు చెల్లించి కోర్సులు నేర్చుకోలేని గ్రామీణ యువతను దృష్టిలో ఉంచుకుని ఈ శిక్షణను రూపొందించారు. ఈ శిక్షణలో చేరే యువతీ యువకులకు ఎటువంటి ఫీజు ఉండదు. అంతేకాకుండా, శిక్షణ కాలంలో ఉచితంగా భోజనం, హాస్టల్ వసతి కూడా ప్రభుత్వమే కల్పిస్తుంది. దీంతో పాటు రెండు జతల యూనిఫామ్, బూట్లు, ఇతర అవసరమైన వస్తువులను కూడా అందిస్తారు. ప్రస్తుతం వేర్‌హౌస్ సూపర్‌వైజర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్ ఇంజినీర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ వంటి పలు కోర్సుల్లో శిక్షణ అందుబాటులో ఉంది. 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు గలవారు, పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ పూర్తి చేసిన వారు ఈ శిక్షణకు అర్హులు. అనుభవజ్ఞులైన శిక్షకులతో 90 రోజుల పాటు తరగతి గదిలో, 30 రోజుల పాటు పరిశ్రమలలో క్షేత్రస్థాయిలో శిక్షణ ఇస్తారు. దీంతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు.

శిక్షణ తర్వాత ఉద్యోగం పక్కా

శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన స్కిల్ ఇండియా సర్టిఫికెట్ అందజేస్తారు. అనంతరం విశాఖపట్నం, తిరుపతిలోని శ్రీసిటీ, పుణె వంటి నగరాల్లోని మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఎంచుకున్న కోర్సును బట్టి నెలకు రూ.36,000 నుంచి రూ.64,000 వరకు జీతం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంపై సీడాప్ ఛైర్మన్ దీపక్‌రెడ్డి మాట్లాడుతూ, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)తో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. దాదాపు 24 రంగాలలో శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వివరించారు. గతంలో సెంచూరియన్ యూనివర్సిటీతో కూడా ఒప్పందం చేసుకున్నామని గుర్తుచేశారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 6303000080, 9491070295, 9492572737, 9912459533 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

# అన్ని పార్టీలకూ సవాల్‌గా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

మొదటి పేజి తరువాయి

ప్రజలంతా అండగా ఉండాలని కేటీఆర్ పిలువపునివ్వడంతో పాటు, తనకు అండగా నిలవాలని సునీత కూడా కోరడంతో ఇక ఆ నియోజకవర్గ అభ్యర్థిగా ఆమె పేరు ప్రకటించడం లాంఛనప్రాయమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గోపీనాథ్ మరణం వల్ల సానుభూతి పవనాలు బీఆర్ఎస్‌కు ఉపకరించగలవా అనే చర్చలు జరుగుతున్నాయి.

సిట్టింగ్ సీటును నిలుపుకోవాలని..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మరణంతో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి శ్రీగణేశ్ గెలవడంతో, బీఆర్ఎస్ సిట్టింగ్ సీటును కోల్పోయింది. ఇప్పుడు గోపీనాథ్ మరణంతో జరుగుతున్న ఈ ఎన్నికలో ఘన విజయంతో ప్రజలు తమ వెంటే ఉన్నారని, తిరిగి జైత్రయాత్ర ప్రారంభించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలు, హైడ్రా కూల్చివేతలవంటివి అస్త్రాలుగా మలచుకోవాలని భావిస్తోంది.

కాంగ్రెస్‌కు రెఫరెండం

ఇక ఈ ఎన్నికలో గెలుపు కాంగ్రెస్‌కు రెఫరెండంగా పలువురు భావిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి త్వరలో రెండేళ్లు పూర్తి కానున్న నేపథ్యంలో ఇతర ప్రతిపక్ష పార్టీలు సైతం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడం ద్వారా రాబోయే రోజుల్లో గెలిచేది తామేనని చెప్పేందుకు ఎవరి వ్యూహాల్లో వారున్నారు.

## పార్టీల వ్యూహం ఇలా..

కాంగ్రెస్: ఈ ఎన్నికలో గెలుపు ద్వారా తమ పాలన కు ప్రజల రెఫరెండం అని బలంగా చెప్పవచ్చని భా విస్తూ ఇప్పటికే కొన్ని వ్యూహాలు అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీఅధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిమీనాక్షి నటరాజన్ వంటి నేతలు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్‌లకు నియోజకవర్గంలోని డివిజన్ల బాధ్యతలు అప్పగించి, బూత్ స్థాయి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు, పేదలకు సన్నబియ్యం సహా ఇతర హామీల అమలు వంటి అంశాలను ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు.

బీజేపీ: ఈ ఎన్నికలో గెలవడం ద్వారా పజ్రలు తమవైపు మొగ్గుచూపుతున్నారని చెప్పడంతో పాటు రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారం తమదేనని బీజేపీ చెప్పాలనుకుంటోంది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు దాకా నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్పొరేటర్లతోనూ ముమ్మర ప్రచారం నిర్వహిస్తోంది. ఈ ఎన్నిక కోసం మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి బూత్‌స్థాయిలో సమన్వయం చేస్తోంది.

బీఆర్ఎస్: సిట్టింగ్ సీటు కావడంతో బీఆర్ఎస్ ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడం కోసం కృషి చేస్తోంది. గోపీనాథ్ మరణంతో ప్రజల్లో ఏర్పడిన సానుభూతి ఉపకరిస్తుందనే మాగంటి సునీత తమ అభ్యర్థి అనే సంకేతాలిచ్చింది. మాగంటి గోపీనాథ్ వరుసగా మూడు పర్యాయాలు గెలిచిన నేపథ్యం ఉంది. మాగంటి గోపీనాథ్ సంస్మరణ సభల ద్వారా పార్టీ ఐక్యతను చాటుతోంది. సునీత ఇప్పటికే ఇంటింటి ప్రచారం ప్రారంభించి, తన భర్త చేసిన సేవలను గుర్తు చేస్తూ ప్రజలతో మమేకమవుతోంది. తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో కేటీఆర్ స్వయంగా పాల్గొనడం, పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశంతో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్న వారిని గుర్తించి తమవైపు తిప్పుకోవాలనే యోచనలో ఉంది.

మజ్లిస్: జూబ్లీహిల్స్‌లో మైనారిటీ ఓటర్లు కీలకంగా ఉండటంతో, మజ్లిస్ మద్దతు పెను ప్రభావం చూపనుంది. మజ్లిస్ పోటీ చేస్తుందా, కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తుందా చూడాల్సి ఉంది.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు

మొదటి పేజి తరువాయి

గతంలో ఇచ్చిన హామీ మేరకు వారి సంక్షేమ నిధికి రూ. 5 కోట్లను జమ చేసినట్టు వెల్లడించారు. ఇందుకు గాను సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. "అడవులను, వన్యప్రాణులను కాపాడే క్రమంలో తమ ప్రాణాలను అర్పించినవారిని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. వారి ధైర్య సాహసాలను స్మరించడం మనందరి బాధ్యత. వారి త్యాగం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకం. ఈ రోజు జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘన నివాళు లు అర్పిస్తున్నాను. గతంలో ఇచ్చిన హామీ మేరకు అమరవీరుల అటవీ అధికారుల కుటుంబాల సంక్షేమం కోసం రూ. 5 కోట్ల నిధులను కూటమి ప్రభుత్వం జమ చేయడం జరిగింది. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అటవీ రక్షకుల భద్రత కోసం ఆధునిక ఆయుధాలు, రక్షణ సామాగ్రి, కమ్యూనికేషన్ సదుపాయాలు, వాహనాలను అందించడంతోపాటు, అత్యవసర పరిస్థితుల్లో స్వీయరక్షణ, అక్రమ కార్యకలాపాలను ఎదుర్కోవడం, సవాళ్లను అధిగమించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అడవులు మన జాతి సంపద. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో మళ్లీ దంచికొట్టనున్న వానలు.. 15వరకు ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ.. బయటకు రావొద్దు..

హైదరాబాద్: తెలంగాణలో మరోసారి వర్షాలు దంచికొట్టనున్నాయి. ఇటీవల కాలంలో భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో నదులు, వాగులు పొంగిప్రవహించడంతోపాటు.. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అయితే, గత వారం రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రజలు వరద ముంపు నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నారు. ఇలాంటి సమయంలో వాతావరణ విభాగం కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈనెల 15వ తేదీ వరకు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈనెల 15వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. ఈ జిల్లాల పరిధిలో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములు మెరుపులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మెదక్, నల్గొండ, రంగారెడ్డి, వనపర్తి, నాగర్ కర్నూల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో ఇవాళ భారీ వర్షం కురిసింది. మెదక్ జిల్లాలో మూడున్నర గంటల వ్యవధిలో 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరదనీరు ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని హయత్ నగర్‌లో తొమ్మిది సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. శుక్రవారం కూడా హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో రహదారులపై నీరుచేరి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పరిధిలో కురుస్తున్న వర్షాల కారణంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లోకి వరద నీరు కొనసాగుతుంది. వరద ఉధృతి పెరగడంతో మరిన్ని గేట్లు ఓపెన్ చేసేందుకు జలమండలి అధికారులు ప్లాన్ చేస్తున్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

## నిర్ణీత గడువులోగా పూర్తి చేసి

## ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):గురువారం,పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 10 వ డివిజన్ కాపువాడ, 11 వ డివిజన్ లలో రూ.60 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ..ప్రాధాన్యత పరంగా అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.శంకుస్థాపన చేసిన ప్రతి పనిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంతిన్నామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆయా డివిజన్ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,దేవరకొండ విజయ సురేందర్,డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్,సంగీత్, ముఖ్య నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



# గ్రూప్-1 పరీక్ష అవకతవకలకు బాధ్యులు ఎవరో తేల్చాలి.

## - బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు జోగుల ఎబినేజర్.

## - సిట్టింగ్ జ్యుడీషియల్ కమీషన్ ఏర్పాటు చేయాలి.

## - తాండూరులో బీఆర్ఎస్వీ నాయకుల నిరసన.




లోకల్ గైడ్/తాండూరు: తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష అవకతవకలకు బాధ్యులెవరో తేల్చాలని, తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తాండూరు బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు.గురువారంబీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీను పిలుపు మేరకు, తాండూరు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, నియోజకవర్గ అధ్యక్షులు జోగుల ఎబినేజర్, పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా నాయకులు దత్తాత్రేయ రావు రజక నర్సింలు, ఇంతియాజ్, వినోద్ తదితరులు నల్ల బ్యాడ్జీలు ధరించి తాండూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జోగుల ఎబినేజర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే గ్రూప్-1 పరీక్షలలో అవకతవకలు జరిగాయని విమర్శించారు.ఉద్యోగాలపై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువత ఆశలను వమ్ము చేసిందని ఆక్షేపించారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీఓ నెం.29ను రద్దుచేయాలని అన్నారు. మళ్లీ గ్రూప్-1 పరీక్షలకు నోటిఫికేషన్ జారీ చేసి... పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాగా హైకోర్టు ఆదేశించిన విధంగా సిట్టింగ్ జ్యుడీషియల్ కమీషన్ ఏర్పాటు చేసి.. గ్రూప్1 దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మండల అంగన్వాడీలకు 49 టాబ్లెట్లు, బ్లూటూత్ స్పీకర్ల పంపిణీ



గద్వాల, లోకల్ గైడ్ :అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు 49 ట్యాబ్ లు, బ్లూటూత్ స్పీకర్లు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు గట్టు మండలములో అభివృద్ధి కార్యక్రమాలపై ఎల్‌టిఐ మైండ్‌ట్రీ సంస్థ సహకారంతో నడుస్తున్న శిక్షణ ఫౌండేషన్, భవిష్య భారత్, నేషనల్ అగ్రో ఫౌండేషన్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గట్టు మండల అభివృద్ధిలో ఎల్‌టిఐ మైండ్‌ట్రీ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. నీతి అయోగ్ సూచించిన 39 అంశాలపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. గట్టు అంగన్వాడీ కేంద్రాల్లో 7 సూచికలలో నమోదు శాతం తక్కువగా ఉన్నందున వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా పోషణ్ ట్రాకర్ అప్డేట్, అంగన్వాడీల సాంకేతిక వినియోగాన్ని పెంచే ఉద్దేశంతో నీతి అయోగ్%-%ఛాంపియన్స్ ఆఫ్ చేంజ్ ద్వారా రూ.2.40 లక్షల వ్యయంతో 12 టాబ్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ ద్వారా 37 టాబ్స్,37 బ్లూటూత్ స్పీకర్లను అందజేసి, మొత్తం 49 టాబ్లెట్లు గట్టు అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగినది. ఈ టాబ్స్ పోషణ్ ట్రాకర్ అప్డేట్‌తో పాటు టీచర్లు,విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపు కోసం ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఎల్‌టిఐ మైండ్‌ట్రీ సంస్థ దక్షిణ జోన్ హెడ్ లలిత ఆర్.హొల్లా మాట్లాడుతూ, పోషణ్ అభియాన్‌లో నమోదు శాతం పెంచేందుకు సీ ఎస్ ఆర్ నిధులతో దాదాపు రూ.11 లక్షల వ్యయంతో 37 టాబ్స్, 37 బ్లూటూత్ స్పీకర్స్ లను అంగన్వాడీ కేంద్రాలకు ఇస్తున్నట్లు తెలిపారు. గట్టు మండలంలోని 23 పాఠశాలలలో "ప్రేరణ %-% ఎఫ్.ఎల్.యెన్ ప్రోగ్రామ్, స్టెమ్ అవగాహన" కార్యక్రమం అమలు అవుతోందని, అదనంగా 6 హైస్కూల్‌లలో డిజిటల్ స్కిల్స్ శిక్షణ అందిస్తున్నామని వివరించారు. భవిష్య భారత్ ప్రతినిధులు మాట్లాడుతూ సమగ్ర గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్ట్ కింద అంగన్వాడీ అభివృద్ధి, చెక్‌డ్యామ్‌లు, సహజ వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల ద్వారా ఉత్పత్తి యూనిట్లు, స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేషనల్ అగ్రో ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత కార్యక్రమాలు, చెక్‌డ్యామ్‌లు,వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, గట్టు అంగన్వాడీ సూపర్వైజర్ సంధ్య రాణి, నీతి అయోగ్ కోఆర్డినేటర్ అఫ్జల్, నేషనల్ అగ్రో ఫౌండేషన్ సభ్యులు రమేశ్, విజయ్, రంగస్వామి, భవిష్య భారత్ సభ్యులు రాజశేఖర్, వినయ్, శిక్షణ ఫౌండేషన్ సభ్యులు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ, అసమానతలపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట

## -స్ఫూర్తితో పోరాడుదాం..గాదగోని రవి




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ డివిజన్ లోని ముజఫర్ అహ్మద్ నగర్ తాండ్ర రామచంద్రయ్య స్మారక భవన్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన వద్యా తుకారాం నాయక్ సమక్షంలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ..నాటి నైజాం పాలనలో భూస్వాములు, పటేల్, పట్వారీలు, జాగీరుదారులు ప్రజలపై వెట్టిచాకిరి, లేవిగల్లా పేరుతో దోపిడీ జరిపారని అన్నారు. ఆ అన్యాయాలపై ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మూడు వేల గ్రామాలకు విముక్తి కలిగించిందని,10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేసిన చారిత్రక పోరాటమని గుర్తుచేశారు.ఈ పోరాటంలో షేక్ బందగి, షోయబుల్లాఖాన్ వంటి మైనారిటీ నాయకులు ప్రాణత్యాగం చేసినా, కొందరు దాన్ని హిందూ, ముస్లిం ఘర్షణగా వక్రీకరిస్తున్నారని ఆయన విమర్శించారు. అటువంటి మతోన్మాదానికి వ్యతిరేకంగా నేడు కమ్యూనిస్టులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, అంగడి పుష్ప, ఇస్లావత్ దశరథ్ నాయక్, కర్ర దానయ్య, బి.విమల, మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివాని, యం.డి.సుల్తానా బేగం, పార్టీ సభ్యులు యం.డి.రజియా బేగం, ఈశ్వరమ్మ, గీత, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఒక్కసారిగా మారిన

## -వాతావరణం..పలుచోట్ల వర్షాలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ రాజధానిలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం వరకు మండిపడిన ఎండలు, ఉక్కపోత వాతావరణం మధ్యాహ్నం నుంచి క్రమంగా మబ్బులతో కప్పుకొని వర్షానికి దారితీసింది. గత నాలుగు, ఐదు రోజులుగా పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా గాలిలో తేమ శాతం గణనీయంగా పెరిగింది. ఈ తేమ శాతం పెరగడం వల్ల క్యూములో నింబస్ మేఘాలు ఏర్పడి, నగరంపై కమ్ముకోవడంతో పలుచోట్ల వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, షేక్‌పేట్ పరిసరాలు, రంగా రెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. మధ్యాహ్నం వేళలో కురిసిన ఈ వర్షం నగర ప్రజలకు స్వల్ప ఉపశమనం కలిగించింది. అయితే రహదారులపై కొంత ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.వాతావరణ శాస్త్ర నిపుణుల ప్రకారం, గాలిలో తేమ శాతం పెరిగిన సందర్భాలలో క్యూములో నింబస్ మేఘాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి. వీటి ప్రభావంతో గంటలోనే వర్షం పడే అవకాశం ఉంటుంది. ప్రత్యేకంగా ఎండలు ఎక్కువగా ఉన్న రోజులలో ఉష్ణోగ్రతలు, గాలి తేమ కలిసినప్పుడు ఇలాంటి ఆకస్మిక వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. ఈ వర్షపాతం మరికొన్ని రోజులు అంతరాలుగా కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. "ప్రజలకు సూచనలు" ఆకస్మిక వర్షం కారణంగా నగరంలోని లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచే పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంది. ట్రాఫిక్ సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశం ఉన్నందున ప్రయాణికులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.మొత్తం మీద, ఉదయం ఎండలు మండిపోగా మధ్యాహ్నం వర్షం కురవడం నగరవాసులను ఆశ్చర్యపరిచింది. ఈ వాతావరణం రాబోయే రోజులలో కూడా కొనసాగే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలే కాంగ్రెస్ లక్ష్యం

## -రూ.9.67 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడం, పట్టణాల అభివృద్ధి కోసం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని ఆయన స్పష్టం చేశారు. గురువారం హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో రూ. 9.67 కోట్లు (తొమ్మిది కోట్ల అరవై ఏడు లక్షలు) వ్యయంతో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, అరెకపూడి గాంధీ, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, వి. జగదీశ్వర్ గౌడ్, హాఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ వి. పూజిత గౌడ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రహదారు లు, డ్రైనేజీలు, కాలువలు, పార్కులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించామని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తి అయ్యేలా పర్యవేక్షణ జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కాలనీ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# నూతనంగా దయాకర్ రెస్టారెంట్ ను ప్రారంభించిన

## -మరబోయిన అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన దయాకర్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. నిర్వాహకు లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గచ్చిబౌలి పరిసర ప్రాంతాలలో రోజురోజుకు అభివృద్ధి జరుగుతుందని, వ్యాపార రంగంలో యువత ముందుకు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రజలకు మంచి ఆహార సదుపాయాలు అందించే లక్ష్యంతో రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు, పార్టీ నాయకులు, వ్యాపార వేత్తలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో

## -14 కోట్ల గంజాయి పట్టివేత




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భద్రతా అధికారులు భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బుధవారం బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద 13.9 కిలోల గంజాయి దొరకగా, దాని విలువ సుమారు రూ.14 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. నిందితుడిని నగరానికి చెందిన సయ్యద్ రిజ్వీగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ రవాణా అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసినప్పటి కీ, రాష్ట్రంలో తరచూ గంజాయి, డ్రగ్స్ కేసులు బయటపడుతున్నాయి. ఇది సమస్య తీవ్రతను చూపిస్తున్నదని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హైదరాబాద్‌లోనే రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో భద్రతను మరింతగా పెంచే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## -పాల్గొన్న..ఎంబీసీ చైర్మన్ జెర్రిపాటి జైపాల్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్‌లో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ హాజరయ్యారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. అనంతరం అధ్యాపకులకు చైర్మన్ జైపాల్ చేతుల మీదుగా షీల్డ్స్ అందజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తి గొప్పతనం గురించి ప్రసంగించిన ఆయన, భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా నిలిచే గురువుల సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జైపాల్ కు ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. వేడుకలో పలువురు స్కూల్ యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# గీతంలో ఫార్మా వ్యవస్థాపకతపై ఉపన్యాసం

## పాఠశాల విద్యార్థులకు సాంకేతిక అవగాహన



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం యూనివర్సిటీలో విద్యా, సాంకేతిక రంగాలలో రెండు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ప్రయోగశాల నుంచి ప్రారంభం వరకు ఫార్మాస్యూటికల్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఒక కెరీర్ మార్గం అనే అంశంపై బెల్ ఫార్మాస్యూటికల్స్, ఓర్సిమెడ్ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కె.సోమేశ్వర్ ఆతిథ్య ఉపన్యాసం చేశారు. విద్యార్థులు ఉద్యోగాలకోసం వెతుకువారిగా కాకుండా కొత్త ఆవిష్కరణలతో పదిమందికి ఉపాధి కల్పించే వ్యవస్థాపకు లుగా ఎదగాలని సూచించారు. ప్రయోగశాల పరిశోధనను వాణిజ్య పరిష్కారాలుగా మార్చే ప్రక్రియలో ఆవిష్కరణ, ప్రీక్లినికల్ ధ్రువీకరణ, క్లినికల్ ట్రయల్స్, వాణిజ్యీకరణ వరకు ఉన్న దశలను వివరించారు. వ్యవస్థాపకు లకు అవసరమైన శాస్త్రీయ నైపుణ్యం, వ్యూహం, నాయకత్వం, వ్యాపార దృక్పథం వంటి సామర్థ్యాల ను ప్రస్తావించారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇంక్యుబేటర్లు, స్టార్టప్ ఇండియా వంటి పథకాలు, ఐఐటీలు, నైపర్ల సహకారం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని సత్కరించారు.ఇక గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం సెప్టెంబర్ 10%-%11 తేదీలలో రెండు రోజుల అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులలో సాంకేతిక అవగాహన పెంపొందించడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), ఐటీ టూల్స్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) వంటి విభాగాల ప్రాథమిక జ్ఞానాన్ని పరిచయం చేశారు. ఇది భవిష్యత్తు ఆవిష్కరణల వైపు యువతను ప్రేరేపించేలా సాగిందని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పుల్లాభొట్ల వసంత అభ్యర్థన మేరకు, ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. మెకానికల్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.నవీన్ కుమార్ దీనిని సమన్వయం చేశారు.



# గ్రామస్తులచే ఉపాధ్యాయులకు సన్మానం



జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి.):-జనగామ ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుక కార్యక్రమాన్ని దూడల రమేష్ ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వారి సేవలను కొనియాడుతూ ఉపాధ్యాయులను అంగన్వాడి టీచర్లను, ఆయాలను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.విద్యావతి ,గుర్రాల కరుణాకర్, అంగన్వాడి సూపర్వైజర్ సునీత టీచర్లు మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, అయిలమ్మ గ్రామస్తులు ఇట్టబోయిన రాజు, రాయరపు నాగరాజు, యాట క్రాంతి, సాయి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## సిరన్ పల్లిలో లబ్ధిదారులతో భేటీ

## ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల సందర్శన



నిజామాబాద్, లోకల్ గైడ్ : ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నవీపేట మండలం సిరన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ గురువారం పరిశీలించారు. లబ్దిదారులను కలిసి, ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. గ్రామంలో 93 మందికి ఇళ్లు మంజూరు కాగా, 69 గ్రౌండింగ్ అయ్యాయని, 12 ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగతా 24 మంది కూడా ఇళ్లను నిర్మించుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ లబ్దిదారులకు వెంటదివెంట



బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్లుల చెల్లింపులలో జాప్యం జరుగకూడదని అన్నారు. లబ్దిదారులకు సెర్ప్ ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం రవాణా, కూలీల వేతనాలను మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే, ఇసుక ఉచితంగా సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ నవీపేట ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. కొత్తగా మంజూరీలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా తోడ్పాటు అందించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. సాదా బైనామా అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్ర స్థాయి విచారణ నిర్వహిస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ వెంకటరమణ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎంపీడీఓ నాగనాథ్, సిరన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిలు తదితరులు ఉన్నారు.

# నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం పని తీరుపై సమీక్ష





నిజామాబాద్, లోకల్ గైడ్ : నిజామాబాద్ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం పని తీరుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష జరిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలెక్టర్ సమావేశమై నూతన భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమబద్దీకరణ, అక్రమ కట్టడాలపై చేపట్టిన చర్యలు తదితర వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఫైళ్లను తనిఖీ చేసి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్దీకరణ ప్రొసీడింగ్స్ అందించాలన్నారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్సకు లోటు ఉండకూడదు.

- అంబులెన్స్ లలో సరిపడ మందులు తప్పనిసరి.
- మందుల కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి.
- ఈఎంఆర్ఐ స్టేట్ హెడ్ కిరణ్ కిషోర్.



లోకల్ గైడ్/ తాండూర్: అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడాలంటే అంబులెన్స్‌లలో సరిపడ మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, ప్రథమ చికిత్స సామగ్రి తప్పనిసరిగా ఉండాలని ఈఎంఆర్ఐ స్టేట్ హెడ్ కిరణ్ కిషోర్ అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. గురువారం 108 అంబులెన్స్,102 అమ్మ ఒడి, 1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు అంబులెన్స్ లో ఉండే రికార్డులు, మందులు, వాటి యొక్క పనితీరు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స, సరైన మందులు అందుబాటులో ఉంచుకొని ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని అన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, హార్ట్‌అటాక్‌లు, ప్రసవ సమయంలో అత్యవసర సాయం అందించేందుకు అంబులెన్స్‌లో అన్ని వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు.కాగా అంబులెన్స్ సిబ్బంది, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 24 గంటలు విధుల్లో ఉంటూ, రోగులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలని అన్నారు. అదేవిధంగా అంబులెన్స్ ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని తెలిపారు. మార్గమధ్యలో ఎలాంటి టెక్నికల్ ఇష్యూస్ రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వివరించారు. ఈ క్రమంలో, ప్రజలు కూడా తమ ప్రాంతంలోని 108 లేదా ప్రైవేట్ అంబులెన్స్‌లు అన్ని అవసరమైన సదుపాయాలతో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. సరిపడ మందులు, పరికరాలు లేకపోతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ఈఎంఈ అబ్దుల్ రహీం, అంబులెన్స్ సిబ్బంది నరసింహులు తదితరులు ఉన్నారు.



# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ప్రాధాన్యత



కామారెడ్డి ,లోకల్ గైడ్ :టాస్ అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా నిజామాబాద్ జిల్లా అబ్జర్వర్ స్టేట్ కోఆర్డినేటర్ క్రాంతి రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అంకిత్ ని కలిసి ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రాధాన్యత , ఎన్రోల్మెంట్ గురించి చర్చించారు . ఇందులో భాగంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలోని డ్రాప్స్ ను గుర్తించి వారు చెడులు వ్యసనాలకు లోను కాకుండా వారిని పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో అర్హతలకు అనుగుణంగా విద్య నేర్పించడం జరుగుతుందని తెలిపారు . సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఇది ఒక సదవకాశమని అన్నారు . అదేవిధంగా గడువులోగా జిల్లాకు ఇచ్చినటువంటి టార్గెట్ ను పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు .

# మాధాపూర్ ఎంపిపి స్కూల్‌లో

## -లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టేజి నిర్మాణం

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మాధాపూర్‌లోని ఎంపిపి స్కూల్ విద్యార్థుల కోసం నూతన స్టేజి




నిర్మాణం జరిగింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లయన్స్ క్లబ్ సహకారంతో ఈ స్టేజి నిర్మాణం పూర్తి కాగా, గురువారం లయన్స్ జిల్లా గవర్నర్ 320 డి లయన్ అమర్‌నాథ్ రావు ప్రారంభోత్సవం చేశారు.ఈ నిర్మాణానికి లయన్ గిరిజా రెడ్డి, డా.పి.సీత, జయశ్రీ మూర్తి, జ్వాల వైష్ణవి, మండవ శిల్ప దాతృత్వ విరాళాలు అందించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ వేదిక, లయన్స్ క్లబ్ విద్యాభివృద్ధి పట్ల చూపుతున్న అంకిత భావానికి నిదర్శనమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ మోహన్ రావు మాట్లాడుతూ..ఎన్నో సంవత్సరాలుగా పిల్లలు ఎండలో వానలో ఇబ్బందులు పడుతూ మధ్యాహ్న భోజనం చేసేవారు. ఈ సమస్యను గమనించి, సహాయం చేయడానికి ముందుకు వచ్చిన జూబ్లీహిల్స్ లయన్స్ క్లబ్‌కు మా తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షురాలు లయన్ కోనేరు రామసుందరి, కార్యదర్శి లయన్ రిందా దేవి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ రాజు, రామమోహనర్ సౌభాగ్య, మత్రి ప్రవీణ్, ఈ.వి. రమణ ఆర్.ఎస్. లయన్స్ క్లబ్ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శాంతి అర్జున్, ప్రధానో పాధ్యాయులు బస్వలింగం, ఉపాధ్యాయులు సుధారాణి, లీలా దేవి, బాల మణి, రాజగోపాల్ రెడ్డి, ప్రసాద్, మాధవి, ప్రేమ్ కుమార్, సారిక, నవ్య టీచర్ తదితరులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాధ్యతగా కాపాడుకోవాలి...

# జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి

## అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







ఖమ్మం : లోకల్ గైడ్:అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హొదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు.అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు.అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్న

# విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు

## అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి

## ప్రకృతి అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాధ్యతగా కాపాడుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





ఖమ్మం : లోకల్ గైడ్ :అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డీ ఎఫ్ వో సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హొదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి%-%వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు.అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పరిపాలనలో వైఫల్యం కాంగ్రెస్ పరిపాలనకు పక్షవాతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



లోకల్ గైడ్ హైదరాబాద్ :ఓటు చోరి ఆరోపణలు అబద్ధం దేశాన్ని లూటీ చేసింది కాంగ్రెస్‌నేఇతర పార్టీ లాగ జంబో పదవుల లిస్టు బిజెపిలో ఉండదు నేను కార్యకర్తగా వచ్చాను కాబట్టి ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాహైదరాబాద్: రాష్ట్ర పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఓటు చోరి ఆరోపణలు పక్కా అబద్ధమని పేర్కొంటూ, దేశాన్ని లూటీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులతో ప్రసంగించారు.దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అవమాన పరచిన చరిత్ర కాంగ్రెస్‌దేనని గుర్తుచేశారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం పెన్షన్లు ఆగిపోయాయిరాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైందని రామచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, విద్యుత్ సరఫరా, విద్యా రంగం వంటి కీలక రంగాలన్నీ దెబ్బతిన్నాయని విమర్శించారు. 18 నెలలుగా రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు అందక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.కాళేశ్వరం దర్యాప్తులో ఎన్‌డీఎస్ భాగస్వామ్యం అవసరంహైదరాబాద్‌లోని ఆదిత్య పార్క్ హోటల్‌లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నిర్వహించిన మీట్ ది ప్రెస్లో మాట్లాడిన ఆయన, కాళేశ్వరం కేసు సీబీఐ దర్యాప్తులో ఎన్‌డీఎస్‌ను భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. పరిపాలన పక్షవాతం వచ్చినట్లు ఉందని వ్యాఖ్యానించారు.ఉద్యోగాలు లేక యువత నిరాశలోజాబ్ క్యాలెండర్ అమలు కాకపోవడంతో యువత నిరాశలో మగ్గుతోందని రామచందర్ రావు అన్నారు. నిరుద్యోగం పెరిగిపోతుండటంతో యువతకు భవిష్యత్తు చీకటిలో మగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు యూరియా ఇబ్బందులురైతుల సమస్యలపై మాట్లాడుతూ, రాష్ట్రంలో యూరియా కొరత కృత్రిమమని ఆరోపించారు. కేంద్రం నుంచి సమృద్ధిగా వచ్చిన యూరియాను సక్రమంగా పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కొంతమంది నేతలు యూరియాను బ్లాక్‌మార్కెట్‌కు తరలించడం వల్లే రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ఆరోపించారు.పార్టీ పదవుల్లో న్యాయం కార్యకర్తలకు హామీబీజేపీ పదవుల విషయంలో అందరికీ న్యాయం జరుగుతోందని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్ష పదవికాలం పూర్తయిన తర్వాత తాను కార్యకర్తగానే పనిచేస్తానని చెప్పారు. ఉమ్మడి జిల్లాలను దృష్టిలో పెట్టుకొని పదవులు కేటాయించామని తెలిపారు.లోకల్ బాడీ ఎన్నికల్లో 42% బీసీలకు టికెట్లురాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ 42 శాతం బీసీలకు టికెట్లు కేటాయిస్తుందని రామచందర్ రావు ప్రకటించారు. ఇది బీజేపీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నదనే నిదర్శనమని చెప్పారు.హైడ్రా కూల్చివేతల వివరాలు బయట పెట్టాలిహైడ్రా కూల్చివేతలపై పూర్తి వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అందులో ఎవరైనా పెద్ద నాయకుల ఇళ్లు ఉన్నాయా అనే ప్రశ్నను లేవనెత్తారు. లోన్లు తీసుకొని ఇళ్లు కట్టుకున్న మధ్యతరగతి కుటుంబాలను రోడ్డున పడేశారని తీవ్రంగా విమర్శించారు.నిజమైన అభివృద్ధి బీజేపీ పాలనలోనే సాధ్యంరాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పరిపాలనలో నష్టపోతున్నారని రామచందర్ రావు తెలిపారు. నిజమైన అభివృద్ధి బీజేపీ పాలనలోనే సాధ్యమవుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్డబ్ల్యూజే ఉపాధ్యక్షులు డాక్టర్ పెద్దాపురం నరసింహ కార్యదర్శి డాక్టర్ భరత్ కుమార్ శర్మ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఉపాధ్యక్షులు దాసన్న గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రామకృష్ణ సెక్రెటరీలు సిహెచ్ శ్రీనివాస్ ,మారేపల్లి కృష్ణ ,బాపురావు, దశరథ్ జిల్లా అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్ దేవరంపల్లి అశోక్ షానూర్ బాబ దేవులపల్లి ఎల్లయ్య రామయ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దిలీప్ యాదవ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి నాయకులు గుడాల చంద్రశేఖర్ .శ్రీకాంత్ , ఎల్లం రాజు, సాగర్, బైరి ప్రభాకర్ సంగారెడ్డి నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా కొత్తుబల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టులు డిజిటల్ మీడియా అధ్యక్షురాలు నిర్మల ప్రధాన కార్యదర్శి గంగాధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు

# మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి బాసర అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదు



నిర్మల్ : లోకల్ గైడ్ : మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మంత్రి జూపల్లి వెంట బాసరకు ఏ మొహం పెట్టుకొని వచ్చారని, ఆయనకు బాసర అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదని బిజెపి జిల్లా నాయకులు చిన్నారెడ్డి, బిజెపి మండలాల అధ్యక్షులు సాయినాథ్ పటేల్, నవీన్, సిరం సుష్మా రెడ్డి, లక్ష్మారెడ్డి, బైంసా పట్టణ అధ్యక్షులు రావుల రాము ప్రశ్నించారు. గురువారం బైంసా లోని ఎస్.ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిలు బాసర అభివృద్ధికి చేసింది ఏమి లేదన్నారు. నిర్మల్ నియోజకవర్గం లో అడెల్లి ఆలయాన్ని అభివృద్ధి చేసి భారతదేశంలో ఉన్న ఏకైక సరస్వతీ మాత ఆలయాన్ని అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. గతం లో కేటాయించిన 50 కోట్ల రూపాయల నిధుల ను ఎందుకు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. పదేళ్లపాటు ప్రభుత్వంలో ఉండి చేయలేనివారు అధికారం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రి వెంట తిరిగి అధికార దర్పం ప్రదర్శించడానికి మళ్లీ ప్రయత్నిస్తే ముధోల్ నియోజకవర్గ ప్రజలు ఊరుకోరన్నారు. అభివృద్ధిపై పట్టింపులేని నాయకులకు నియోజకవర్గంలో తిరిగి అర్హత లేదన్నారు. ఆలయ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయకపోతే అడుగడుగునా అడ్డుకుంటామన్నారు. బాసర కు జరిగిన అన్యాయం పై అసెంబ్లీ లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అసెంబ్లీ లో పలుమార్లు వివరించడం జరిగిందన్నారు. దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో ఆలయానికి నిధులు ఇవ్వక పోతే బిక్షాటన చేసైనా మా ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటామని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ ప్రభుత్వానికి దసరా వరకు డెడ్ లైన్ విధించడం జరిగిందన్నారు.. ఇకనైనా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన తీరు మార్చు కోవాలన్నారు. బాసర ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పటేల్ నాయకత్వం లో పోరాట బాట పడుతామన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తివేత

కామారెడ్డి , లోకల్ గైడ్ : నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్ల ఎత్తి అదనపు నీటిని దిగువకు వదులుతున్నారు . కామారెడ్డి జిల్లాలో గురువారం ఏకధాటిగా వర్షం కురుస్తుంది . దింతో లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో జలమయమయ్యాయి . గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల అపారనష్టం వాటిల్లిన విషయం విదితమే . మరో రెండు రోజుల పాటు వర్షం పడితే ఎలాంటి నష్టం వాటిల్లుతుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు . ఇప్పటికే వాగులు , చెరువులు నీటితో నిండి ఉన్నాయి . నిజాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతం నుండి వరద నీరు వస్తున్నందున నిజాంసాగర్ ప్రాజెక్ట్ వరద గేట్ల ద్వార గురువారం మధ్యాహ్నం 3 గంటలకి ఐదు వేల క్యూసెక్స్ నీటివిడుదల చేశారు .కనుక నిజాంసాగర్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి పారుదల శాఖ అధికారులు సూచించారు .

# స్వేచ్ఛ కార్మికుల జీతాలు సకాలంలో అందించాలి.

## జిల్లా విద్యాధికారికి వినతిపత్రం.



నిర్మల్ : లోకల్ గైడ్ :ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ లో భాగంగా నియమించబడ్డ సర్వీస్ పర్సనల్ స్వేచ్ఛ కార్మికుల జీతాలను నెల నెల సకాలంలో అందించాలని స్వేచ్ఛ కార్మికులు జిల్లా అధ్యక్షుడు మారుతి కోరారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో , జిల్లా విద్యాధికారి భోజన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2016 నుంచి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నామని మా సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కావడం లేదనని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలోని గదులను ,మరుగుదొడ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచే మమ్మల్ని గుర్తించాలని కోరారు.కార్మికుల జీతాలను నెలనెలా బ్యాంకు అకౌంట్ ద్వారా చెల్లించాలన్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్యను బట్టి కాకుండా ప్రతి సర్వీస్ పర్సన్ కి కనీస వేతనం పెంచాలన్నారు.12 నెలల పనిని కల్పించాలని కోరారు. అంతేకాకుండా ప్రతి కార్మికుడికి యూనిఫామ్, ఐడి కార్డు ఇప్పించాలని పేర్కొన్నారు. ప్రమాద బీమా కల్పించాలని వేడుకున్నారు. ఇందులో కార్మికులు చిన్న సాయన్న, పోశెట్టి ,కవిత, మల్లేష్, మారుతి, భోజన్న, లక్ష్మి, చంద్రకాంత్, పాండురంగ , తదితరులు ఉన్నారు

# డ్రోన్ వినియోగం

# అన్ని రంగాల్లో ఉపాధిపై అవగాహన కల్పించాలి

అటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే జాన్ మిల్టన్




భద్రాచలం : లోకల్ గైడ్ : మారుతున్న సాంకేతిక పరిస్థితుల్లో భాగంగా డ్రోన్ వినియోగం అన్ని రంగాల్లో విస్తరిస్తున్న పరిస్థితిలో ఆ రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలని, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే జాన్ మిల్టన్ అన్నారు. కళాశాల లైఫ్ సైన్స్, కంప్యూటర్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో "డ్రోన్- డ్రోన్ పైలెట్ రంగం ఉపాధి అవకాశాలు" అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిమోట్ పైలెట్, ఐవా ఆగ్రో ఇన్నోవేటివ్స్ డైరెక్టర్ ఎం సాయి కిరణ్ రిసోర్స్ పర్సన్ గా పాల్గొని, విద్యార్థులకు డ్రోన్ల వినియోగం, పైలెట్ రంగంలో ఉపాధి అవకాశాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. మానవ ప్రవేశం లేని ప్రాంతాల్లోకి కూడా డ్రోన్లు ప్రవేశించగలుగుతుందని, వ్యవసాయం, పారిశ్రామిక రంగం, నిర్మాణరంగం,ఎంటర్టైన్మెంట్, పబ్లిక్ సేఫ్టీ,జాతీయ విపత్తులు, స్ప్రేయింగ్ కెమికల్స్, సీడ్స్ బ్రాడ్కాస్టింగ్ రంగాల్లో విస్తరించిందని వివరించారు. కళాశాల ఆవరణంలో డ్రోన్ పనితీరును విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ హవీలా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఏ శ్రీను, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి హిమజ, అధ్యాపకులు డాక్టర్ రాఘ సుమ, డాక్టర్ నాగ సమీరా, డాక్టర్ కపిలభారతి, డాక్టర్ కిరణ్ కుమార్, సుధాకర్ రావు, ఇతర అధ్యాపకేతర బృందం, భద్రాచలం లోని డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మొకురాల స్వర్ణలతకు డాక్టరేట్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చంద్రకల్ గ్రామానికి చెందిన మొకురాల రామేశ్వర శర్మ, సరోజ దంపతుల చిన్న కుమార్తె స్వర్ణలత డాక్టరేట్ అందుకున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ డిగ్రీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా స్వర్ణలత పనిచేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా పెబ్బేరుకు చెందిన ప్రముఖ కథా రచయిత వల్లపురెడ్డి బుచ్చారెడ్డి సాహిత్యంపై చేసిన పరిశోధనకు గానూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రొఫెసర్ ఎన్.రజినీ పర్యవేక్షణలో 'వల్లపురెడ్డి బుచ్చారెడ్డి జీవితం, సాహిత్యం' అనే అంశంపై స్వర్ణలత పరిశోధన జరిపారు. త్వరలో జరగనున్న స్నాతకోత్సవంలో గవర్నర్ చేతులమీదుగా స్వర్ణలత డాక్టరేట్ పట్టా అందుకోనున్నారు.

# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి..

# రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు

మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని, సెప్టెంబర్-11: (లోకల్ గైడ్)మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు.మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జరగాలని నిస్వార్థంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మి గారికి అభినందనలు తెలిపారు. విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పటు చేస్తూ పిల్లలకు మెరుగైన బోధన అందించేందుకు సహకారం అందిస్తున్న టీచ్ ఫర్ చేంజ్ సంస్థ స్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులను, మూడు సంవత్సరాల వరకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ అందించే కరి కులం ను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో మంచి మార్పు తీసుకుని రావాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, అవసరమైన పాఠశాలల్లో ప్రహరీ గోడ, అదనపు తరగతులు, టాయిలెట్స్ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ, మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు. తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాతగారు హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిల్లలు మంచి నాయకత్వ లక్షణాలు, జీవితంలో ఒక మంచి లక్ష్యం కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు అందరూ డాక్టర్లు, ఇంజనీర్ కలెక్టర్ వంటి పెద్ద స్థాయికి చేరుకోవాలని అన్నారు. మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామని అన్నారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ , మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ఆర్థిక ప్రగతికి బ్యాంకులే కీలకం

ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు సమయానికి రుణాలు ఇవ్వాలి,

రుణ పంపిణీ లక్ష్యాలు శాతం వంద సాధించాలి,

రైతులకు ఎక్కువగా వ్యవసాయ లోన్లను ఇవ్వాలి,

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా,:గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశాన్ని అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకు నియంత్రణ అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.డిసిసి, డి.ఎల్.ఆర్.సి (బ్యాంకర్ల) సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ %ాా%. ప్రభుత్వాలు అర్హులైన లబ్ధిదారులకు అనేక సంక్షేమ పథకాల కింద రుణాలను మంజూరు చేస్తున్నాయని, ఆ రుణాలు నిజమైన అర్హులకు చేరేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం నుంచి వారికి రుణాలు అందించే వరకు బ్యాంకు అధికారులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. బ్యాంకు అధికారులు రుణ పంపిణీలో నిర్దేశించిన లక్ష్యాలను శాతం వందకు సాధించాలనే కట్టుబాటుతో పనిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు రుణాలు అందించడం అత్యంత అవసరమని, అలా చేస్తే మాత్రమే సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని వివరించారు. బ్యాంకర్లు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి, ఇంకా పెండింగ్‌లో ఉన్న రుణ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.లబ్ధిదారుల దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిశీలించి, అర్హత ఉన్నవారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి వచ్చినా, స్పష్టమైన కారణాలను తెలియజేయడం తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, పీఎం సూర్యఘర్, స్టాండ్ అప్ ఇండియా, పీఎంఈజీపీ, ముద్రా లోన్స్ వంటి పథకాల కింద ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని హెచ్చరించారు.వ్యవసాయ రంగంలో రైతులు అవసరమైన రుణాలు పొందేలా బ్యాంకులు చురుకుగా వ్యవహరించాలని, వ్యవసాయరంగ అభివృద్ధికి ఆర్థిక సాయం చేయడం ద్వారా జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. అలాగే, ఉన్నత విద్య కోసం ఆసక్తి చూపుతున్న అర్హులైన విద్యార్థులకు విద్యారుణాలు అందించడంలో బ్యాంకులు ముందడుగు వేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న వ్యాపారులు, సూక్ష్మ వ్యాపారులకు వేగంగా రుణాలు అందిస్తే, వారు వ్యాపారాలు విస్తరించి ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ప్రభుత్వ పథకాల అమలులో ఎటువంటి ఆటంకాలు లేకుండా, లబ్ధిదారులకు త్వరితగతిన రుణాలు అందించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం విద్యారుణాలు ఎక్కువ సంఖ్యలో మంజూరు చేయాలని, ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు చూపకూడదని స్పష్టం చేశారు. విద్యారుణాలు సమయానికి అందితే విద్యార్థుల భవిష్యత్తు మెరుగవుతుందని, వారి కలలు సాకారం అవుతాయని కలెక్టర్ చెప్పారు. మహిళా శక్తి సంఘాలకు, దివ్యాంగులు కలిగిన గ్రూపులకు తక్షణ రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన లబ్ధిదారులకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని బ్యాంకులు రుణాలు అందించాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకునేలా బ్యాంకులు చేయూతనివ్వాలని చెప్పారు.అంతేకాక, ఇప్పటికే రుణాలు పొందిన లబ్ధిదారులు వాటితో యూనిట్లు స్థాపించారా లేదా, వారి వ్యాపార పురోగతి ఎలా ఉందో నిశితంగా పరిశీలించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రుణ మంజూరు తర్వాత లబ్ధిదారుల అభివృద్ధిని కూడా గమనించడం బ్యాంకులు, ప్రభుత్వ శాఖల బాధ్యత అని, పథకాలు సకాలంలో ప్రజలకు చేరాలంటే అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా అధికారులు, బ్యాంకర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పథకాల అమలులో జాప్యం జరగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.తదుపరి దిశ సమావేశానికి రుణాల వివరాల పూర్తి సమాచారంతో అందరు బ్యాంక్ అధికారులు హాజరు కావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా ప్రగతి సాధించడానికి బ్యాంకుల పాత్ర కీలకమని, అంకితభావంతో పనిచేస్తేనే ప్రజలకు ప్రభుత్వం అందించే ఆర్థిక మద్దతు ఫలితాలు సమర్థవంతంగా అందుతాయని కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశంలో వివరించారు.జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, ఆర్బిఐ దీపోజిట్ బోర్వా, నాబార్డ్ ఏజీఎం మనోహర్ రెడ్డి, ఎస్బిఐ ఆర్ యం సునీత, యూబిఐ ఏజీఎం మురళీకృష్ణ, టిజిబి ఆర్ ఎం వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ శాఖల బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవ మైనార్టీల సమస్యల కోసం జిల్లా యంత్రాంగం సహకారం

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తెలంగాణ క్రైస్తవ మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ప్రత్యేకంగా స్మశాన వాటికకు భూకేటాయింపు, చర్చిల నిర్మాణపు అనుమతులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, క్రైస్తవ మైనార్టీలకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ, తదితర అంశాలపై పాస్టర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రైస్తవ మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. క్రైస్తవుల అత్యధిక జనాభా ఉన్న గ్రామాల జాబితా ఆధారంగా, ప్రభుత్వ స్థలాలలో స్మశాన వాటికలను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మ్యారేజ్ లైసెన్సులు జారీకి వచ్చిన దరఖాస్తులను జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. నిబంధనల ప్రకారం బిసి-సి కుల ధ్రువీకరణ పత్రాలను విచారణ జరిపి అందించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హాల్ లను ఎంపీ/ఎమ్మెల్యే నిధులతో మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. చర్చిల రిజిస్ట్రేషన్ కొరకు విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కృష్ణానది వద్ద క్రైస్తవులకు ప్రత్యేక స్నానాల ఘట్టాన్ని ఏర్పాటుకు పరిశీలించడం జరుగుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ నిబంధనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ, క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించడం హర్షనీయమన్నారు. క్రైస్తవుల ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని నుషిత, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వ్యాయామ విద్య ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం



నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్** :వ్యాయామ విద్య ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి ప్రారంభించారు, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం 11.09.2005 తేదీన నాగర్ కర్నూల్ మరియు కొల్లాపూర్ నియోజక వర్గాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి ప్రారంభించినా అనంతరం అయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరూ సద్వినియోగం చేసుకొని క్రీడలు నిర్వహణ లోటుపాట్లు క్రీడాకారులకు ఏ విధంగా సేవలు అందించాలి అనే అంశాల పైన చర్చ జరగాలని అన్నారు, జిల్లా రిసోర్స్ పర్సన్ నిరంజన్ యాదవ్, సామ రమేష్ మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు, అనంతరం జిల్లా రిసోర్స్ పర్సన్ సామా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం సంతోషంగా ఉంది అని, క్రీడలకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చి వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కి స్కూల్ కాంప్లెక్స్ తరఫున వ్యాయామ విద్య ఉపాధ్యాయులు అందరూ కరతాల ధ్వనులతో ధన్యవాదాలు తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వతహా ఒక క్రీడాకారుడు కాబట్టి, క్రీడల పట్ల అవగాహన ఉన్నటువంటి ముఖ్యమంత్రి క్రీడలను అభివృద్ధి చేయాలని, తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను ఒలంపిక్స్ లో మన రాష్ట్రం నుండి పాల్గొనే విధంగా ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడానికి, స్పోర్ట్స్ పాలసీనీ ప్రకటించారు, అందులో భాగంగానే రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం, వీటి ద్వారా క్రీడల్లో క్రీడా నియమాలలోనీ, మార్పులు, క్రీడల్లో వచ్చే కొత్త మెలకువలను, చర్చించి క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇవ్వడానికి, దోహదపడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వెంకటయ్య, కుమార్, పిడికిల్ల శేఖర్ బాబు, జయప్రసాద్, ప్రతాప్ సింగ్, రామన్ గౌడ్, రాజన్ గౌడ్, అరుణ, అలివేల, సరోజ,శశికళ, రమాదేవి, జెట్టి లక్ష్మి, సరిత, గణేశ్వరి, తదితరులు పాల్గొన్నారని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పిడి సుభాషిని తెలిపారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగం చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్లు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని మండలాల, మున్సిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి పై వివరాలు అడిగి తెలుసుకుని, తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు నిర్మాణపు పనులను పూర్తి చేసుకునేలా సంబంధిత అధికారులు అన్ని సహాయ సహకారాలను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే పరిష్క రించాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా రాష్ట్రస్థాయిలో గత వారం 20వ స్థానంలో ఉండగా, ఇప్పుడు 15వ స్థానానికి ఎదిగిన విశేష పురోగతిని కలెక్టర్ గుర్తించారు. కృషి చేసిన అధికారులను అభినందిస్తూ, భవిష్యత్తులో సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గద్వాల మున్సిపాలిటీలో కొత్తగా 141 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మార్క్అవుట్ నుంచి ప్రతి దశలో పనిని వేగవంతంగా, నాణ్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలా 901 మందికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులకు మంత్రివర్యుల అందించిన తొమ్మిది కోట్లు పదకొండు లక్షల పది వేల రూపాయల రుణాల చెక్కును మహిళా సంఘాల సభ్యుల బ్యాంకు ఖాతాల్లో వెంటనే జమ చేయాలని సూచించారు. బ్యాంక్ రుణ ప్రక్రియను లీడ్ బ్యాంక్ మేనేజర్ పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మండలాల వారీగా బ్యాంక్ రుణాలు లబ్ధిదారుల అకౌంట్‌లలో జమ అయిన తేదీ, వాటి పూర్తి వివరాలు అందించాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో స్వయం సహాయక సంఘాలలో లేని వారిని గుర్తించి, వారిని సంఘంలో వెంటనే చేర్పించి ఇళ్ల నిర్మాణ అవసరాలకు సంబంధించిన రుణాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ప్రధాన లక్ష్యంగా, ప్రతి దశను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, డిపిఓ నాగేంద్రం, హౌసింగ్ పీ.డి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కండి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ల పిలుపు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:ప్రపంచ పోరాట చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డాం తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట స్ఫూర్తితో సమాజంలోని సకల ప్రజల సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కమ్మని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ లు పిలుపునిచ్చారు నేడిక్కడ మననూరు కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సాయితో పోరాట వారోత్సవాల ప్రారంభ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో పాల్గొన్న మొక్కలు తెలంగాణ అమరజీవి సాయిధ పోరాట వీరుడు సైమన్ రాములు స్థూపానికి నివాళులర్పించి అమరులను స్మరించారు ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సమావేశంలో భక్తులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రస్తుత నాగర్కర్నూలు జిల్లాకి విడదీయలేని సంబంధాలు ఉన్నాయని ఏ జిల్లాలోని అచ్చంపేట కొల్లాపూర్ నాగర్కర్నూలు కల్వకుర్తి ఏ పల్లెలోకి వెళ్లిన ఆనాటి వీర తెలంగాణ సాయుధ పోరాటాల త్యాగాల గుర్తులు నేటికీ సజీవంగా కనబడుతున్నాయని వారు తెలియజేశారు జిల్లాలో సాయిధరైతంగా పోరాటాన్ని సురవరం వెంకటరామిరెడ్డి లక్ష్మణ చారి కక్కినేని గోపాల్ రావు పెదలింగారెడ్డి చిన్న లింగారెడ్డి తప్పేట బుగ్గన్న కమ్యూనిస్టు రంగమ్మ సిఆర్ శర్మ ఇలా పెరమళ్ళ మాసయ్య ఇలా అనేకమంది ఆనాటి ఉద్యమకారుల జ్ఞాపకాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిని ఇస్తున్నాయని వారు పేరు ఉన్నారు ఇంత చరిత్ర కలిగిన సాయుధ పోరాట వారోత్సవాలను సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా 1947 సెప్టెంబర్ 11వ తేదీన కామ్రేడ్ రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మద్దుమ్ మోయోగిన్ల పిలుపుని అందుకొని విరోచితంగా సాగిన ఈ ఉద్యమం 1948 సెప్టెంబర్ 17వ తేదీన స్వతంత్ర భారతదేశంలో తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేసేంతవరకు మట్టి మనుషులు మహావీరులుగా మార్చినటువంటి చరిత్ర ఈ తెలంగాణ సాయుధ పోరాటం ది ఎర్రజెండా సిపిఐది అన్నారు అంతటి త్యాగాన్ని గుర్తుచేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి సెప్టెంబర్ 11 నుండి 17 వరకు సిపిఐ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల పేరుతో అలనాటి ఉద్యమ చరిత్రను నేటి తరానికి చేరవేర్చ రకంగా సిపిఐ కార్యక్రమాలు చేస్తోంది అందులో భాగంగానే నాగర్కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నేడు మననూరులో వారోత్సవాల ప్రారంభ సభ నిర్వహించడం జరిగింది 10 లక్షల ఎకరాల భూమి భూమిలేని నిరుపేదలకు పంచిన ఉద్యమం మూడు వేలకు పైగా గ్రామాలను దేశ్ముఖలు దొరలు భూస్వాముల నుండి విముక్తి చేసిన ఉద్యమం ఈ పోరాట క్రమంలో నునుగు మీసాల ఎర్రజెండా బిడ్డలు 4,500 మంది అమరవీరులను ప్రాణార్పణ చేసినటువంటి ఇంతటి త్యాగాన్ని సకల తెలంగాణ ప్రజలందరినీ కూడా భారతీయులుగా తీర్చిదిద్దిన ఈ చారిత్రాతిక ఉద్యమాన్ని ప్రభుత్వాలు ఏవైనా అధికారికంగా నిర్వహించకపోవడం అత్యంత బాధాకరం ఏ పార్టీ అధికారంలో ఉంటే వాళ్ళు ఈ కార్యక్రమాన్ని ఎగ్గొట్టే కార్యక్రమం పెట్టుకున్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఇతర పార్టీలన్నీ ఇది అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తారు అధికారులకు వచ్చినాక లేటు ఫిరాయించి ఈ కార్యక్రమాన్ని దాటవేస్తున్నారు ఇప్పటికైనా సాయుధ పోరాట వీరుల త్యాగాలను గుర్తించి సెప్టెంబర్ 17న విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేడు ఒక విచిత్ర కరమైన పరిస్థితి తెలంగాణలో కనబడుతుంది వినబడుతుంది తెలంగాణ ఉద్యమానికి ఎండకే మాసం కూడా సంబంధంలేని బిజెపి వాటి సంఘాలు నేడు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాన్ని కమ్యూనిస్టులనుంచి దొంగలించి ఐజాక్ చేసే ఒక కుట్రను నేడు చేస్తున్నటువంటి పరిస్థితి అందుకే జిల్లాలో రాష్ట్రంలో ఉన్నటువంటి ఇతర మేధావులు ఈ ఉద్యమ చరిత్రను నేటి తరపు సమాజానికి వివరించాల్సినటువంటి బాధ్యత పార్టీలకు సిద్ధాంతాలకు అతీతంగా అందరిపై ఉందని వారు గుర్తు చేశారు ఈ చారిత్రాత్మక ఉద్యమాన్ని ముస్లిం రాజైన నిజాంపై హిందువులు చేసిన ఉద్యమంగా చిత్రీకరించి వారి మత రాజకీయాలను కొనసాగించాలని బీజేపీ చేస్తున్న కుట్రలను ఈ తెలంగాణలో ఉన్నటువంటి ఉద్యమ మూలాలు కలిగిన ప్రతి పౌరుడు తీవ్రంగా ఖండించి వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది ఇది ఏ కులానికో మతానికో వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం కాదు ఇది స్వేచ్ఛ స్వాతంత్రం కోసం బానిస బతుకుల విముక్తి కోసం ఎట్టి చాకిరిని రూపుమాపు చేయడం కోసం జరిగిన మనుషులంతా ఏకమై చేసిన మహోద్యమం అని వారు గుర్తు చేశారు ఈ పోరాట స్ఫూర్తితోనే జిల్లాలో ఉన్నటువంటి అనేక ప్రజా సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలకు ముందుకు రావాలని పోరాటాల ద్వారానే హక్కుల సాధన జరుగుతుందని పైరవీల ధార కాదు అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, పీ, విజయ అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జి కామ్రేడ్ పెరమల గోపాల్, జిల్లా నాయకులు కృష్ణాజి శంకర్ గౌడ్, రవీందర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జా శ్రీనివాస్ తుమ్మల శివుడు, టీ కిరణ్ కుమార్ డా సిహెచ్ శ్రీనివాసులు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశముని అంజి అశోక్ గౌడు కే చంద్రయ్య యాదవ్ నరసింహ అఖిల్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నరసింహ చందు పర్వతాలు కేశవులు మధు సలేశ్వరం జి వెంకటస్వామి ఎస్కే షరీఫ్ శ్యామ్ విష్ణు అనేకమంది పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పరిపాలనలో వైఫల్యం కాంగ్రెస్ పరిపాలనకు పక్షవాతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

### హైదరాబాద్ **లోకల్ గైడ్** :ఓటు చోరి ఆరోపణలు అబద్ధం దేశాన్ని లూటీ చేసింది కాంగ్రెస్‌నే

### ఇన్నేళ్లుగా దేశాన్ని లూటీ చేసిన కాంగ్రెస్ ను జనం నమ్మరు

### ఇతర పార్టీ లాగ జంబో పదవుల లిస్టు బిజెపిలో ఉండదు

### నేను కార్యకర్తగా వచ్చాను కాబట్టి ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా



హైదరాబాద్:**లోకల్ గైడ్** : రాష్ట్ర పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఓటు చోరి ఆరోపణలు పక్కా అబద్ధమని పేర్కొంటూ, దేశాన్ని లూటీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులతో ప్రసంగించారు.దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అవమాన పరచిన చరిత్ర కాంగ్రెస్‌దేనని గుర్తుచేశారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం పెన్షన్లు ఆగిపోయాయిరాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైందని రామచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, విద్యుత్ సరఫరా, విద్యా రంగం వంటి కీలక రంగాలన్నీ దెబ్బతిన్నాయని విమర్శించారు. 18 నెలలుగా రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు అందక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.కాళేశ్వరం దర్యాప్తులో ఎన్‌డీఏస్ భాగస్వామ్యం అవసరంహైదరాబాద్‌లోని ఆదిత్య పార్క్ హోటల్‌లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ నిర్వహించిన మీట్ ది ప్రెస్లో మాట్లాడిన ఆయన, కాళేశ్వరం కేసు సీబీఐ దర్యాప్తులో ఎన్‌డీఏస్‌ను భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. పరిపాలన పక్షవాతం వచ్చినట్లు ఉందని వ్యాఖ్యానించారు.ఉద్యోగాలు లేక యువత నిరాశలోజాబ్ క్యాలెండర్ అమలు కాకపోవడంతో యువత నిరాశలో మగ్గుతోందని రామచందర్ రావు అన్నారు. నిరుద్యోగం పెరిగిపోతుండటంతో యువతకు భవిష్యత్తు చీకటిలో మగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు యూరియా ఇబ్బందులురైతుల సమస్యలపై మాట్లాడుతూ, రాష్ట్రంలో యూరియా కొరత కృత్రిమమని ఆరోపించారు. కేంద్రం నుంచి సమృద్ధిగా వచ్చిన యూరియాను సక్రమంగా పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కొంతమంది నేతలు యూరియాను బ్లాక్‌మార్కెట్‌కు తరలించడం వల్లే రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ఆరోపించారు.పార్టీ పదవుల్లో న్యాయం కార్యకర్తలకు హామీబీజేపీ పదవుల విషయంలో అందరికీ న్యాయం జరుగుతోందని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్ష పదవికాలం పూర్తయిన తర్వాత తాను కార్యకర్తగానే



పనిచేస్తానని చెప్పారు. ఉమ్మడి జిల్లాలను దృష్టిలో పెట్టుకొని పదవులు కేటాయించామని తెలిపారు.లోకల్ బాడీ ఎన్నికల్లో 42% బీసీలకు టికెట్లురాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ 42 శాతం బీసీలకు టికెట్లు కేటాయిస్తుందని రామచందర్ రావు ప్రకటించారు. ఇది బీజేపీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నదనే నిదర్శనమని చెప్పారు.హైడ్రా కూల్చివేతల వివరాలు బయట పెట్టాలిహైడ్రా కూల్చివేతలపై పూర్తి వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అందులో ఎవరైనా పెద్ద నాయకుల ఇళ్లు ఉన్నాయా అనే ప్రశ్నను లేవనెత్తారు. లోన్లు తీసుకొని ఇళ్లు కట్టుకున్న మధ్యతరగతి కుటుంబాలను రోడ్డున పడేశారని తీవ్రంగా విమర్శించారు.నిజమైన అభివృద్ధి బీజేపీ పాలనలోనే సాధ్యంరాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పరిపాలనలో నష్టపోతున్నారని రామచందర్ రావు తెలిపారు. నిజమైన అభివృద్ధి బీజేపీ పాలనలోనే సాధ్యమవుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్డబ్ల్యూజే ఉపాధ్యక్షులు డాక్టర్ పెద్దాపురం నరసింహ కార్యదర్శి డాక్టర్ భరత్ కుమార్ శర్మ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఉపాధ్యక్షులు దాసన్న గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రామకృష్ణ సెక్రెటరీలు సిహెచ్ శ్రీనివాస్ ,మారేపల్లి కృష్ణ ,బాపురావు, దశరథ్ జిల్లా అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్ దేవరంపల్లి అశోక్ షానూర్ బాబ దేవులపల్లి ఎల్లయ్య రామయ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దిలీప్ యాదవ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి నాయకులు గుడాల చంద్రశేఖర్ .శ్రీకాంత్ , ఎల్లం రాజు, సాగర్, బైరి ప్రభాకర్ సంగారెడ్డి నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా కొత్తుబ్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టులు డిజిటల్ మీడియా అధ్యక్షురాలు నిర్మల ప్రధాన కార్యదర్శి గంగాధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరం



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గోగుబాక గ్రామంలో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇద్దరికి జ్వరం ఉండటంతో వారికి ఆర్ డీ టీ మలేరియా పరీక్షలు నిర్వహించి, వారికి మలేరియా లేదని, మాములు జ్వరంగా నిర్ధారించి మందులు అందించారు. ఈ ఆరోగ్య శిబిరంలో సాధారణ వ్యాధులకు మందులు ఇచ్చారు. అనంతరం ఎన్ సీ డీ పరీక్షలు చేసి వారికి మందులు ఇచ్చినట్లు తెలిపారు. జ్వరాలు వచ్చిన వెంటనే ఆశ్రద్ధ చెయ్యకుండా పీ హెచ్ సీ కి రావాలని, పీ హెచ్ సీ లో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వచ్చిన వారికి తెలియచేసారు. గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే చేసి, డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్లు నిల్వలేకుండా చూసుకోవాలని,ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని త్రాగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య నయన, బాబురావు హెచ్ ఈవో పార్వతి, ఎమ్ హెల్ హెచ్ పీ, సమ్మక్క శ్రీలక్ష్మి, ఏఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ వేణు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి : జిల్లా ఎస్పీ



నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్** :నాగర్ కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు ఏఎస్ఐ లకు ఎస్ఐలుగా పదోన్నతి వచ్చిందని జిల్లా ఎస్పీ తెలుపుతూ వారికి స్టార్లను పెట్టి ప్రశంసించడం జరిగింది. ఎస్.బిలో పనిచేస్తున్నటువంటి సిహెచ్ సుధీర్ కుమార్ కి ఎస్ఐ ప్రమోషన్ తో పాటు గద్వాల్ కి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది , చారకొండ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నటువంటి సి అంజయ్య కి ప్రమోషన్ తో పాటు మహబూబ్నగర్ కి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది అలాగే పోలీస్ కంట్రోల్ రూమ్ లో పనిచేస్తున్నటువంటి కే శ్రీనివాసులు ఎస్సై ప్రమోషన్ తో పాటు నారాయణపేటకి ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని వీరు మన జిల్లాలో జిల్లా పోలీస్ కి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేశారని జిల్లా ఎస్పీ ప్రశంసించారు ఈ కార్యక్రమంలో డిసిఆర్ బి డి ఎస్ పి సత్యనారాయణ ఎస్బిసిఐ కనకయ్య తో పాటు వారి యొక్క పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్ లో చేరిన హన్వాడ మండల నాయకులు



హైదరాబాద్ (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీ హిల్స్ తెలంగాణలో పార్టీల మార్పిడి జోరుగా కొనసాగుతోంది. మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అధికార పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరారు. మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అధికార బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ డి.పెంటయ్య, మాజీ ఉప సర్పంచ్ కే.గంగాపురి, కే. వెంకటయ్య, రంగారెడ్డిపల్లి లక్ష్మయ్య, కురుమగడ్డ వెంకటయ్య, ఎం.గోవర్ధన్ గౌడ్, అక్కపల్లి చెన్నయ్యతో పాటు అనేక మంది నేతలు బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన నాయకులను ఆత్మీయంగా ఆహ్వానించిన బిఆర్ఎస్ సీనియర్ నేతలు మాట్లాడుతూ..పార్టీ బలోపేతం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. హన్వాడ మండలంలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొండా లక్ష్మయ్య, నాగయ్య, జంబులయ్య, యాదయ్య, మాధవ్ గౌడ్, దాసరి రాములు, తదితరులు పాల్గొన్నారు

# నలుగురు పశువు దొంగలను రిమాండ్




జిల్లా ఎస్పీ డి జానకి మహబూబ్ నగర్ జిల్లాలోకల్ గైడ్ సెప్టెంబర్ 11:నవాబ్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పశువుల దొంగతనాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు కేసు వివరాలు ప్రకారం 02 .09 2025ఉదయం 9.20 గంటలకు మరికల్ గ్రామ శివారులో పశువులు దొంగతనం జరిగినట్టు బాధితులు అంబటి రాములు, మరికల్ గ్రామం, చౌడపూర్ మండలం తన పొలంలో పశువులను దొంగతనం జరిగిందని కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన నవాబు పెట్ పోలీసులు తేది 11.09.2025 ఉదయం 7.00 గంటల సమయంలో పోలీసులు కన్మన్ కల్వ గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను బొలెరో వాహనంలో అదుపులోకి తీసుకున్నారు. ఆ నలుగురిని ఈజీ మనకి అలవాటు పడి దొంగతనాలు కొనసాగిస్తున్నారని విచారణ పశువుల దొంగతనాలను చేసినట్లు ఒప్పుకున్నారు.స్వాధీనం చేసిన ఆస్తి పశువులు: 9దూడలు: 6నిందితులు: ఏ 1: కుమ్మరి అశోక్ కుమార్, జూలపల్లి, మహబూబ్‌నగర్ జిల్లాఏ 2: సర్దన్ అఖిల్, బొమ్మకల్, కరీంనగర్ జిల్లా ఎ3.తాటిపల్లి సాయి కుమార్ ముకుందపురం, నల్గొండ జిల్లా ఎ4: బుర్క సాయి, జనగాం, వరంగల్ జిల్లా పశువుల మొత్తం విలువ: రూ.14,50,000 ఆస్తి నష్టం జరిగిందని అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు జిల్లా ఎస్పీ మీడియా ద్వారా పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎస్పీ డి.జానకి, నవాబుపేట్ పోలీస్ బృందాన్ని అభినందించి క్యాష్ రివార్డ్ అందజేస్తూ ఏషియన్ పోలీస్ సిబ్బందిని అభినందించారు మండల ప్రజలకు సీసీ కెమెరాలు వలన ఎన్నో లాభాలు ఉన్నాయి. సీసీ కెమెరాలు ఉండడం వల్లనే ఇలాంటి దొంగతనాలను గుర్తించడం సులభమవుతుంది. ప్రతి ఒక్కరూ తమ ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై విక్రం, ఏఎస్ఐ జనార్ధన్, జి వెంకట రాములు, సురేష్ బాబు, భాస్కర్, శెట్టి నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలి - ఆరోగ్యకరమైన జీవితం

## స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం పై అవగాహన కార్యక్రమం



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 6వ అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి నీలి ఆకాశం పై జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వాహనాల వలన, ఇంటి నుండి వెలువడే చెత్తను మరియు పంట వ్యర్థాలను కాల్చడం తదితర చర్యల ద్వారా కార్బన్ మోనాక్సైడ్ ఇలాంటి ఉద్గారాలు వెలవడం ద్వారా వాయు కాలుష్యం ఏర్పడుతుంది. కలుషిత మైన గాలి దీర్ఘ కాలికంగా పీల్చుకోవడం ద్వారా ఊపిరితిత్తులపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని, ఆస్తమా, బ్రాంకైటిస్, సి ఓ పి డి, ఎంపిసీమా దగ్గర శ్వాసకోశ వ్యాధులకు గురవుతారు. అసంక్రమిక వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు, పక్షవాతం, క్యాన్సర్ తదితర వ్యాధులు కలుగుతాయి. మానసిక ఆరోగ్యం పై ముఖ్యంగా కుంగుబాటు కు గురవుతారు. కంటి , చర్మ సంబంధ మైన అలర్జీలకు గురవుతారు. మానవుని ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, కావున వాయు కాలుష్యాన్ని నివారించాలని, క్షేత్రస్థాయిలో విస్తృతమైన అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వాయు కాలుష్యం నివారించడానికి ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు పెంచడం, వ్యక్తిగత వాహనాలను తగ్గించి ప్రజా రవాణాను వినియోగించుకోవడం, విద్యుత్ వాహనాలను వినియోగించడం, సోలార్ ఎనర్జీని వినియోగించాలి అని డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ వెంకట దాస్, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, వైద్యాధికారి డాక్టర్ వాణి, డాక్టర్ నీరజ్, డిప్యూటీ జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డి పి ఓ రేనయ్య,ఎన్ సి డి కోఆర్డినేటర్లు విజయ్, మల్లేష్, ఎం ఎల్ హెచ్ పి లు, ఎ పి ఓ లు, పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లాలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు



కామారెడ్డి,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో మరోమారు 5 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ సూచిస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు . కావున జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో గురువారం నుండి 5 రోజుల వరకు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సమాచారం అందించిందని తెలిపారు . వాతావరణం శాఖ సూచనల మేరకు ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు . జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468-220069కు సమాచారం అందించి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు .

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ధర్నా



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ను మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారు రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారు అని ఏబీవీపీ నగర కార్యదర్శి పేట సాయి కుమార్ అన్నాడు ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల హక్కు మీరు ఇచ్చే బిక్ష కాదు అని రాష్ట్ర ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులు గోసలు పడుతుంటే ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తున్నాడు అని కేవలం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను కేవలం మాటలతో మభ్యపెడుతూ రోజులు గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏబీవీపీ ఒకటే చరిస్తుంది అని విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్స్ మరియు విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్ పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నాడు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పి పంపించారు ఈ కార్యక్రమంలో సాయికిరణ్‌మణికంఠ వరుణ్ పాల్గొన్నారు.

# గవర్నర్ ఆమోదంపై హర్షం బీసీ యునైటెడ్ ఫ్రంట్ విజయమే

### బీసీ సంఘాల నాయకులు సముద్రాల తిరుపతి



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)స్థానిక సంస్థల ఎన్నికల్లో యాభై శాతమే రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేస్తూ తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బిల్లులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపడం పై హర్షం వ్యక్తపరుస్తూ బీసీ యునైటెడ్ ఫ్రంట్ బి సి యు ఎఫ్ విజయమేనని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల బీసీ సంగం నాయకుడు సముద్రాల తిరుపతి వ్యక్తం పరిచారు ఈ సందర్భంగా బీసీల అభ్యున్నతి ఆత్మగౌరవమే నినాదంగా తనదైన ఉద్యమ పంథాతో బీసీయూఎఫ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు పాల్కురి రామకృష్ణయ్య బీసీ సంఘాలను సమీకరించి చేస్తున్న పోరాటం అభినందనీయం అని ఈ సందర్భంగా బీసీ సంఘాల తరుపున గవర్నర్ మరియు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మేర కుల సంఘ అధ్యక్షుడు కొక్కు రమేష్ ముదిరాజ్ సంఘ నాయకుడు జోడు మల్లయ్య బీసీ ఫ్రంట్ నాయకుడు వెన్నంపల్లి మహేష్, బిల్లా అశోక్ పాల్గొన్నారు.

# కూకట్ పల్లి లో హత్యకు గురైన రేణు అగర్వాల్

### -కుటుంబాన్ని పరామర్శించిన..బండి రమేష్



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కూకట్ పల్లి స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో బుధవారం దారుణ హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పరామర్శించారు.మృతురాలి భర్త రాకేష్ అగర్వాల్‌తో మాట్లాడి సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన బండి రమేష్, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. హత్యను తీవ్రంగా ఖండిస్తూ, నిందితులను వెంటనే పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు



అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ..హైదరాబాద్‌లో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం. చట్ట పరిపాలనను కాపాడటంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నిరపరాధుల ప్రాణాలకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, సుదర్శన్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# : ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



కామారెడ్డి,లోకల్ గైడ్ :జిల్లాకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. గురువారం బాన్సువాడ మండలంలోని కోనాపూర్, సంగోజీపేట గ్రామంలో పీడీ హౌసింగ్ అధికారి పర్యటించి వివిధ నిర్మాణ దశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించారు . లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించి, వారి యొక్క సందేహములను నివృత్తి పరిచారు .ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించారు . ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా



చేయబడుటకు వివరములను తెలియజేశారు . ఇట్టి గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేశారు . లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని , ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో ఏ .గోపాల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్) , వినీత్ ఏ ఈ (హౌసింగ్)బాన్సువాడ , సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకంలో అర్హులెవరు? పెత్తనం ఎవరిది?



( లోకల్ గైడ్ షాద్ నగర్)రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన పథకాలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల కలలకి రూపం ఇవ్వాల్సింది. కానీ కొన్ని ప్రాంతాల్లో ఈ పథకం ఆశించిన విధంగా అమలవడం లేదని ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అర్హులైన పేదవాడికోసం అందించాల్సిన ఇళ్లు స్థానిక శాసకుల, సీనియర్ లీడర్ల ఆధిపత్యానికి బలైపోతున్నాయని వాస్తవాలు బయటపడుతున్నాయి.ఈ పథకం ద్వారా వాస్తవమైన గృహరహితులకు ఇంటి కల నెరవేర్చాలన్న ఉద్దేశం ఉన్నా, ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకుండా పలుచోట్ల పైరవీలు, పరిచయాలు, రాజకీయ సమీకరణాలు ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో అర్హత ఉన్న వారు కోలుకోలేని అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారు.అర్హత ఉన్నా పత్రాలు సమర్పించినా%ా% మా పేర్లు లిస్ట్‌లో రావడం లేదు. కానీ అర్హత లేని వాళ్ల పేర్లు ఎలా వచ్చాయి? అంటూ పలువురు నిరాశ చెందిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పలు రాజకీయ విశ్లేషకులు స్పందిస్తూ ...ఇందిరమ్మ పథకం నైతిక బాధ్యతతో అమలవ్వాలి. స్థానిక నేతల హస్తక్షేపం తప్పనిసరిగా నియంత్రించాలి.అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సమగ్ర పరిశీలన జరిపి పునర్విమర్శించాలని సూచిస్తున్నారు.ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన ప్రభుత్వానికి కలెక్టర్లు, తహసీల్దార్లు, గ్రామ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా అర్హత ఉన్న గృహరహిత పేదవారిని గుర్తించి, వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇది పేదల పథకం. ఇది రాజకీయంగా కాకుండా మానవతా దృష్టితో అమలవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పైరవీలకు తావు లేకుండా, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా ఒక నిఖార్సైన అర్హత ఆధారిత విధానంతో ఇళ్లను కేటాయిస్తేనే ఇందిరమ్మ పథకం ఆత్మ సార్థకమవుతుందని ప్రజలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు . కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్హులకు పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో రానున్న స్థానిక ఎలక్షన్లో ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి నమ్మే ప్రసక్తిలో లేరని ఆకాష్ నాయక్ తెలియజేశారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అంశాల పై

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

### డివిజన్ స్థాయి సెమినార్ ను విజయ వంతం చేయండి



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్ నగర్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అనేది ఓ మహోత్తర చారిత్రక ఘట్టం. పై ఈనెల 14వ తేదీన షాద్నగర్ పట్టణంలోని పెన్షనర్ భవనంలో ఉదయం 10 గంటలకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన డివిజన్ స్థాయి సెమినార్ను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు ఫరూక్నగర్ ఎంపీడీవో కార్యాల ఆవరణలో గురువారం నాడు సమావేశమై మాట్లాడి ప్రకటించారు . ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ పోరాట చరిత్రలో ఈ తెలంగాణ సాయిద రైతాంగ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందని చెప్పాలి. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఈ ప్రాంతంలోని భూస్వాములు, జమీందారులు, దేశ్ముఖులు ,రజాకర్లు మరియు నిరంకుశ నిజాం రాజుకు వ్యతిరేకంగా తాడిత, పీడిత ప్రజలు చేసిన పోరాటం. దొడ్డి కొమురయ్య అమరత్వంతో ప్రారంభమై దాదాపుగా ఆరు సంవత్సరాలపాటు (1946నుండి 1951వరకు) జరిగింది. వేలాదిమంది అమరత్వం పొందారు. ప్రస్తుతం ఈ పోరాటాన్ని కొన్ని రాజకీయ శక్తులు రెండు మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారు. అదేవిధంగా ఆ పోరాటంతో ఎలాంటి సంబంధం లేకున్నా, ఉన్నట్లుగా మీడియా ద్వారా వక్రీకరిస్తున్నారు ఈ సందర్భంలో, సాయిధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ అంశం పైన ఒక సెమినార్ ను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్. సిఐటియు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం,. ఆవాజ్ వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి షాద్నగర్ పట్టణంలోని ప్రజలు, పౌర సమాజం, మేధావులు, ఉపాధ్యాయులు,లౌకిక ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని వాస్తవ చరిత్రను తెలుసుకోవాలని అదేవిధంగా మీ మీ సందేహాలను నివృత్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ సెమినార్ కువక్త:సారం పల్లి మల్లా రెడ్డి రైతు సంఘం జాతీయ మాజీ ఉపాధ్యక్షుడు హాజరవుతారు. కాబట్టి అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు ఈ కార్యక్రమంలో నిర్వహణ: టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింహులు గౌడ్, ఫరూక్నగర్ మండల కార్యదర్శి బిజిలి సత్యం. సిఐటియు (జిల్లా అధ్యక్షులు రాజు వ్యవసాయ కార్మిక సంఘం. జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ గిరిజన సంఘం. నాయకులు ఈశ్వర్ నాయక్ ఆవాజ్. మహమ్మద్ బాబు. రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు వెంకటరమణ, ఎం నర్సింలు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు రవీందర్ రెడ్డి భవన నిర్మాణ సంఘం రాములు మరియు ఉపాధి హామీ కార్మిక సంఘం నాయకులు సమావేశమై పత్రిక ప్రకటన విడుదల చేశరూ.సెమినార్ తేదీ 14.09.2025 ఆదివారం సమయం:ఉదయం 10గం.కు స్థలం పెన్షనర్స్ భవనం, ఎమ్మార్వో ఆఫీస్ షాద్ నగర్ పట్టణం

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



గట్టు, లోకల్ గైడ్:బ్యాంకుల్లో జరుపుతున్న లావా దేవీలలో సైబర్ నేరగాళ్ళు కలిగించే నష్టాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్ బీ ఐ అధికారులు సూచించారు. మండపరిధి లోని ముచ్చోని పల్లి గ్రామంలో గురువారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎం పీ పీ విజయకుమార్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ బీ ఐ ప్రతినిధులు అనూష, ప్రతాప్ గౌడ్ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. బ్యాంకుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు ఖాతాదారులు తమ, తమ ఖాతాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. అనుమానం ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి సరి చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధి వీరేశగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు.

- తెల్లవారుజామున నుంచి అధికారుల కోసం ఎదురుచూపు.
- యూరియా టోకెన్ల కోసం భారీ వర్షంలో రైతుల ఇబ్బందులు.
- సరిపడ యూరియా అందించాలని రైతుల డిమాండ్.



లోకల్ గైడ్/ తాండూర్: యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు.వాన కాలం పంటలకు యూరియా వేయాలని, పనులు మానుకొని, భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్యూ లైన్ లో నిలబడ్డారు. గురువారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు. గంటల తరబడి నిరీక్షించిన, ఒక్కొక్కరికి ఒక బస్తా యూరియా ఇచ్చి పంపిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిన సరిపడ యూరియా ఇస్తలేరని అధికారులపై పలువురు రైతులు మండిపడ్డారు. ఒక్క బస్తా యూరియా ఇవ్వడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్న.... సరిపడ యూరియా ఇవ్వకపోవడంతో పంటలు ఏ విధంగా సాగు చేసుకోవాలో చెప్పాలని పలువురు రైతులు అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు

# ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను ఆహ్వానించిన షాద్ నగర్ జేపీసీ నేతలు

అమరవీరుల స్థూప నిర్మాణ శంకుస్థాపన కొరకు ఆహ్వానం




( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి తొలి దశ మరియు మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరులను ఎల్లప్పుడూ స్మరించుకునే విధంగా వారి జ్ఞాపకార్థం అమరవీరుల స్థూప నిర్మాణ శంకుస్థాపనకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను జేపీసీ నేతలు ఆహ్వానించడం జరిగిందని,ఇందుకు వారు సానుకూలంగా స్పందించారని అన్నారు, అలాగే



అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం దగ్గర నివాళులర్పించి,అట్టి స్తూపం యొక్క నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో నిర్మించబోయే అమరవీరుల స్థూపం చరిత్రలో నిలిచే విధంగా,ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా, తెలంగాణ సాధించడంలో అమరులైన వారినీ స్మరించుకునే విధంగా ఈ స్థూపం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా జేపీసీ చైర్మన్ ఏం జనార్ధన్ మాట్లాడుతూ ఈ వారంలోనే ఒక తేదీని ప్రకటిస్తామని, ఆరోజు అమరవీరుల స్థూప నిర్మాణానికి భూమి పూజ చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ లు ముఖ్య అతిథులుగా వస్తారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వినయ్,జేపీసీ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్, జేపీసీ కన్వీనర్, గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,గొర్ల రాము,అర్జునప్ప తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలంలో భారీ వర్షం.

- జైరాంతండా వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు.
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు, విద్యార్థులు.
- నూతన బ్రిడ్జి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి.



లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో,హన్మాపూర్ గేట్ నుంచి జినుగుర్తి వెళ్లే దారిలో,జైరాం తాండ (ఐ) గ్రామ సమీపం వద్ద వాగు ఉద్రిక్తంగా ప్రవహించింది. దీంతో,సంకిరెడ్డి పల్లి,ధరునివాగు తాండా, వంటిమామిడి తాండ, జైరాం తండాలకు వెళ్లే వాహనదారులు, విద్యార్థులు, రాకపోకలు కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వాహనదారులే కాకుండా, పాదచారులు, పశువులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు,తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తక్షణమే స్పందించి,కొత్త బ్రిడ్జి మంజూరు చేసి, తమ సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు

# యూరియా కొరత.. రైతన్న వెత.

- రైతులకు సరిపడ యూరియా ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలం.
- రైతులను ఆదుకోని ప్రభుత్వం గద్దె దిగాలి.
- రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు ఎన్. శుభప్రద్ పటేల్.



లోకల్ గైడ్/ తాండూర్: వానకాలం పంటల ఎరువుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరి నాట్లు వేసే సమయం రావడంతో,ఇది వరకే వరి నాట్లు వేసిన రైతులు యూరియా కోసం తమ పనులను మానుకొని రైతు సేవ సహకార సంఘాల వద్ద గంటల తరబడి బారులు తీరుతున్నారు. గురువారం, మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్ మీడియాతో మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క బస్తా యూరియా కోసం రైతులకు కష్టాలు తప్పడం లేదని ఆరోపించారు. పెద్దేముల్ సొసైటీ ముందు రైతులు వర్షంలో యూరియా కోసం క్యూ లైన్ లో నిల్చున్న ఫోటోలను,వీడియోలను సోషల్ మీడియాలో చూసి చలించిపోయానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పంటలు పండించుకోవడానికి ఉపయోగించే యూరియా కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో రైతులు క్యూలైన్ లో నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపిస్తే, ప్రస్తుతం ప్రభుత్వం రైతులను యూరియా కోసం క్యూలైన్ లో ఒక్క యూరియా బస్తా కోసం వర్షంలో నిలబెట్టడం సిగ్గుచేటని అన్నారు.పెద్దేముల్ సొసైటీకి 225 బస్తాల యూరియా వస్తే, ఆ యూరియాను తమ పంటల కోసం తీసుకెళ్లడానికి వందల మంది రైతులు సొసైటీ ముందు పడిగాపులు కాయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి పరాకాష్టా అని అన్నారు.గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజు కూడా రైతులకు యూరియా కష్టాలు లేవని,కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయడానికి కూడా చేతకావడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న యూరియా కష్టాలను చూసి రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ సరిపడ యూరియా అందేలా చర్యలు తీసుకో,ని దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో లక్ష్యం చేరుకోవాలి

ఇంటర్మీడియట్ ప్రమాణాలపై శ్రద్ధ వహించాలి,

విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్న ప్రభుత్వం,

పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించాలి

ఇంటర్ ఫలితాల మెరుగకు లెక్చరర్లు కృషి చేయాలి,

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం,

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ, సాంఘిక సంక్షేమ, మైనార్టీ గురుకులాలు, ట్రైబల్ వెల్ఫేర్, ఇంటర్ కేజీబీవీలు, ఇతర సంక్షేమ శాఖల ఇంటర్మీడియట్ తరగతుల కళాశాలలు , ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్ లు లెక్చరర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు, కళాశాలల్లో మైనర్ రిపేర్లు, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, పోటీ పరీక్షలకు శిక్షణ, చర్యలు మరియు ఇతర మౌలిక సదుపాయాల అంశాలపై ఆయన సమగ్రంగా చర్చించారు.కలెక్టర్ మాట్లాడుతూ,%""% జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 83 ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలో మొదటి సంవత్సరంలో 100% ఎన్‌రోల్ కు కృషి చేయాలని ఆదేశించారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్, విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో అందించే విద్య నాణ్యత పెరగాలని అన్నారు. లెక్చరర్స్ సకాలంలో కళాశాలకు హాజరు కావాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరగాలని అన్నారు. అడ్మిషన్లలో నిర్దేశిత లక్ష్యాన్ని తప్పకుండా చేరుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. అలాగే, అవసరమైన మౌలిక వసతులు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందేలా చర్యలు తీసుకోవడమే కాకుండా, పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా నాణ్యతను మెరుగుపర్చడమే కాకుండా, విద్యార్థుల అడ్మిషన్లు, ఫలితాలు, మౌలిక సదుపాయాలు, పోటీ పరీక్షల శిక్షణ తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌పై నేను వ్యక్తిగతంగా దృష్టి పెట్టి, ప్రతి నెలా ఒక సమీక్షా సమావేశం నిర్వహిస్తాను. ఈ సమీక్షలో కళాశాలల వారీగా అడ్మిషన్ల స్థితి, ఇంటర్ ఫలితాల శాతం, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరు, అవసరమైన మరమ్మతులు వంటి అంశాలను పరిశీలిస్తాను. ప్రతి సమావేశంలో లక్ష్యాలను నిర్ణయించి, వాటిని చేరుకునేలా ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు కృషి చేయాలి అని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం కావాలంటే పాఠశాలలు, కళాశాలలు ఒకే లక్ష్యంతో కృషి చేయాలి. దీని కోసం ప్రతినెలా జరుగుతున్న సమీక్షలు బలోపేతం కావడానికి ఉపకరిస్తాయి అని కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు.ఇంటర్మీడియట్ విద్యలో విద్యార్థుల ఫలితాలను మెరుగుపరచడం ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ యొక్క ప్రధాన బాధ్యతగా భావించాలి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంటర్మీడియట్ ఫలితాలు తప్పకుండా సాధించాలి. ప్రతి కళాశాలలో బోధన నాణ్యతను పెంచడం, రెగ్యులర్ టెస్ట్‌లు నిర్వహించడం, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపించడం ద్వారా రిజల్ట్స్ మెరుగుపడతాయి. మనం అనుకున్న లక్ష్యం చేరే వరకు నిరంతర కృషి అవసరం అని కలెక్టర్ అన్నారు. అలాగే, ప్రిన్సిపాళ్లు విద్యార్థుల హాజరు, పాఠశాల వాతావరణం, లెక్చరర్ల బోధనా ప్రమాణాలపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఫలితాలను మెరుగుపరచడంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయరాదని ఆయన స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతి రంగంలోనూ అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల అభ్యాసానికి అవసరమైన పాఠశాల భవనాలు, మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, వసతి గృహాలు, స్కాలర్‌షిప్‌లు, పోషకాహార భోజనం వంటి అన్ని సౌకర్యాలను అందిస్తోంది. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ చదువులో రాణించాలి" అని కలెక్టర్ సూచించారు. అలాగే, పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యా లక్ష్యాలు సాధించేలా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు



# నానో యూరియాపై అవగాహన సదస్సు

- లోకల్ గైడ్ కథనానికి స్పందన.



లోకల్ గైడ్ తెలంగాణ
www.localguidenews.com
Page 4 - 11 Sep 2025

నానో యూరియాపై రైతుల గందరగోళం.

- అవగాహన కల్పించని వ్యవసాయ అధికారులు.
- నానో యూరియా అవగాహన లేక అయోమయంలో రైతులు.
- మౌనం వాయిస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారులు.

లోకల్ గైడ్/ తాండూర్:సాంప్రదాయ యూరియా (నత్రజని) కి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడొచ్చానే అవగాహన లేక, పెద్దేముల్ మండలంలోని రైతులు గందరగోళానికి గురి అవుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు...రైతులకు నానో యూరియా గురించి తగిన సమాచారం ఇవ్వకపోవడం,వాడే విధానం, మోతాదు, ప్రయోజనాలపై సరైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడం ఇందుకు కారణమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నానో యూరియా వాడకం తెలియక చాలామంది రైతులు ప్రస్తుతం వాడుకలో ఉన్న యూరియా (నత్రజని) సంచుల కోసం వ్యవసాయ సహకార సంఘాల వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు కాలక్షేపం చేస్తూ సమయం వృధా చేసుకుంటున్నారు. అయితే,రైతులకు నానో యూరియాను అందించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వాయిస్తున్నారని, ఇప్పటివరకు ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. నానో యూరియా వాడకం, మోతాదు,సమయంపై సరైన సమాచారం లేక గందరగోళంలో ఉన్నట్లు మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు తెలిపారు. కొందరు రైతులు మోతాదుకు మించి వాడకం వలన పంట నష్టపోతున్నట్లు స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, రైతులకు అవగాహన కల్పించడం వ్యవసాయ అధికారుల ప్రథమ కర్తవ్యంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సమావేశాలు, డెమో ప్రోగ్రాంలు కనుమరుగయ్యాయి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం రైతుల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, పంట దిగుబడి పెంచడం అయితే క్షేత్రస్థాయిలో అలాంటి ప్రయోజనాలు రైతులకు అందడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో నానో యూరియా అంటే ఏమిటి అది ఏ విధంగా వాడలో అధికారులు ఇప్పటివరకు సరైన అవగాహన కల్పించ లేదు. ఫలితంగా, రైతులు తప్పుడు మోతాదులో వాడి పంటలకు నష్టం కలుగుతుందనే భయంతో ఉన్నారు.ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో, రైతు వేదికలలో సమావేశాలు నిర్వహించి, నానో యూరియా వాడకం పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.



లోకల్ గైడ్/ తాండూర్: నానో యూరియా,డిఏపి వాడకం పై వ్యవసాయ అధికారులు గురువారం రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం "నానో యూరియాపై రైతుల గందరగోళం" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి మండల వ్యవసాయ అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి రైతు వేదికలో నానో యూరియా, డిఏపి పైన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి శివ మాట్లాడుతూ...నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది.దీనిని ఆకులపై పిలకలు ఏర్పాడే దశలో లేదా పూత వచ్చే ముందు దశలో 4 ఎమ్.ఎల్/లీటర్ వాటర్ కి కలుపుకొని పంట అవసరం మేరకు వాడుకోవాలి. మరొక పద్ధతి...(స్ప్రేయింగ్ పద్ధతి దీనిని...(ఒక్క స్ప్రేయింగ్ ట్యాంక్ కి సరిపడ మోతాదు) నానో యూరియా 3-4 ముతలు,(75-100 మి.లి), మరియు నానో డిఏపి 1-2 ముతలు(25 -50 మి.లి), ఈ ద్రవాలని 15-16 లీటర్ల సామర్థ్యం ఉన్నా ట్యాంక్ స్ప్రేయర్ నందు పిచ్చికారి చేసుకోవాలి.ఎకర పోలనికి 8-10 ట్యాంక్ లు అవసరం ఔతుంది.ఒక్క ఎకరకు 150-200 లీటర్ల నీటిలో ఒక నానో యూరియా బాటిల్ (500ఎంఎల్) కలిపి పిచ్చికారి చెయ్యటం వల్ల...ఒక యూరియా గుళికల బస్తాకు సమానం అవుతుంది.నానో డీఏపీ వాడే విధానం...నానో డిఏపి నీ పిలకలు ఏర్పడే దశలో, పూత ఏర్పడే దశ ముందు 4మి.లి నీటిలో కలుపుకొని పిచికారి చెస్కోవాలి.ఒక ఎకర పొలానికి 150 -200 లీటర్ల నీరు లో ఒక 500 మి.లీ. నానో డిఏపి ద్రవాన్ని కలుపుకొని పిచ్చికారి చేయటం వలన, ఒక బస్తా గుళికలకి సమానం అవుతుంది.

**నానో యూరియా, డిఏపి ఉపయోగాలు..**

నేల ఆరోగ్య మెరుగుదల,అధిక పంట దిగుబడి,వాయు కాలుష్యం, నీటి కాలుష్యం తగ్గించబడుతుంది.నానో డిఏపి విత్తనం శుద్ధి మెరుగుదల,రసాయన ఎరువుల వాడకం తగ్గుదల,నిల్వ మరియు రవాణా సులభం,తక్కువ ఖర్చుతో వ్యవసాయం,డ్రోన్ ఉపయోగించి ఎరువు వెదచల్లోచు,డ్రిప్ వ్యవస్థలో కుడ ఉపయోగించవచ్చు. అంతేకాకుండా,ఒక్క బస్తా యూరియాలో ఉన్న సామర్థ్యం..ఒక నానో యూరియా లిక్విడ్ బాటిల్ లో కలిగి ఉంటుంది.

**మార్కెట్లో వీటి ధరలు..**

నానో యూరియా (ఇఫ్కో)500 ఎంఎల్-220/-నానో డిఏపి(ఇఫ్కో)500 ఎంఎల్-600 ఉంటుందని స్పష్టం చేశారు.ఈ నానో యూరియా, డిఏపి పెద్దేముల్ మండలంలో అన్ని రకాల ఎరువుల దుకాణాలలో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# పెద్దేముల్ మండలంలో లారీ బోల్తా.

- డ్రైవర్ కు తీవ్ర గాయాలు.
- హుటా హుటీనా ఆసుపత్రికి తరలింపు.
- ప్రమాదంలో డ్రైవర్ కు రెండు కాళ్లు డామేజ్.
- జైరాంతండా గేటు వద్ద ఘటన.



లోకల్ గైడ్/తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో లారీ బోల్తా పడిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల పరిధిలోని ఆడిక్ చర్ల గ్రామానికి చెందిన సిరాజ్(35) అనే వ్యక్తి లారీ డ్రైవ్ చేస్తుండగా, ప్రమాదవశత్తూ జైరాంతాండ గేటు దగ్గర,లారీ బోల్తా పడింది.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ సిరాజుకు తీవ్ర గాయాలు కావడంతో... క్షతగాత్రున్ని హుటా హుటీన చికిత్స నిమిత్తం, హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ సిరాజు ఒక కాలు పూర్తిగా విరిగి, మరొక కాలుకు ఇనుప రాడు వేసినట్లు స్థానికులు వెల్లడించారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అందరికీ పంచి మనం తినడంలోనే ఆనందం ఉంది.

డాక్టర్ సాప పండరిబైంసా సబ్ కలెక్టర్ కు గడపగడపకు, పాలజ్ కర్ర వినాయకుని లడ్డు ప్రసాదం పంపిణీ.

నిర్మల్ : లోకల్ గైడ్ :ఏదైనా అందరికీ పంచి మనం తినడంలోనే గొప్ప ఆనందం దాగి ఉందని సమాజ సేవకుడు డాక్టర్ సాప పండరి అన్నారు.



మహారాష్ట్ర సరిహద్దు గ్రామమైన పాలజ్ కర్ర వినాయకుని లడ్డును కుబీర్ గ్రామానికి చెందిన డాక్టర్ సాప పండరి వేలంపాటలో ఒక లక్ష రెండు వేల రూపాయలకు దక్కించుకొని, ఆ మహా ప్రసాదాన్ని తన గ్రామంలోని గడపగడపకు లడ్డును పంచిపెట్టారు.. ఈ నేపథ్యంలో గురువారం భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ కు సైతం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన పాలజ్ కర్ర వినాయకుని చేతిలో 11 రోజులు పూజలు అందుకున్న లడ్డు మహాప్రసాదాన్ని అందరికీ అందాలని ఉద్దేశంతో వేలం పాటలో రెండు లక్షల రెండు వేలకు పొంద నని ఆ లడ్డు ప్రసాదాన్ని గడపగడపకు పంచి ఇచ్చానన్నారు. అందరిని పంచి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వేలం పాటలో కొందరికి మాత్రమే ప్రసాదంగా దొరకడం అందరికీ దొరకకపోవడం బాదేసిందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు.తన తల్లి సాప లక్ష్మి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం గ్రామంలోని ఏదో ఒక వినాయక మండపం వద్ద వేలం పాటలో లడ్డును కైవసం చేసుకోని ఇలా గడపగడపకు పంచిపెడుతుంటానన్నారు. ఈసారి భిన్నంగా విశిష్టమైన పాలజ్ కర్ర వినాయకుని లడ్డును వేలం పాటలో దక్కించుకున్నానని తెలిపారు. నేను పంచిపెట్టిన ప్రసాదం అందుకున్న ప్రతి ఒక్కరు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ ప్రసాద పంపిణీ కార్యక్రమంలో సాప పండరి కూతురు సాప ధరణి శ్రీ, ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి ప్రతినిధులు మాలేవర్ గోవింద్, గంధముల ప్రకాష్, మిత్రుడు కోల్సిక్ వార్ సతీష్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎంఐజి ఫేజ్-1లో బజరంగ్ సేన ఆధ్వర్యంలో

### -వినాయక నిమజ్జన మహోత్సవాలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఎంఐజి ఫేజ్-1లో బజరంగ్ సేన ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన మహోత్సవాలు ఘనంగా, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేకంగా ఆహ్వానించిన కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించారు. ఈ కార్యక్రమాన్ని బజరంగ్ సేనతో పాటు టీవీ రావు, టీవీ శ్రీనివాస్, రవివర్మ, వారి కుటుంబ సభ్యులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. నిమజ్జన వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా శోభాయాత్ర కొనసాగి, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్" తరపున రూ.11 వేల 111 రూపాయల అన్నప్రసాద కొరకు నిధులు అందజేశారు. ఆయనతో పాటు స్థానికులు, విశేషంగా కాలనీ వాసులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి చారి, రాజేందర్ చారి, సుజాత, అనిత, సాయి వెంకట హర్ష తదితరులు పాల్గొని నిమజ్జన మహోత్సవాన్ని మరింత భవ్యంగా తీర్చిదిద్దారు. ఎంఐజి కాలనీ, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హం.

## గాండ్లగూడెం చెన్నాపురం రోడ్డుకు మహార్దశ

## బీటీ రోడ్డుకు రూ 5 కోట్ల 25 లక్షలు నిధులు విడుదల

### మాజీ మంత్రి జలగం ప్రస్తుత ఎమ్మెల్యే జారే కృషి



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మండల పరిధిలోని గాండ్లగూడెం చెన్నాపురం రోడ్డుకు ఎట్టకేలకు మహార్దశ రానుంది. గాండ్లగూడెం చెన్నాపురం బీటి రోడ్డుకు 5 కోట్ల 25 లక్షల రూపాయలు నిధులు మంజూరి అయినట్లు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడిన తర్వాత మండలంలోని చెన్నాపురం, కావడిగుండ్ల, కొత్త కావడిగుండ్ల, కంట్లం, కన్నాయిగూడెం, కొత్త కన్నాయిగూడెం, గోగులపూడి గ్రామాలకు వెళ్లాలంటే తెలంగాణ నుంచి ఆంధ్రాలో రాచన్నగూడెం పూచికపాడు గ్రామాల మీదుగా వెళ్లి తిరిగి మళ్ళీ తెలంగాణలోకి ప్రవేశించాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి ప్రజలు అనేకసార్లు సంబంధిత శాఖల అధికారులకు విన్నవిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే జలగం వెంగళరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జలగం ప్రసాదరావు దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత శాఖ ఉన్నత స్థాయి అధికారులను సంప్రదించి, దగ్గరుండి గాండ్లగూడెం చెన్నాపురం రోడ్డుకు రూపురేఖలు తీసుకువచ్చారని, ఆయా గ్రామాల ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మాజీ మంత్రి జలగం ప్రసాదరావును అనుసరించి రోడ్డు మార్గాన్ని మరింత విస్తృతం చేశారని చెప్పవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఎమ్మెల్యేగా బరిలో నిలిచిన జారే ఆదినారాయణను జారే ఆదినారాయణను కావడిగుండ్ల కన్నాయిగూడెం గ్రామ పంచాయతీల ప్రజలు చెన్నాపురం వరకు రోడ్డు మార్గాన్ని అభివృద్ధి చేయాలని కోరగా అధికారంలోకి రాగానే బీటీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారని, హామీలో భాగంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రభుత్వాన్ని ఒప్పించి ఐదు కోట్ల 25 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారని, బీటీ రోడ్డు పూర్తయితే తెలంగాణలో నుండి ఆంధ్రా గ్రామాలకు వెళ్లకుండానే కావడిగుండ్ల కన్నాయిగూడెం గ్రామపంచాయతీలో ఉన్న గ్రామాలకు వెళ్ళవచ్చని, ప్రజల రాకపోకలు కూడా చాలా సులువుగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. గాండ్లగూడెం చెన్నాపురం రోడ్డు మార్గాన్ని సుగమం చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ఆ గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మంజూరి అయిన బీటీ రోడ్డు ని కూడా త్వరితగతన పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే జారే



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలువురికి ప్రభుత్వం తరపున మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి అందించారు. బచ్చువారిగూడెం గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఊట్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై మరణించిన కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి రూ.13 కోట్ల 81 లక్షలతో మండల వ్యాప్తంగా నిర్మించనున్న బీటీ రోడ్ల పనుల వివరాలు తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో గల పసుపులేటి నాగేశ్వరమ్మ కు అత్యవసర సర్జరీ నిమిత్తం రు1,50,000లు ఎల్ఓసి చెక్కును అందజేశారు. నారంవారిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించనున్న టాయిలెట్లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అచ్యుతాపురం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ గోడకు కూడా శంకుస్థాపన చేశారు నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్ర రావు, వేముల భారతి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పనులను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను గ్రామాలలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధి హామీ పనుల జాతర-2025పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు మండల వారీగా,గ్రామ పంచాయతీ వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ఉపాధి కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాలకు వెళ్లి కూలీలను చైతన్యవంతం చేసి ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. జిల్లాలో కొత్తగా 29 గ్రామ పంచాయతీ భవనాలు,29 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనులు ఏ ఏ గ్రామాల్లో,ఏ ఏజెన్సీ ద్వారా చేపట్టాలో స్పష్టంగా నిర్ణయించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయ గ్రామాన్ని ఎంపిక చేసి పనులు చేపట్టాలని అన్నారు. నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను పిల్లల సంక్షేమం దృష్ట్యా విశాలమైన ప్రదేశంలో తగిన గాలి, మంచి వెలుతురు ఉండేలా నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఎంపికచేసిన పాఠశాలల్లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశువుల పాకలు, మేకల పాకలు, అజోల్లా యూనిట్లు, చెక్ డ్యాంలు,పౌల్ట్రీ షెడ్స్, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, తదితర పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డిపిఓ నాగేంద్రం, పంచాయతీ రాజ్ ఈ.ఈ దామోదర్ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద,ఎంపిడిఒలు, డి.ఈలు, ఎ.ఈలు, తదితరులు పాల్గొన్నారు.

## గట్టులో భారీ వర్షం

### - 8.8 సెంటీ మీటర్లుగా నమోదు.



గట్టు, లోకల్ గైడ్:గట్టు మండలకేంద్రంతో పాటు, పలుగ్రామాల్లో గురువారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. సుమారు 2 గంటల పాటు ఏకధాటిగా ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. సుమారు 10 రోజులుగా వర్షాలు కనుమరుగు కావటంతో ఇటు రైతులు, మరో వైపు విపరీతమైన ఎండలు, ఉక్కపోతలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో భారీ వర్షం పడి వాతావరణం చల్లబడి, రైతులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షంతో నోటిఫైడ్ చెరువులకు కాలువల ద్వారా పెద్ద ఎత్తున నీరు చేరుతోంది. గట్టు, సల్కాపూర్, మాచర్ల, బళగేరి చెరువులు అలుగులు పారేందుకు సిద్ధంగా ఉన్నాయి.

## గ్రంథాలయ పన్ను బకాయిలను త్వరగా చెల్లించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు.




గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో గ్రంథాలయ పన్ను బకాయిలను త్వరగా చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు గ్రంథాలయ పన్ను వసూలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ జోగులాంబ గద్వాల జిల్లాకు గ్రంథాలయ పన్ను, 8 శాతం (ఆస్తి పన్ను పై ) వివిధ గ్రామపంచాయతీల నుంచి, మున్సిపాలిటీల నుంచి రావాల్సిన గ్రంథాలయ పన్ను బకాయిలను త్వరగా చెల్లించాలని మున్సిపాలిటీ కమిషనర్లకు, జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీ కమిషనర్లు, కార్యదర్శి జిల్లా గ్రంథాలయ సంస్థ, తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ పోలీస్ స్టేషన్‌లో

### -ఎస్‌పి పరితోష్ పంకజ్ ఆకస్మిక తనిఖీలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ అమీన్ పూర్ పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, లాంగ్ పెండింగ్ కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. అధిక ఆస్తి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి నిఘా మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, స్టేషన్‌ను సందర్శించే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్‌పి సిబ్బందికి సూచించారు. సిటిజన్స్ ఫీడ్‌బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్ స్టేషన్‌లో స్పష్టంగా కనిపించేలా ఉంచాలని తెలిపారు. ప్రతి ధరఖాస్తును తప్పనిసరిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని, డైల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలన్నారు. యువతలో అధికంగా జరుగుతున్న ఆన్ లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్ మోసాల వలన ప్రాణ నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరాలు ఎక్కువగా పఠాన్ చేరు, అమీన్ పూర్ ప్రాంతాలలో జరుగుతున్నాయని, వాటిపై పాఠశాలలు, కళాశాలలు, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజూ ఉద్యోగులు, విద్యార్థుల రాకపోకల వల్ల ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయంలో రహదారులపై తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని, దీనిని తగ్గించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ చేపట్టాలని సూచించారు. నేరాల నియంత్రణ, ఛేదనలో కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్, పెట్రోల్ బంకులు, షాపులలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరిగా ఉండాలని ఎస్‌పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చేరు డీఎస్పీ ప్రభాకర్, అమీన్ పూర్ సీఐ నరేష్, ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేటలో జేఎస్ ఆర్ ఆధ్వర్యంలో బీజేపీ లో చేరిన మహిళలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి హుస్నాబాద్ :సెప్టెంబర్ 11, (లోకల్ గైడ్): హుస్నాబాద్ పట్టణానికి



చెందిన పలువు రు మహిళలు బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేఎస్ ఆర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బీజేపీ టౌన్ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారి మెడలో బీజేపీ కండువా కప్పి వారిని సాదరంగా భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు జేఎస్ఆర్ మాట్లాడుతూ.... భారత ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతుండటం షసంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో నియోజక వర్గం నుండి భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. స్థానిక ఎన్నికలలో బీజేపీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు,బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, నాగార్జున, పోలోజు రాజేందర్,అనిల్,మహిళ మోర్చా నాయకులు లకవత్ శారద,కాదసు దీపిక,చిన్మయి, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలి....

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి చంద్రయ్య,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్,జిల్లా అగ్నిమాపక అధికారి,పోలీసుశాఖ అధికారి,సిసిఐ ప్రతినిధులు,జిన్నింగ్ మిల్లుల యజమానులు,రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సమాయత్తం చేయాలని సూచించారు.2025,26 సంవత్సరానికి గాను పత్తి పంట కనీస మద్దతు ధరకు క్వింటాల్ కు 8వేల110రూపాయలుగా నిర్ణయించారని,గతంతో పోలిస్తే క్వింటాల్ కు ఈ సంవత్సరం 589రూపాయలు పెంచినట్లు ఆయన తెలిపారు.వ్యవసాయ నివేదిక ప్రకారం రైతులు 2025-26లో జిల్లాలో 1లక్షా 61వేల193ఎకరాలలో పత్తి పంట సాగు చేసారని,13లక్షల 33వేల 811క్వింటాళ్ళ పత్తి పంట దిగుబడి అంచనా వేసినట్లు తెలిపారు.జిల్లాలో సిసిఐ ద్వారా 4పత్తి కొనుగోలు కేంద్రాలు,11జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించామని,జిల్లాలో ఒక్క రోజులో 20వేల క్వింటాళ్ళు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.పత్తి కొనుగోలు,బిల్లుల చెల్లింపులకు ఆధార్ కార్డు ఐరిస్,వేలిముద్రలతో అనుసంధానం జరిగి ఉండాలని,సిసిఐ ద్వారా పట్టాదారులు,కౌలుదారులు,నాన్-డియస్ రైతులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.రెవెన్యూ,వ్యవసాయ,పోలీస్,సిసిఐ శాఖల అధికారులు, రైతుల తరుపున ఒక ప్రతినిధితో లోకల్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తారని,కమిటీ సభ్యులు కొనుగోలు ప్రక్రియ,నాణ్యత పరిశీలన,రైతు సమస్యల పరిష్కారం,శాంతిభద్రతల పరిరక్షణపై చర్యలు తీసుకుంటారని,పోలీస్,రవాణా శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పత్తిని రవాణా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పత్తి రవాణా సమయంలో వాహనాలను అడ్డుకునే అనధికారులు,దళారులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని పిడి యాక్టులు నమోదు చేస్తామని హెచ్చరించారు.తూనికలు,కొలతల శాఖ ఆధ్వర్యంలో వే బ్రిడ్జ్ వద్ద బరువులో ఎలాంటి తేడాలు లేకుండా పరిశీలించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,జిన్నింగ్ మిల్లుల యజమానులు అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని,అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు,జిన్నింగ్ మిల్లులను సందర్శించి అగ్నినిరోధక ఏర్పాట్లను పరిశీలించి నివేదిక అందించాలని తెలిపారు.సిసిఐ ఆధ్వర్యంలో రైతుల ఫిర్యాదులు,సందేహాల కొరకు వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అదేవిదంగా సిసిఐ ఆధ్వర్యంలో తేమ శాతం పరిశీలన రిజిస్టర్లు నిర్వహించాలని,మార్కెటింగ్ శాఖకు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అదనపు సిబ్బందిని అందించనున్నట్లు తెలిపారు.అక్టోబర్ 1నుండి 31వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో పత్తి కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నేత హాస్టల్ లో సీట్ల భర్తీ గ్రీన్ సిగ్నల్

### ట్రస్ట్ బోర్డు చైర్మన్,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హన్మకొండ-హంటర్ రోడ్ లో ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ నేత విద్యార్థుల వసతి గృహంలో సీట్ల భర్తీ చేయాలని సర్వసభ్య సమావేశం గురువారం తీర్మానించింది.ట్రస్ట్ బోర్డు ఛైర్మన్,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అధ్యక్షతన ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు బోర్డు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్,ట్రస్ట్ బోర్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబారి సమ్మారావు,కోశాధికారి గజ్జెల్లి రవిందర్,డైరెక్టర్లు ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ,ప్రొఫెసర్ వంగరి సూర్యనారాయణ,గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత తదితరులు పాల్గొన్నారు.గతంలో చేరిన విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసుకొని వెళ్లి పోవడంతో ఏర్పడిన ఖాళీలలో నూతనంగా విద్యార్థులను చేర్చుకోవాలని సమావేశం తీర్మానించింది.ఏదైనా డిగ్రీ దానికి సత్ సమానమైన కోర్సులో విద్యా సంస్థలలో చేరి చదువుతున్న పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు ట్రస్ట్ బోర్డు సమావేశం అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు కోరారు.ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య కాకుండా మరో 25 సీట్లను భర్తీ చేయాలని తాము నిర్ణయించామని వన్నాల తెలిపారు.చేనేత కార్మికులకు కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల మూలంగా ఉన్నత చదువులకు దూరమవుతున్నారనే సదుద్దేశంతో బీసీ నేత విద్యార్థుల వసతి గృహం నిర్వహిస్తున్నట్లు వన్నాల వివరించారు.ఆర్థిక ఇబ్బందులతో అర్ధాంతరంగా ఉన్నత విద్యకు దూరమవుతున్న చేనేత కార్మికుల విద్యార్థులకు తాము నిర్వహిస్తున్న వసతి గృహం ఎంతో దోహదపడుతున్నదని వన్నాల తెలిపారు.బీసీ నేత వసతి గృహంలో చేరిన విద్యార్థులకు ఉచిత వసతి,భోజన సదుపాయం గత పదేళ్లుగా కల్పిస్తున్నట్లు వన్నాల తెలిపారు.తాము నిర్వహిస్తున్న బీసీ నేత వసతి గృహం ఆశ్రమం పొంది ఉన్నత విద్య అభ్యసించి వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించారని,ఇది తమకెంతో గర్వకారణంగా భావిస్తున్నామని వన్నాల అన్నారు.బీసీ నేత వసతి గృహంలో సీట్ల కోసం దరఖాస్తు చేసుకునే చేనేత కార్మికుల కుటుంబాలకు చెందిన విద్యార్థులు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏదైనా విద్యాసంస్థలో డిగ్రీ,ఇంజనీరింగ్,ఐటీఐ,పాలిటెక్నిక్,పార్మసీ దానికి సత్సమానమైన తదితర కోర్సులలో విద్య అందిస్తున్న చేనేత విద్యార్థులు మా వసతి గృహంలో సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు వన్నాల తెలిపారు.విద్యార్థులు స్థానిక తహసీల్దారు జారీ చేసిన కులం,ఆదాయం,నివాసం ధృవీకరణ పత్రాలతో సహా అడ్మిషన్ పొందిన కళాశాల నుంచి బోనఫైడ్ సర్టిఫికెట్ లు జతపర్చాల్సి ఉంటుంది.ధరఖాస్తు ఫారంలు వసతి గృహంలో అందుబాటులో ఉన్నాయని సెప్టెంబరు 30వ తారీఖు వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని,ధరఖాస్తుల పరిశీలనలు పూర్తి చేసిన తర్వాత ఆయా విద్యార్థులకు సమాచారం అందిస్తామని వన్నాల తెలిపారు.బీసీ నేత వసతి గృహంలో సీట్లు పొందిన విద్యార్థులు అక్టోబరు మొదటి వారంలో అడ్మిషన్లు పొందవచ్చని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వన్నాల తెలిపారు.

## చెన్నూరు ఎస్ బి ఐ కేసులో 5కిలోల బంగారం రికవరీ..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎస్ బి ఐ బ్యాంకులో బంగారు నగల అపహరణ కేసులో గురువారం 5.250 కిలోల బంగారు నగలను పలు బ్యాంకుల నుండి రికవరీ చేసినట్లు మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ తెలిపారు.డిసిపి తెలిపిన వివరాల ప్రకారం వివిధ అవసరాల నిమిత్తం బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు నగలను బ్యాంకు ఉద్యోగులైన నరిగె రవీందర్,కొంగొండి బీరేష్,కోదాటి రాజశేఖర్ లు బ్యాంకులో నుండి దొంగిలించి జిల్లాలోని పలు ప్రైవేటు బ్యాంకులలో కుదువ పెట్టి నగదు పొంది మోసానికి పాల్పడినట్లు తెలిపారు.కాగా ఈ కేసులో ఇప్పటికే 44మంది నిందితులను అరెస్టు చేసి 15.237కిలోల బంగారం రికవరీ చేసినట్లు గతనెల 31న రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలియచేశారని ఆయన పేర్కొన్నారు.అనంతరం జుడీష్యల్ కస్టడీ నుండి ముద్దాయిలను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించి మంచిర్యాల ముత్తూట్ ఫైనాన్స్,చెన్నూరు, మంచిర్యాల ముత్తూట్ పిన్ కార్ప్,మంచిర్యాల మార్కెట్ రోడ్ లోనిమనప్పురం,చెన్నూరు ముత్తూట్ మనీ బ్రాంచ్ ల నుండి 5కేజిల250గ్రాముల గోల్డ్ రికవరీ చేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు మొత్తం 20కేజీల 250గ్రాముల బంగారం రికవరీ చేసినట్లు ఆయన వివరించారు.ఇప్పటి వరకు బ్యాంకు నుండి దొంగిలించిన బంగారం మొత్తం రికవరీ చేసామని,రికవరీ చేసిన గోల్డ్ ను కోర్టులో డిపాజిట్ చేస్తామని,అనంతరం బ్యాంకు అధికారులు ఖాతాదారులకు అందించనున్నట్లు తెలిపారు.ఈ కేసులో ఇప్పటి వరకు గోల్డ్ రికవరీ చేయడంలో చాకచక్యంగా విదులు నిర్వహించిన మంచిర్యాల డిసిపి,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్,చెన్నూర్ సిఐ దేవేందర్ రావు,చెన్నూర్ రూరల్ సిఐ బన్సీలాల్,శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్,సిసిఎస్ సిఐ బాబురావు,ఎస్ఐ లు పి సుబ్బారావు,శ్రీధర్,రాజేందర్,శ్వేత,సంతోష్,లక్ష్మీ ప్రసన్న,కోటేశ్వర్,మధుసూదన్,హెడ్ కానిస్టేబుల్ శంకర్,పిసి లు రవి,రమేష్,ప్రతాప్,తిరుపతి,లింగమూర్తి,జయచంద్ర,భరత్ లను రామగుండం పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## టి జి పి ఎస్ సి చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలి....

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తు చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికెల శ్రావణ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి ఎండి ముస్తఫా నైతిక బాధ్యత వహిస్తు టిజిపిఎస్సి చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా అభ్యర్థులకు 28కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళ అభ్యర్థులకి ప్రత్యేకంగా 2సెంటర్లలో 71మంది ఎంపికయ్యారని,మిగిలిన 26సెంటర్లో139మంది ఎలా ఎంపికయ్యారని ప్రశ్నించారు.563ఉద్యోగాలలో కేవలం 9శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టిజిపిఎస్సి షీల్డ్ కవర్లో పేర్కొందని,ఇంగ్లీష్ లో12,381మంది పరీక్ష రాస్తే 508మంది ఎంపికయ్యారు,తెలుగులో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56మంది మాత్రమే ఎంపికయ్యారని,తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని అభ్యర్థులు రీ కౌంటింగ్ దరఖాస్తు చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయని,నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2వోల్ టికెట్స్ గతంలో 2011లో ఇచ్చామని హైకోర్ట్ కి తెలిపిన కమిషన్ ఆ రోజు సమైఖ్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగిందని పోరాడామని,ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వలన గ్రూప్1అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనంపెల్లి సంపత్,దాసరి నవీన్,సీపెల్లి సాగర్,బెల్లం అరుణ్,రామిడి లక్ష్మీ కాంత్,ఆడెపు అరుణ్,ఎండి నాయబ్,బుర్ర రమేష్ గౌడ్,సిహెచ్ రమేష్,చంద్రకిరణ్,బాపు నాయక్,రాజు యాదవ్, ప్రసాద్,అజయ్ తదితరులు పాల్గొన్నారు

## చెన్నూరు ఎస్ బి ఐ కేసులో 5కిలోల బంగారం రికవరీ..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎస్ బి ఐ బ్యాంకులో బంగారు నగల అపహరణ కేసులో గురువారం 5.250 కిలోల బంగారు నగలను పలు బ్యాంకుల నుండి రికవరీ చేసినట్లు మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ తెలిపారు.డిసిపి తెలిపిన వివరాల ప్రకారం వివిధ అవసరాల నిమిత్తం బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు నగలను బ్యాంకు ఉద్యోగులైన నరిగె రవీందర్,కొంగొండ బీరేష్,కోటాలి రాజశేఖర్ లు బ్యాంకులో నుండి దొంగిలించి జిల్లాలోని పలు ప్రైవేటు బ్యాంకులలో కుదువ పెట్టి నగదు పొంది మోసానికి పాల్పడినట్లు తెలిపారు.కాగా ఈ కేసులో ఇప్పటికే 44మంది నిందితులను అరెస్టు చేసి 15.237కిలోల బంగారం రికవరీ చేసినట్లు గతనెల 31న రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలియచేశారని ఆయన పేర్కొన్నారు.అనంతరం జుడీష్యల్ కస్టడీ నుండి ముద్దాయిలను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించి మంచిర్యాల ముత్తూట్ ఫైనాన్స్,చెన్నూరు, మంచిర్యాల ముత్తూట్ ఫిన్ కార్ప్,మంచిర్యాల మార్కెట్ రోడ్ లోనిమనప్పురం,చెన్నూరు ముత్తూట్ మనీ బ్రాంచ్ ల నుండి 5కేజీల250గ్రాముల గోల్డ్ రికవరీ చేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు మొత్తం 20కేజీల 250గ్రాముల బంగారం రికవరీ చేసినట్లు ఆయన వివరించారు.ఇప్పటి వరకు బ్యాంకు నుండి దొంగిలించిన బంగారం మొత్తం రికవరీ చేసామని,రికవరీ చేసిన గోల్డ్ ను కోర్టులో డిపాజిట్ చేస్తామని,అనంతరం బ్యాంకు అధికారులు ఖాతాదారులకు అందించనున్నట్లు తెలిపారు.ఈ కేసులో ఇప్పటి వరకు గోల్డ్ రికవరీ చేయడంలో చాకచక్యంగా విధులు నిర్వహించిన మంచిర్యాల డిసిపి,జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్,చెన్నూర్ సిఐ దేవేందర్ రావు,చెన్నూర్ రూరల్ సిఐ బన్సీలాల్,శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్,సిసిఎస్ సిఐ బాబురావు,ఎస్ఐ లు పి సుబ్బారావు,శ్రీధర్,రాజేందర్,శ్వేత,సంతోష్,లక్ష్మీ ప్రసన్న,కోటేశ్వర్,మధుసూదన్,హెడ్ కానిస్టేబుల్ శంకర్,పిసి లు రవి,రమేష్,ప్రకాష్,తిరుపతి,లింగమూర్తి,జయచంద్ర,భరత్ లను రామగుండం పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## టి జి పి ఎస్ సి చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలి....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తు చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని బి ఆర్ ఎస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికెల శ్రావణ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి ఎండి ముస్తఫా నైతిక బాధ్యత వహిస్తు టిజిపిఎస్సి చైర్మన్ బుర్ర వెంకటేశం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా అభ్యర్థులకు 28కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళ అభ్యర్థులకి ప్రత్యేకంగా 2సెంటర్లలో 71మంది ఎంపికయ్యారని,మిగిలిన 26సెంటర్లో139మంది ఎలా ఎంపికయ్యారని ప్రశ్నించారు.563ఉద్యోగాలలో కేవలం 9శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టిజిపిఎస్సి షీల్డ్ కవర్లో పేర్కొందని,ఇంగ్లీష్ లో12,381మంది పరీక్ష రాస్తే 508మంది ఎంపికయ్యారు,తెలుగులో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56మంది మాత్రమే ఎంపికయ్యారని,తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని అభ్యర్థులు రీ కౌంటింగ్ దరఖాస్తు చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయని,నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2వోల్ టికెట్స్ గతంలో 2011లో ఇచ్చామని హైకోర్ట్ కి తెలిపిన కమిషన్ ఆ రోజు సమైఖ్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగిందని పోరాడామని,ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వలన గ్రూప్1అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనంపెల్లి సంపత్,దాసరి నవీన్,సీపెల్లి సాగర్,బెల్లం అరుణ్,రామిడి లక్ష్మీ కాంత్,ఆడెపు అరుణ్,ఎండి నాయబ్,బుర్ర రమేష్ గౌడ్,సిహెచ్ రమేష్,చంద్రకిరణ్,బాపు నాయక్,రాజు యాదవ్, ప్రసాద్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయం, విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.

గిరిజన సంప్రదాయ వస్త్రాన్ని తలపై ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు...



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హన్మకొండ,గిరిజన సంస్కృతీ, సంప్రదాయాలకు తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తీజ్ ఉత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ..తొలుత గిరిజన విద్యార్థినీలు ఎమ్మెల్యే నాగరాజు కు గిరిజన సంప్రదాయ వస్త్రాన్ని తలపై ధరింపజేసి ఘన స్వాగతం పలికారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ ఉత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. శ్రావణ మాసంలో 9 రోజుల పాటు గిరిజన యువతులు తమ సంప్రదాయక పద్ధతుల్లో కుటుంబాలు, ఆవాసాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తారని తెలిపారు. చివరి రోజున గోధుమ గడ్డి మొలకలు అందుకు ప్రతీకగా భావించి ఉత్సవాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం... ఆచారాలు ఆధ్యాత్మికత ప్రతి ఒక్కరూ వారి పద్ధతుల్లో సర్వమానవాళి శ్రేయస్సు, పర్యావరణహితం కోసం ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. బంజారాల ఆత్మగౌరవం కోసం విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లోరాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గిరిజనులంతా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగి సుస్థిరం చేసుకోవాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థుల తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు....

# హుస్నాబాద్ నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### మున్సిపాలిటీ లో జంక్షన్ ల సుందరీకరణ ,సెంట్రల్ లైటింగ్ ,స్వాగత తోరణాలతో అభివృద్ధి

### గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా పరిష్కారిస్తున్నాం

### రోడ్లు,హైలెవల్ బ్రిడ్జి లు,ఎక్కడెక్కడ అవసరమున్న పూర్తి చేస్తాం

### హుస్నాబాద్ లో రూ 12 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన



హుస్నాబాద్, సెప్టెంబర్ 11, (లోకల్ గైడ్): హుస్నాబాద్ నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఆయన, హుస్నాబాద్ నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేశారు. సైదాపూర్ , కోహెడ, హుస్నాబాద్ మున్సిపాలిటీ లలో దాదాపు 12 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ అభివృద్ధి, సుందరీకరణ, స్వాగత తోరణాల నిర్మాణం, కూడలిల అభివృద్ధి, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం హుస్నాబాద్ బస్ స్టేషన్ ఆవరణలో 1932 లో నిజాం కాలం నాటి ఆర్టీసీ బస్ మోడల్ ను ప్రారంభించారు.కోహెడ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గొట్టమిట్ట నుండి నారాయణ పూర్ వెళ్ళే రోడ్డులో 91.55 లక్షల రూపాయల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.వాలా కాలంగా బ్రిడ్జి నిర్మాణానికి ఎదురు చూస్తున్న గ్రామస్తులకు బ్రిడ్జి శంకుస్థాపన చేసుకోవడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. పనులు వేగంగా చేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాచాపూర్ గ్రామంలో 57 లక్షల రూపాయల వ్యయంతో కోహెడ నుండి మైసంపల్లి వయా షేర్ అలీ నగర్ , సీసీ పల్లి కాచాపూర్ రోడ్డులో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సైదాపూర్ మండలంలోని వల్ల రాయిచ్చు పల్లె లో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఆకునూరు గ్రామంలో కేజీబీవీ పాఠశాలలో





మండలంలోని బంజేరుపల్లి గ్రామంలో 2.47 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బంజేరుపల్లి నుండి వందిళ్ళ వయా గొల్లపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పొట్లపల్లి నుండి పరివేద వరకు 2.07 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డుకి శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ టౌన్ లో 2 కోట్ల రూపాయల వ్యయంతో పల్లె చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ పట్టణంలో 3 కోట్ల రూపాయల వ్యయంతో హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని శ్రీ చైతన్య స్కూల్ నుండి పెట్రోల్ పంపు వరకు సెంట్రల్ మీడియం అవెన్యూ ప్లాంటేషన్ 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డార్మిటరీ హాల్ %ది% భవన మరమత్తులు, ముదికి కాలువల నిర్మాణానికి శంకు స్థాపన తో పాటు 5 లక్షల రూపాయల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం మహిళా సంఘాలకు స్త్రీ బ్యాంక్ పంపిణీ చేశారు. వెంకటేశ్వర్లపల్లి లో 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ప్రారంభించారు. బూడిదపల్లిలో 5 లక్షల రూపాయల వ్యయంతో ఓపెన్ జిమ్ ప్రారంభం %ది% 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలకు స్త్రీ బ్యాంక్ పంపిణీ చేశారు. ఎక్లాస్ పూర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మహిళా సంఘాలకు స్త్రీ బ్యాంక్ పంపిణీ చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... నియోజక వర్గం లోని గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా పరిష్కారి స్తున్నామని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు,నాలాలు, అంగన్వాడీ భవనాలు ,గ్రామ పంచాయతీ భవనాలు ఇలా అభివృద్ధి పనులు ప్రారంభం చుకుంటున్నామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం మొత్తం మహిళా సంఘాలకు మా నాన్న పేరు మీద స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నామని ప్రతి హోటల్ లో స్టీల్ సామాగ్రి ఉండేలా పంపిణీ చేశామన్నారు. హుస్నాబాద్ బస్టాండ్ పరిసరాల్లో ఉన్న ఖాళీ స్థలంలో జంక్షన్ అభివృద్ధి కొరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్,ఆర్టీసీ ఉద్యోగులు కలిసి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 1932 నాటి నిజాం నవాబు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్ మోడల్ ను ఇక్కడ ప్రారంభించుకున్నామని హుస్నాబాద్ అన్ని రకాల అభివృద్ధి చేస్తూ టూరిజం ,విద్య, ఇండస్ట్రియల్ ,అగ్రికల్చరల్, ఉద్యోగ కల్పనకు సంబంధించి మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ అవెన్యూ ప్లాంటేషన్ , జంక్షన్ డెవలప్మెంట్ చేసుకున్నామని 2 కోట్ల రూపాయలు తో పల్లె చెరువు అభివృద్ధి కి చేసుకుంటామని తెలిపారు. నాలుగు జిల్లాల మధ్యలో ఉన్న హుస్నాబాద్ కలెంనగర్ , సిద్దిపేట, హనుమకొండ జనగాం జిల్లాలకు కి మధ్యలో ఉండటంతో అభివృద్ధి చేయడానికి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు, ఇండస్ట్రియల్ పార్కు, మహాసముద్రం గండి టూరిజం ప్రాజెక్ట్ సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన ఎల్లమ్మ గుడి, పొట్లపల్లి శివాలయం ఇందులో భాగమై ఈ ప్రాంతమంతా అభివృద్ధి అయ్యేలా కార్యచరణ తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.ప్రజాపాలన ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట,కరీంనగర్ జిల్లాల కలెక్టర్లు హైమవతి,పమేలా సత్పతి , అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు

## రైతాంగానికి యూరియాను సరపర చేసి రైతు కష్టాలను తీర్చాలి

:రైతులకు సకాలంలో యూరియా అందించి రైతుల కష్టాలను దూరం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన కోటా ప్రకారం యూరియా, ఎరువులను వెంటనే సరఫరా చేయాలని. యూరియా సకాలంలో సరఫరా చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వర్షాలు సకాలంలో రావడంతో జలాశయాలు, చెరువులు, కుంటల్లో నీళ్లు ఉండడంతో వరి నాట్లు ముమ్మరంగా ఉన్నాయి సకాలంలో ఎరువులు అందుబాటులో లేకపోతే పంటలు దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందనరు ఈ కొరతను ఆదునుగా చూపించి అనేకమంది డీలర్లు 40 కిలోల యూరియా బస్తాకు రూ.267 పనులు చేయాల్సి ఉండగా అదనంగా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి కూడా డీలర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ కోరారు. కేంద్ర ప్రభుత్వం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని గుర్తు చేశారు. ఇంకా రాష్ట్రానికి 1.94 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉందని, వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి ఆ లోటు 2.24 లక్షల టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రవికుమార్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంజిరెడ్డి రాజు, బాలకృష్ణ నయామ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ గారు మా బాధలు పట్టించుకోండి సారు

### కొంతమంది అక్రమ కట్టడాలు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు.

### ఎవరికి ఏమైతే మాకేంటి అన్నట్టుగా వ్యవహరిస్తున్న ఆక్రమణ దారులు.

### పట్టించుకోని మునిసిపల్ సిబ్బంది.

:గుంటూరు పట్టణం, తూర్పు నియోజకవర్గం, నెహ్రూ నగర్ మొదటి లైను మహాలక్ష్మమ్మ గుడి దగ్గర కొంతమంది రోడ్లను ఆక్రమించి వారికి ఉపయోగపడేటట్లుగా నిర్మాణాలు చేసుకొని వ్యాపార సముదాయాలను లాభ దాయకముగా చేసుకుంటూ అట్టికాకు ఇష్టా ధర్మానే ధ్యేయంగా ప్రజలకు ఏమైతే మాకేంటి మా పని మాదే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలనుండి ఈ తంతు జరుగుతున్నా కూడా మున్సిపల్ అధికారులు గమనించడం లేదు. బుధవారం కురిసిన చిన్నపాటి వర్షాలకు అక్కడ ఉన్న డ్రైనేజ్ కాలువ పొంగి ఆ రోడ్డు పైకి నీరు చేరి ఆ నీరు ఎటువైపు పోవడానికి వీలు లేక సుమారు 300 మీటర్లు వరకు వెంపున్నర అడుగులు పైకి రోడ్డు పైన నీరు నిలిచిపోయి ఒకవైపు డ్రైనేజ్ నీరు, మరొక వైపు వర్షపు నీరు తో ప్రజలు ఒక అర గంటల పాటు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. కొన్ని ద్విచక్ర వాహనాలు కొంత దూరం కొట్టుకొని పోయి ఆగాయి. ఈ నీటిలో చిక్కుకొని కొన్ని ద్విచక్ర వాహనాలు, లారీలు, ఆటోలు స్ట్రక్ కాకిక వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు.పాదచారులు అటువైపు వెళ్లడానికి భయపడి కొంత దూరం ఐనా సరే ఇంకొక మార్గాలనుండి వెళ్తున్నారు. ఇక్కడే ఒక పెద్ద కాలువ చాలా ఉధృతంగా ఎప్పుడూ కూడా ప్రవహిస్తుంది. ఇలాంటి సమయాలలో కాలువ ఎక్కడ ఉందో కూడా కనపడని పరిస్థితి లో ప్రజలు అటువైపు ప్రయాణం చేస్తే వారి ప్రాణాలకు కూడా చాలా ప్రమాదం పొంచి ఉన్నది.ఇలాంటి సమయాలలో వాహన దారులు, పాదచారులు వారి ప్రాణాలకు కూడా తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉన్నది.వర్షం పడిన ప్రతి సారి ఇలానే జరుగుతుంది. కానీ అధికారులు అక్రమ కట్టడాలు జోలికి వెళ్లకపోవడం తో ప్రజలు తీవ్ర ఆవహానికి గురి అవుతున్నారు.కొంతమంది ఆక్రమణలు చేసి వారి వ్యాపారాలను చూసుకుంటుంటే అదిఆ శుభం తెలియని వాహనదారులు పాదచారులు మరికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. వారి వాహనాలు డ్యామేజ్ అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ డ్రైనేజ్ వాటర్ లోకి కొంత దూరం ప్రయాణించవలసి వస్తుంది. ఇది వర్షాకాలం కాబట్టి అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా చేయగలరని ప్రజలు భావిస్తున్నారు.

## బిగ్ బాస్ షో లోకి కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మ రావడానికి వ్యతిరేకిస్తూ గుంటూరులో ఆందోళన చేపట్టిన విద్యార్థి విభాగ నాయకులు...

:మార్కెట్ సెంటర్లో బిగ్ బాస్ షో టీవీ ధ్వంసం, పోస్టర్స్ ను దహనం చేసిన నేతలు, విద్యార్థులు...మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ లను బాస్టర్డ్ అంటూ దూషించిన కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మ ను బిగ్ బాస్ సీజన్ 9 షో నుండి తొలగించాలని డిమాండ్... మేము బిగ్ బాస్ షో కు వ్యతిరేకం కాదు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహాత్మా గాంధీ, జోహార్ లాల్ నెహ్రూ మహనీయులను బాస్టర్డ్ అంటూ శ్రేష్టి వర్మ విమర్శించింది.. శ్రేష్టి వర్మ పై 90 రోజుల క్రితం స్థానిక నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది..మూడు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఇంతవరకు శ్రేష్టి వర్మ పై ఏమాత్రం చర్యలు తీసుకోలేదు.. మహనీయులను అవమానం దూషించిన శ్రేష్టి వర్మ లాంటి చీడ పురుగును బిగ్ బాస్ షో లోకి ఏ విధంగా తీసుకుంటారు.. తక్షణమే స్టార్ హీరో, బిగ్ బాస్ షో హోస్ట్ నాగార్జున స్పందించి శ్రేష్టి వర్మ ను బయటకు పంపించాలి స్టార్ మా, బిగ్ బాస్ షో నిర్వాహకులు స్పందించకుంటే హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియో వద్ద ధర్నా చేపడతాం.. బిగ్ బాస్ షో నుండి శ్రేష్టి వర్మ ను బయటకు పంపించేవరకు మా పోరాటం ఆగదు అని కరీం తెలిపారు.

## జనసేన పార్టీ సభ్యత్వం అంటేనే ఆ కుటుంబానికి భరోసా: గాదె

:జలీవల సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం, అనుపాలెం గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు వీర్ల కళ్యాణ్ గారు ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు వారి కుటుంబానికి అండగా నిలబడతూ 5 లక్షల బీమా చెక్కును పంపించడం జరిగింది. ఆ చెక్కును ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు, మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య గారు, జిల్లా కమిటీ సభ్యులు సిరిగిరి శ్రీనివాసరావు మరియు స్థానిక నాయకులతో కలిసి ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రియా వాలంటీర్ తోట హరిబాబు గారు పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేకంగా పంపించిన లెటర్ ను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, పెదకూరపాడు యర్రంశెట్టి రాముకృష్ణ, సత్తెనపల్లి పట్టణ నాయకులు వల్లపు శ్రీను(రాడ్జా), సిరిగిరి మణికంఠ, మండల అధ్యక్షులు తోట నరసయ్య, మండల నాయకులు అనీష్,సత్తా, వెంకటేశ్వర్లు, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రెస్టంలో జనగణన,కులగణన, చేపట్టాలి

:రాష్ట్రంలో జనగణనలో కులగణను చేపట్టాలని, బి.సి. కులాల జనాభా ప్రాతిపదికన తెలంగాణలో మాదిరిగా స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలో గాంధీనగర్, హోటల్ ఐలాపురం శ్రీ రామ ఫంక్షన్ హాలు నందు రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించబడుతుందని ఆంధ్ర ప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీలు తెలిపారు. గురువారం రేపల్లె సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన పౌరాలు ఉన్నాయని గత స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన దానాలు తగ్గించటం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బి.సి.లు కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టడం వలన ఏఏ కులాలు ఎంతమంది ఉన్నారని లెక్క తేల్చిందని నాగాంజనేయులు, బాలాజీలు అన్నారు. అందుకు అనుగుణంగా ఎస్.సి, ఎస్.టి, బి.సి వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని, అనంతరం గవర్నర్ ను కలిసిన ఆమోదించవల్సిందిగా కోరటం జరిగిందని నాగాంజనేయులు, బాలాజీలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనగణనలో కులగణనను చేపడతామని ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. తమిది డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ బీసీల ప్రభుత్వాన్ని జపం చేస్తూనే మరోవైపు కులగణనను చేపట్టడానికి ఎందుకు ఫోన్ కోవటం లేదని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 14వ తేదీ జరుగుతున్న సమావేశంలో వెనుకబడిన తరగతుల వారు పాల్గొని విజయవంతం చేయాలని నాగాంజనేయులు, బాలాజీలు కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయుసి నాయకులు బందారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## : అధ్వానంగా రోడ్డు ఇబ్బందుల్లో ప్రయాణికులు

మండల పరిధిలోని వడియం పేట , రేగడి కొత్తూరు ఆకులేడు సింగనమల రోడ్డు అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డుపై ప్రతి దినం వందలాదిమంది ప్రయాణికులు అనంతపురం నగరానికి ప్రయాణిస్తుంటారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతలు పడిపోయింది. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి గుంతలు పడిన రోడ్డును మరమ్మతులు చేసి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోమాక్ పార్లమెంటును నిర్వన.



-ప్రభుత్వ డిగ్రీ కళాశాల అల్లూరి సీత రామరాజు జిల్లా డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంటును నిర్వహించడం జరిగింది. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి సూచన ప్రకారం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస పాత్రుడు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానంగా విద్యార్థులకు ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంటు సమావేశాలు ఏ విధంగా నిర్వహించబడును పార్లమెంట్ ని ప్రదర్శించడం జరిగింది స్పీకర్ గాను గాను ప్రధానమంత్రి గాను నాయకులు గాను మరియు మంత్రులు గాను వ్యవహరిస్తూ సభా సమావేశాలు ఎలా నిర్వహించబడతాయో విద్యార్థులుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తెలుసుకోవాలని వివరించారు .ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర జగదీశ్ బాబు అధ్యాపకులు మాక్ పార్లమెంట్ యొక్క ప్రధాన అంశాలను వివరించారు ప్రధానంగా ఎంతో ఆసక్తిగా ఈ మాక్ పార్లమెంట్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వి రమణ , లీలా పావని, ఇతర అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కూడా పాల్గొన్నారు ఇందులో ఆసక్తిగా తిలకిస్తూ మాక్ పార్లమెంట్ నిర్వహణ ఈ నిర్వహించినట్లుగా అనుభూతిని పొందారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇతర తరగతులకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం విద్యార్థులలో ప్రజాసౌమ్య స్ఫూర్తిని రాజ్యాంగం యొక్క పార్లమెంటరీ విధానాన్ని అవగాహన కలిగి స్ఫూర్తిని పొందారు.

## అనకాపల్లి జిల్లా సహకార శాఖలో అవినీతి అనకొండలు

### అసిస్టెంట్ రిజిస్ట్రార్ పై లోకాయుక్తకు ఫిర్యాదు

### ఆర్టీఐ జిల్లా కార్యదర్శి రాజుబాబు




:అనకాపల్లి జిల్లా సహకార శాఖలో కోట్ల రూపాయల అక్రమాలు జరిగినా, అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో శాఖ మొత్తం అవినీతికి అండగా మారిపోయిందని ప్రజా సంకల్ప వేదిక (ఆర్టిఐ) జిల్లా కార్యదర్శి వాడపల్లి రాజుబాబు ఆరోపించారు. యలమంచిలి డిఆర్ కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్గా పనిచేస్తున్న డి. శ్రీనివాసరావు పై పలు విచారణలు నిర్వహించి, అక్రమాలు నిర్ధారించి నివేదికలు ఇచ్చినా, జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు. దీంతో ఈ విషయంపై పూర్తి నివేదికలతో కర్నూల్‌లోని లోకాయుక్తకు ఫిర్యాదు చేయనున్నట్టు రాజుబాబు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ యలమంచిలి డిఆర్ కార్యాలయంలో పనిచేస్తున్న డి. శ్రీనివాసరావు పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని సహకార శాఖ కమిషనర్‌కు అందిన ఫిర్యాదులపై విచారణ నిర్వహించి, నివేదికలు సమర్పించారు. అయితే నేటికీ ఆయనపై ఎటువంటి చర్యలు లేవని పేర్కొన్నారు. పిఎసిఎస్‌లో పర్సన్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేసిన కాలంలో సొసైటీ సొమ్మును దుర్వినియోగం చేశారని, నర్సీపట్నంలోని వాణిజ్య సముదాయాల అద్దె వసూళ్లలో కూడా అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఈ అక్రమాలపై విచారణ జరిగి నిర్ధారణ అయినప్పటికీ జిల్లా అధికారులు క్రమశిక్షణ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.అలాగే సహకార శాఖలో పారదర్శకత, జవాబుదారితనం లేవని, అవినీతి పెరిగిపోయిందిని, సర్కార్ మారినా సహకారం మాకే అనే ధీమాతో అవినీతి అనకొండలు ధీమాగా ఉన్నాయని రాజుబాబు విమర్శించారు. తక్షణమే క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై పూర్తి నివేదికలతో లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## స్వామి వివేకానంద ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు నడవాలి

### బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్

### భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి వివేకానంద : మన్నూరు మల్లికార్జున



:తిరుపతి జి ల్లా, గూడూరు..భారతీయ జన తా యువమోర్చా జేవైఎం గూ డూరు రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ఆ ధ్వర్యంలో దిగ్విజయ్ దివస్ సందర్భంగా నారాయణ ఇంజ నీరింగ్ కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా వి చ్చేసిన ఆర్ఎస్ఎస్ జిల్లా కళా శాల విద్యార్థి మన్నూరు మల్లి కార్జున మాట్లాడుతూ భారత దేశ యొక్క గొప్పతనాన్ని సం స్కృతిని సాంప్రదాయాన్ని ప్ర పంచానికి చాటి చెప్పిన రోజు సెప్టెంబర్ 11వ తేదీ 1893లో స్వామి వివేకానంద చికాగో మ హాసభల్లో మాట్లాడారని ఆయ న తెలిపారు. స్వామి వివేకా నంద ప్రపంచానికి జ్ఞాన బిక్ష పెట్టారని భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చా టి చెప్పారని ఆయన తెలియ జేశారు. ఈ సందర్భంగా బీజే వైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ యువత విద్యా ర్థులు స్వామి వివేకానంద ని ఆదర్శంగా తీసుకొని ముందు కు నడవాలని ఆయన తెలిపా రు, విద్యార్థులు యువత దేశం కోసం ముందడుగు వేయాలని దేశ అభివృద్ధిలో పాటుపడాల ని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో బీజేవైఎం గూడూరు నగర అధ్యక్షులు శివశంకర్, బీ జేవైఎం నగర కార్యదర్శి చైత న్య,మస్తాన్,నవీన్,కిరణ్ ప్రదీప్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొ న్నారు.

## శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ పీఠాధిపతుల వారి దివ్య ఆశీస్సులతో దసరా శరవన్న రాత్రి

# మహోత్సవముల ఆహ్వానము



:తిరుపతి జి ల్లా, గూడూరు..విజయదుర్గ అ మ్మవారి ఉపపీఠం శ్రీసాయి స త్సంగ నిలయం లో దసరా శర న్నవరాత్రి ఉత్సవ వేడుకలు సె ప్టెంబర్ 22 మొదలు అక్టోబర్ 02 వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడును.కావున భ క్తులు అందరు మీరు, మీ ఆత్మీ య కుటుంబ సభ్యులు తప్ప కుండా పై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో పాల్గొని శ్రీశ్రీ శ్రీ విజయదుర్గ అమ్మవారిని ద ర్శించి తీర్థప్రసాదాలు స్వీకరిం చి శ్రీవిజయదుర్గ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతూ విజయదుర్గ అమ్మ వారి ఉపపీఠం శ్రీసాయి స త్సంగ నిలయం వారు, అళ ఘనాధస్వామి దేవాలయం ఎదురు పటేల్ వీధి, గూడూరు.

## కూటమి పాలనలో రైతులు కష్టాలు.

### వైసీపీ పాలనలోనే సంక్షేమం అందిందని రైతులకు గుర్తుంది.



కూటమి పాలనలో రైతులు కష్టాలకు గురయ్యారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ప్రభుత్వం చేపట్టిన తర్వాత జగనన్న నాయకత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి తోడ్పడ్డామని చింతపల్లి సర్పంచ్,సీనియర్ నాయకురాలు దురియా పుష్పలత గుర్తు చేశారు.వైసీపీ ప్రభుత్వం రైతులకు ప్రతి కుటుంబానికి ఏటా రూ 13,500 పెట్టుబడి సహాయం,రూ 67,500 పంటల బీమా ప్రీమియం చెల్లింపు,వడ్డీ లేని పంటల రుణాలు,పగటి పూట 9 గంటల ఉచిత విద్యుత్,82% పొడవు పూర్తి (2020 రబి నాటికి మిగిలిన 18% పూర్తి)లతో ఏడాదికి ప్రతి రైతుకు సుమారు రూ 49,000 లాభం, ప్రభుత్వం రూ 8,800 కోట్ల రాయితీ, యూనిట్‌కు రూ 1.50 కరెంటు చార్జీలతో 1.2 లక్షల సర్వీసులకు సరఫరా,రూ 700 కోట్ల సబ్సిడీ, రూ 3,000 కోట్లతో ధరల సిద్ధి రీకరణ నిధి, పంటల ముందు కిట్టుబాటు ధరల ప్రకటన, వ్యవసాయ ట్రాక్టర్లు, రోడ్ ట్రక్స్, టోల్ ట్రక్స్ రద్దు వంటి సౌకర్యాలు అందించామని చెప్పారు.అలాగే రైతులకు నాణ్యమైన విత్తనాలు,సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచి రైతులకు సేవలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందని పుష్పలత పేర్కొన్నారు.ఇటీవల కాలంలో వైసీపీ ఐదేళ్ల పాలనను పక్కనపెట్టి లేనిపోని ఆరోపణలతో కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. విమర్శలు పక్కనపెట్టి ఆత్మవిమర్శ చేసుకుని,హామీలను పూర్తిగా అమలు చేసి రైతులకు సహాయపడాలని సూచించారు.

## చింతపల్లి మండలంలో నూతన మండల అధికారి బాధ్యతలు స్వీకరణ.



చింతపల్లి మండలంలో సరికొత్త అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా హనుమంతరావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, ఈ రోజు సచివాలయ యూనియన్ తరఫున ఘన స్వాగత కార్యక్రమం నిర్వహించబడింది. మండల సచివాలయ సిబ్బంది సమిష్టిగా హాజరైన ఈ సమావేశంలో, కొత్త ఎం పీ డీ ఓ కి పూలమాలలు వేసి సత్కరించడంతో పాటు సచివాలయం యూనియన్ తరఫున వినతి పత్రం అందజేయబడింది.వినతి పత్రంలో సచివాలయ సిబ్బందికి సంబంధించి ప్రస్తుత సమస్యలు, పెండింగ్ బకాయిల విడుదల, ప్రమోషన్ల చేపట్టడం, అలాగే భవిష్యత్తులో సిబ్బందికి ఏ ఇబ్బందులు రాకుండా చూడాలని వంటి అంశాలను ప్రస్తావించారు. సిబ్బందికి న్యాయం జరిగేలా పై అధికారుల దృష్టికి ఇవన్నీ తీసుకెళ్లాలని కోరారు.కార్యక్రమంలోసచివాలయం యూనియన్ అధ్యక్షుడు శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి నవ మోహన్, కోశాధికారి సత్యనారాయణ, రాము తదితరులు ప్రసంగిస్తూ, కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ హనుమంతరావు నాయకత్వంలో చింతపల్లి మండలం అభివృద్ధి, సిబ్బంది సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.అలాగే, మండలంలోని అన్ని శాఖల సిబ్బంది విస్తృతంగా పాల్గొనడం ద్వారా సచివాలయ సిబ్బందిలో ఉన్న ఐక్యత, సంకల్పబలం స్పష్టమైంది. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగి, చివరగా అందరూ కలిసి మండల అభివృద్ధి కోసం కృషి చేస్తామని సంకల్పించారు.

## సీతారం ఏచూరి స్ఫూర్తితో ఆదివాసి పోరాటాలు ఉధృతం చేస్తాం

### ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్



ఖిలభారత సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఆదివాసి హక్కులు చట్టాలు అమలుకై, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేకంగా కాఫీ రైతులకు అండగా పోరాటాలు ఉధృతం చేయాలని అరకువేలి మండలం దొరవలస గ్రామంలో జరిగిన ప్రథమ వర్ధంతి సభలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ముసిరి మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి భారతదేశంలో గొప్ప రాజకీయ నాయకుడిని సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా,రాజ్యసభ సభ్యుడిగా,ఉత్తమ పార్లమెంటరీయన్ భారతదేశంలో జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని విద్యార్థి దశ నుండే ప్రజాసేవకు తన జీవితం అంకితం చేశారని తుదిశ్వాస వరకు విద్యార్థి,కార్మిక ,కర్షక,దళిత,మహిళ, ఆదివాసీల పోరాటాలకు దారి చూపిన నాయకుడని కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఆదివాసి ప్రాంతంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల హక్కులు చట్టాలు నిర్వీర్యం చేస్తున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి,అరకువేలి,హుకుంపేట మండల పరిధిలో 14 పంచాయితీలు 150 గ్రామాలు 50వేల మంది ఆదివాసులకు జల సమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం జీవో నెంబర్ 51 విడుదల చేస్తారని హైడ్రోఫోర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు చేయాలని జీవో నెంబర్ 51 రద్దు చేయాలని ఆదివాసి పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన అరకు కాఫీ బెర్రీ బోరర్ కీటకం సోకి ఆదివాసి కాఫీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆదివాసి కాఫీ రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ చర్యతో పాటు నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది.ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బుజ్జిబాబు, సోమన్న,రాజు, సింహాద్రి, రాములు, అప్పన్న, రమేష్,రాములమ్మ,రాధ, ముత్యాలమ్మ పాల్గొన్నారు

## ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో "మిషన్ శక్తి సంకల్ప" పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




తిరుపతి జి ల్లా, గూడూరు మండల పరిధి లోని కొండాగుంట జిల్లా పరిష త్ హై స్కూల్లో గురువారం మి షన్ శక్తి సంకల్ప పై ఐ.సి.డి. ఎ స్ ప్రాజెక్ట్ గూడూరు సి.డి.పి.ఓ ఎస్.కె.మహభూబి ఆధ్వర్యం లో విద్యార్థులకు పోషకాహార, పరిరక్షణ, ప్రాముఖ్యత పై అవ గాహన కార్యక్రమం నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ గాంధీనగర్ సెక్టా ర్ సూపర్ వైజర్ ఎల్.స్వరూపా రాణి మాట్లాడుతూ విద్యార్థు లకు ఆరోగ్య చైతన్యం వారి ప రిరక్షణ, బాల్య వివాహాలు, పో షకాహారాలు గురించి అవగా హన కల్పించడం జరిగింది. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్.కోటేశ్వరరావు మాట్లాడు తూ ఆడపిల్లలు వారి తల్లిదం డ్రులు ఇచ్చే సలహాలను మాత్ర మే పాటించాలన్నారు. ఈ కా ర్యక్రమంలో మహిళా పోలీస్ సుమతి,అంగన్వాడి టీచర్లు బి.ఎస్.ప్రభావతి,కె.జయమ్మ, బి. ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో.ఎద్దు మృతి..




మండల పరిధిలోని మొక్కల గ్రామంలో గురువారం కురిసిన వర్షానికి విద్యుత్ ఘాతానికి ఆరవ బాలు అనే రైతు ఎద్దు మృతి చెందింది. అరవ బాలు మాట్లాడుతూ విద్యుత్ ఘాతానికి ఎద్దుమృతి కి దిగ్భ్రాంతి చెంది ఆ రైతు కన్నీరు మున్నీరయ్యారు, తన వ్యవసాయ లో తనకు తోడుగా ఉండే రైతు నేస్తం లో ఒకర్ని కోల్పోవడం చాలా బాధాకరమైన తెలిపారు.

## అవార్డు పొందిన ఉపాధ్యాయులకు గణ సన్మానం...

### పత్తికొండ శాసనసభ్యులుకే ఈ శ్యాం కుమార్..



విద్యార్థుల సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర పోషిస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ పేర్కొన్నారు. పత్తికొండ మండల సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వినుత, కళ్యాణి, మారుతి, చంద్ర మోహన్ ఉపాధ్యాయులు, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువులను పూజించే సంప్రదాయం అనాదిగా వస్తుందని, ఈ సంప్రదాయం తరతరాలకు వర్ధిల్లాలని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బడిఈడి పిల్లలందరికీ బడుల్లోనే చేర్పించాలనే అంశంలో కర్నూలు జిల్లా లో పత్తికొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, ఆన్‌లైన్ తరగతులు సద్వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో.టిడిపి సీనియర్ నాయకులు సాంబ శివారెడ్డి,ట్రైబల్ అడ్వైజర్ వెంకటపతి,మనోహర్ చౌదరి,ఎంపీడీవో,ఎంఈఓ, డి రమేష్,తదితరులు పాల్గొన్నారు

## అశుభ గ్రహాధిపతి.....జగన్ రెడ్డి-

### డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



వాళ్ళు సచ్చిపోవాలి, వీళ్ళు సచ్చిపోవాలి, అది నాశనం కావాలి, దాన్ని పడగొట్టేస్తా, దీన్ని పడగొట్టేస్తా అని ఎప్పుడూ అపశకునం మాటలు మాట్లాడే జగన్ రెడ్డి విశ్వంలోని అశు భ గ్రహానికి అధిపతిలా ప్రవర్తిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. నాడు ఎన్నికల సందర్భంగా ఎన్డీయే కూటమి ప్రకటించిన విధంగానే సూపర్ సిక్స్ పథకాలు అన్నీ కూడా అర్హులైన వారికి అందజేసి, సూపర్ సక్సెస్ అయిన సందర్భంగా నిన్నటి రోజు అనంతపురంలో నిర్వహించిన సభకు ప్రజలు లక్షలాదిగా తరలి రావడాన్ని చూసి ఓర్చుకోలేక జగన్ రెడ్డి మతి భ్రమించి శాపనార్థాలు పెడుతున్నాడని, అతని నోటి వెంట అశుభాలు తప్ప శు భ వాక్యాలు రావని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణం సాకుగా చూపి వివిధ సంస్థల నుండి పొందిన రుణాలను దారి మళ్ళించి తమ సొంత అవసరాలకు వాడుకొని, మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిన ఘరానా మోసగాడు జగన్ రెడ్డి అని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు చొరవతో కేంద్ర ప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగ అవసరాల కోసం మునుపెన్నడూ లేని విధంగా యూరియాను కేటాయించడం, దానిని సకాలంలో అన్న దాతలకు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంటే, లేని యూరియా కొరతను సృష్టించి జగన్ రెడ్డి రైతు లలో గందరగోళం ఏర్పడేలా చేయాలనుకోవడం దుర్మార్గపు చర్య అని తీవ్రంగా ఆరోపించారు. కనీస మానవతా విలువలు కూడా లేకుండా ఎదుటి వారి మరణాన్ని కోరుకునే జగన్ రెడ్డి నిన్నటి రోజు చంద్రబాబు, పవన్ మరియు అచ్చెన్నాయుడు లు చనిపోవాలని కోరుకోవడం అతని రాక్షస మనస్తత్వాన్ని తెలియజేస్తున్నదని ఆరోపించారు. ఒకరి మరణాన్ని కోరుకోవడం కన్నా, పది మంది బ్రతకాలని కోరుకునేలా జగన్ రెడ్డి తన బుద్ధి మార్చుకోవాలని హితవు పలుకుతూ, ఇదే విధంగా ప్రవర్తిస్తే రాబోయే రోజులలో ఇప్పుడు ఉన్న పదకొండు కూడా లేకుండా పోయే పరిస్థితులు ఎదురైనా ఆశ్చర్యం లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఎసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ ఎక్స్ ట్రా బేక్స్ పైఆకస్మిక తనిఖీ

### కాలం చెల్లిన బూజు పట్టిన

### ఆహార పదార్థాలను గుర్తించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

తిరుపతి జిల్లా,:కోట మండలం విద్యానగర్ లోని ఎక్స్ట్రా బేక్స్ లో కాలం చెల్లిన, బూజుపట్టిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారని తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు జిల్లా ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో జిల్లా ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారి గురువారం విద్యానగర్ లోని ఎక్స్ట్రా బేక్స్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీలో కాలం చెల్లిన బూజు పట్టిన ఆహార పదార్థాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారి మాట్లాడుతూ ఎక్స్ట్రా బేక్స్ లో అమ్ముతున్న ఆహార పదార్థాలు దారుణంగా ఉన్నాయన్నారు. ఆహార పదార్థాలు బూజుపట్టి ప్రమాదకర స్థితిలో ఉన్నాయన్నారు. వీటిని తింటే తక్షణం రోగాలు పాలు కావడం ఖాయమని.. గతంలో కూడా ఎక్స్ట్రా బేక్స్ పై ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేసి కేసులు నమోదు చేయడం జరిగింది అన్నారు. ఎక్స్ట్రాబెక్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి జాయింట్ కలెక్టర్ కి సమర్పిస్తామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటన పునరావతమైతే ఫుడ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని హోటల్స్, బేకరీలు, ఫుడ్, డాబా లలో నిబంధనలు అతిక్రమించన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా అనుమానాలు ఉంటే ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

శుక్రవారం - 12 - సెప్టెంబర్ - 2025



# ఆత్మకథ లో బిజీగా ఉన్న సూపర్ స్టార్!

సూపర్ స్టార్ రజనీకాంత్ జీవితం తెరచిన పుస్తకం లాంటిింది. కాలం మాత్రమే తనని నటుడిని.. సూపర్ స్టార్ చేసిందని రజనీకాంత్ బలంగా నమ్ముతారు. కండెక్టర్ టూ సూపర్ స్టార్ రజనీ జీవితం అందరికీ తెలిసిందే. రజనీ కన్నడిగి అయినా తమిళనాడు తన సొంత రాష్ట్రంగా మారిపోయింది. తనని సూపర్ స్టార్ గా మార్చింది తమిళ ప్రేక్షకులే. అక్కడ నుంచి ఆయనే పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. అక్కడ నుంచి గ్లోబల్ స్టార్ గా ఎదిగారు. ఓ నటుడిగా ఇలా ఎదగడం అన్నది రజనీకి మాత్రమే సాధ్యమైంది.ఆయన నట జీవితాన్ని పక్కన బెడితే? రజనీ వ్యక్తిగతం జీవితంలో ఎంతో ఎమోషన్ తోనూ ముడిపడి ఉంది. ఆయనలో ఆధ్యాత్మక చింతనకు కారణం ఒకప్పటి జీవితం. కండెక్టర్ గా ఉన్న సమయంలో ఆయన రోజు మద్యం సేవించేవారు. మాంసం తినేవారు. ఈ రెండు లేకుండా రజనీకి రోజు గడిచేది కాదు. ఇంకా ఇలాంటి ఎన్నో విషయాలు రజనీ జీవితంలో ఉన్నాయి. తాజాగా రజనీకాంత్ తన ఆత్మకథను రాసే పనిలో ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని దర్శకుడు లోకేష్ కనగరాజ్ రివీల్ చేసారు.ప్రపంచానికి తెలియని ఎన్నో విషయాలు వ్యక్తిగతంగా రజనీకాంత్ తనతో పంచుకున్నట్లు లోకేష్ గుర్తు చేసుకున్నాడు. %-%కూలీ' సినిమా సెట్స్ లో ఖాళీగా ఉన్న సమయంలో ఆత్మ కథ రాసే పనిలోనే ఉండేవారు. రజనీకాంత్ జీవితం ఏదశలో ఎలా ఉండేది? అని తరుచూ అడిగే వాడిని. ఎన్నో విషయాలు పంచు కున్నారు. 42వ ఏట గురించి.. ఆ తర్వాత సంవత్సరాల్లో జరిగిన కొన్ని సంఘటనల గురించి చెప్పారు. ఈ విషయాలు ఇప్పటి వరకూ ఎవరికీ చెప్పలేదాయన. ఆ కథలు నన్నెంతగానో కదిలించాయి.రజనీకాంత్ ప్రయాణం పోరాటాలు చాలా మందికి కనెక్ట్ అవుతాయి. ఆయన జీవితంలో ఎన్నో అవరో ధాలు..అడ్డంకులు దాటుకుని వచ్చారు. అవి ఏంటో? తెలిస్తే చాలా మందిలో స్ఫూర్తిని నింపుతాయి%-% అన్నారు. మరి రజనీ ఆత్మకథ పుస్తక రూపంలో ఎప్పుడు వెలువడుతుందో చూడాలి. అలాగే దీన్ని ఓ డాక్యుమెంటరీగానూ తీసే అవకాశం ఉంది.

# ఐశ్వర్య మీనన్.. హీటెక్కించే లుక్స్ తో స్టన్నింగ్ స్టిల్స్!



గ్లామర్ ప్రపంచంలో తనదైన స్థానం ఏర్పర్చుకుంటున్న నటి ఐశ్వర్య మీనన్ మళ్లీ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. తాజాగా ఆమె నీయాన్ పింక్ లెహంగాలో చేసిన ఫోటోషూట్ నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. బ్రైట్ కలర్ లెహంగా, ఫ్లోరల్ వర్క్‌తో ఉన్న బ్లౌజ్, జ్వెలరీ అన్నీ కలిసినప్పుడు ఐశ్వర్య అందం మరింత మెరిసిపోయింది. తన నడుము, గ్లామర్ యాంగిల్స్‌ను బోల్డ్‌గా ఎలివేట్ చేసిన ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఐశ్వర్య ఫ్యాషన్ సెలెక్షన్ ఈసారి మరింత స్టైలిష్‌గా నిలిచింది. లైటింగ్, పౌజింగ్, మేకప్ అన్నీ కలిసే ఆమె లుక్‌కు ప్రత్యేకతను తీసుకొచ్చాయి. కుర్చీలో నిదానంగా కూర్చున్న స్టిల్స్‌లో ఆమె క్యూట్ హావభావాలతో ఆకట్టుకోగా, బయట తీసిన ఫోటోలలో ఆమె కొంటె లుక్స్ తో మరింత అందంగా కనిపించింది.తన ఫోటోషూట్స్‌తో పాటు సినిమాల్లోనూ మంచి గుర్తింపు సంపాదించుకున్న ఐశ్వర్య, కెరీర్ విషయంలో అడుగడుగునా మెరుగైపోతుంది. తమిళంలో 'హిప్పీ', 'తామిళ్ ప్కెలట్', మలయాళంలో 'మన్‌త్రీ', 'బజూక' వంటి చిత్రాలతో పాపులర్ అయ్యింది. తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'స్పై' మూవీ ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై మిశ్రమ స్పందన పొందినప్పటికీ, ఐశ్వర్యకి నటిగా మంచి గుర్తింపు తీసుకొచ్చింది.ప్రస్తుతం ఆమెకు తెలుగు, తమిళ భాషల్లో మంచి ఆఫర్స్ వస్తున్నాయి. బోల్డ్ లుక్స్, గ్లామర్ ప్రెజెంట్ చేయగల సామర్థ్యం ఉన్న నటి అయిన ఐశ్వర్య, ప్రస్తుతం కంటెంట్ బేస్డ్ పాత్రలవైపు అడుగులు వేస్తోందని టాక్. ఇటీవలి ఫోటోషూట్ చూస్తే ఆమె కొత్తగా ఒక ట్రెండ్ సెట్ చేయబోతుందనే భావన స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి స్టైలిష్ ప్రెజెన్స్‌తో పాటు నటనలో తనదైన ముద్ర వేసే ఐశ్వర్య మీనన్, త్వరలోనే తెలుగులో ఒక మిడ్‌రేంజ్ హీరో సరసన నటించే అవకాశం ఉందని సమాచారం.

# వీరమల్లు-2.. సాధ్యమేనా?



సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ నిన్ననే ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది 'హరిహర వీరమల్లు'. కానీ సినిమాకు టాక్ అంత గొప్పగా లేదు. ప్రథమార్ధం వరకు బాగానే అనిపించినా.. తర్వాత సినిమా అంచనాలకు తగ్గట్లు సాగలేదు. సినిమా చివరికి వచ్చేసరికి ప్రేక్షకులను నిరుత్సాహం ఆవహించేసింది. ఏ సినిమాకైనా ప్రథమార్ధం అటు ఇటుగా ఉన్నా.. ద్వితీయార్ధం, ముఖ్యంగా ముగింపు బాగుండడం ఎంతో అవసరం. అప్పుడే ప్రేక్షకులకు మంచి అనుభూతి కలుగుతుంది.సినిమా మీద సానుకూల అభిప్రాయం కలుగుతుంది.కానీ ఈ సినిమా విషయంలో అది జరగలేదు. అందుకే ఎక్కువగా నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. క్లైమాక్స్‌లో ఏదో ఊహించుకుంటే అదంతా పక్కన పెట్టి తుపాను నేపథ్యంలో ఏదో యానిమేషన్ వీడియో చేసినట్లు లాగించేశారు. పతాక సన్నివేశాల్లో ఏం కోరుకున్నామో అదంతా 'హరిహర వీరమల్లు' పార్ట్-2 'యుద్ధభూమిలో చూసుకోమని సెలవిచ్చాడు దర్శకుడు జ్యోతికృష్ణ.ఐతే ప్రస్తుత పరిస్థితుల్లో అసలు 'వీరమల్లు-2' సాధ్యమవుతుందా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. ఎప్పుడైనా సరే.. హిట్ సినిమాలకే సీక్వెల్స్ తయారవుతాయి. రిలీజ్‌కు ముందు, రిలీజ్ టైంలో సీక్వెల్ గురించి ఎంత ఊరించినా.. అంతిమంగా ఫలితాన్ని బట్టే రెండో భాగం తీయగలుగుతారు. తొలి భాగానికి సంతృప్తికర ఫలితం రానపుడు సీక్వెల్ తీయడానికి అడుగు ముందుకు పడదు.ఐతే నిన్నటి ప్రెస్ మీట్లో ఇటు దర్శకుడు జ్యోతికృష్ణ, అటు హీరో పవన్ కళ్యాణ్ 'వీరమల్లు-2' గురించి ప్రస్తావించారు. రెండో భాగానికి సంబంధించి 25-30 శాతం చిత్రీకరణ కూడా పూర్తయినట్లు స్వయంగా పవనే వెల్లడించాడు. ఐతే సీక్వెల్ తీయడం ప్రధానంగా పవన్ చేతుల్లోనే ఉంది. 'వీరమల్లు' పూర్తి చేయడానికి ఆయనెంత ఇబ్బంది పడ్డారో తెలుసు. ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను ముగించి, ఇక సినిమాలకు స్వస్తి చెప్పే ఆలోచనతో ఉన్నట్లు ఇప్పటిదాకా పవన్ సంకేతాలిస్తూ వచ్చాడు.అలాంటపుడు వీరమల్లు-2 కోసం ఆయన డేట్లు ఇస్తాడా అన్నది ప్రశ్న. దాని మీద రత్నం డబ్బులు పెట్టడానికి సిద్ధమా అన్నది మరో ప్రశ్న. అన్నింటికీ మించి 'వీరమల్లు' అంతిమంగా మంచి ఫలితం అందుకుంటుందా అనే కృశ్చనూ ఉంది. అన్నీ కుదిరి నిజంగా 'వీరమల్లు-2' సాధ్యమవుతుందా అన్నది సందేహమే.

# బచ్చన్ పాప కోరిక ఈసారైనా తీరుతుందా?



ఎవరైనా సరే ఓ కొత్త పరిశ్రమలోకి అడుగుపెడుతున్నప్పుడు మొదటి సినిమా ఫలితం వారి కెరీర్ పై చాలా ప్రభావం చూపిస్తుంది. అది హీరోకైనా, హీరోయిన్‌కైనా. హీరోయిన్ల విషయంలో అది మరీ ఎక్కువ. ఒకవేళ మొదటి సినిమానే హిట్ అయితే ఆ తర్వాత వరుస ఛాన్సులు తలుపు తడతాయి. ఫ్లాపైతే అవకాశాల కోసం మళ్లీ చాలానే కష్టపడాల్సి వస్తుంది.కానీ భాగ్య శ్రీ బోర్సేకి అదృష్టం కొద్దీ అవకాశాలైతే బాగానే వస్తున్నాయి. అమ్మడు నటించిన మొదటి తెలుగు సినిమా మిస్టర్ బచ్చన్ డిజాస్టర్ అయినప్పటికీ భాగ్యశ్రీకి తెలుగులో అవకాశాలొచ్చాయి. దానికి కారణం అమ్మడు మిస్టర్ బచ్చన్ ప్రమోషన్స్ లో చేసిన రచ్చతో పాటూ అమ్మడి అందం కూడా. మిస్టర్ బచ్చన్ సినిమా రిలీజ్ కు ముందే భాగ్య శ్రీ టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయిపోయింది.అమ్మడి అందం, ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొనడం ఇవన్నీ అందరినీ ఇంప్రెస్ చేశాయి. మొదటి సినిమాతోనే హిట్ కొట్టి టాలీవుడ్ లో పాగా వేద్దామని అమ్మడు ఎంతో ట్రై చేసింది కానీ మిస్టర్ బచ్చన్ ఆఖరికి డిజాస్టర్ గా మిగిలింది. ఆ సినిమా కోసం భాగ్యశ్రీ ఎంత కష్టపడినా అదంతా వృధానే అయింది. ఇక ఇప్పుడు భాగ్యశ్రీ నుంచి రెండో సినిమా రాబోతుంది. అదే కింగ్‌డమ్. విజయ్ దేవరకొండ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా జులై 31న రిలీజ్ అవుతోంది.ఈ సినిమాపై భాగ్యశ్రీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఇంకా చెప్పాలంటే కింగ్‌డమ్ హిట్ ఆమె కెరీర్ కు చాలా ముఖ్యమైనది. మిస్టర్ బచ్చన్ తో పోల్చుకుంటే కింగ్‌డమ్ పెద్ద సినిమా కూడా. ఈ సినిమాలో భాగ్యశ్రీ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. అందులో భాగంగానే మేకర్స్ ఆమె క్యారెక్టర్ ను పెద్దగా రివీల్ చేయలేదని తెలుస్తోంది. మరి కింగ్‌డమ్ అయినా భాగ్యశ్రీకి కోరుకున్న విజయాన్ని అందిస్తుందేమో చూడాలి. కింగ్‌డమ్ హిట్టైతే భాగ్యశ్రీకి వరుస అవకాశాలతో పాటూ స్టార్ హీరోయిన్ స్టేటస్ కూడా వచ్చే అవకాశముంది. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే హీరో రామ్ పోతినేని సరసన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి డైరెక్టర్ మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే.

# డాన్ -3కి ఇన్ని అడ్డంకులున్నాయా?

రణవీర్ సింగ్ కథానాయకుడిగా పర్హాన్ అక్తర్ దర్శకత్వంలో డాన్ 3 కి రంగం సిద్దమవుతోన్న సంగతి తెలి సిందే. ఇంత కాలం ప్రాజెక్ట్ పట్టాలెక్కకపోవడానికి కారణంగా కియారా అద్వాణీ పేరు తెరపైకి వచ్చింది. కానీ ఆమె ప్రసవించడంతో లైన్ క్లియర్ అయింది. దీంతో డిసెంబర్ లేదా? జనవరి లో రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని...అటుపై మరో రెండు నెలలకు కియారా షూట్ లో జాయిన్ అవుతుందని అంతా భావించారు. ఇంతవరకూ కియారా నుంచి లైన్ క్లియర్ గానే ఉంది.కానీ అసలు సంగతేంటి? అంటే ఇంకా రణవీర్ సింగ్ నటిస్తోన్న దురంధర్ షూటింగ్ పూర్తి కాలేదన్న విషయం తెర మీదకు వచ్చింది. దురంధర్ షూటింగ్ పూర్తయిందని...డిసెంబర్ లో రిలీజ్ చేయడమే ఆలస్యమని ఇప్పటివరకూ ప్రచారం సాగింది. కానీ దురంధర్ ఇంకా 10-15 రోజుల షూటింగ్ పెండింగ్ ఉందిట. ఆగస్టు..సెప్టెంబర్ కల్లా ఆ పెండింగ్ షూటింగ్ పూర్తిచేస్తారని సమాచారం. ఈ వర్కింగ్ డేస్ మాత్రమే కాకుండా అదనంగా రణవీర్ సింగ్ నుంచి ఇంకొన్ని కాల్షీట్లు తీసుకోవాల్సి ఉందిట.రణవీర్ సన్నివేశాలకు సంబంధించి రీషూట్ నిర్వహించాల్సి ఉందిట. ఇది తొలి విడత ఎడిట్ వెర్షన్ తర్వాత క్లారిటీ వస్తుందని సమాచారం. దురంధర్ ఇప్పటికే డిసెంబర్ లో రిలీజ్ చేస్తున్నట్లు ప్రక టించారు. ఆ తేదీకి ఎలాగూ రిలీజ్ అవుతుంది. అయితే రణవీర్ కు డాన్ 3 పాటు మరో కమిట్ మెంట్ కూడా పూర్తి చేయాల్సి ఉందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ జోంబీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని జై మొహతా దర్శకత్వంలో చేయాల్సి ఉందిట. ఈ చిత్రాన్ని 2026 మిడ్ లో ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నారుట.అంటే అప్పటికి డాన్ 3 షూట్ నుంచి రణవీర్ రిలీవ్ అవ్వాలి. ఇది భారీ కాన్వాస్ పై ప్లాన్ చేస్తోన్న చిత్రం. ఇందులో సీజీ , విజువల్ ఎఫెక్ట్స్ కు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. వాటి కోసమే నెలలు సమయం పదు తుందిట. ఒకవేళ రణవీర్ డాన్ 3 నుంచి రిలీవ్ అవ్వలేకపోతే గనుక ఆ ప్రభావం తదుపరి సినిమాపై పడుతుంది. ప్రస్తుతం పర్హాన్ అక్తర్ ఈ విషయాలన్నింటిని పక్కనబెట్టి 120 బహదూర్ పనుల్లో బిజీగా ఉన్నాడు.




Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499